





# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు








సంపుటి : 11 సంచిక : 204 పేజీలు :12 సంపాదకులు : గంట్యాడ అప్పారావు ప్రచురణ : ఒంగోలు సోమవారం 31 మార్చి 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE : 204 PAGES :12 EDITOR : GANTYADA APPARAO PUBLISHED :ONGOLE MON 31 MARCH 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Ongole, Kakinada, Visakhapatnam, Circulated by Srikakulam, Vizianagaram, Eluru, Vijayawada, Guntur, Nelloru, Chittur, YSR Kadapa, Kurnool, Anantapur


# వైసీపీ పాలనలో ఆంధ్ర రాష్ట్రం కళ తప్పింది

- గత సర్కారు వేసిన చిక్కుముడులు ఒక్కొక్కటిగా విప్పుతున్నామని వెల్లడి
- సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనను సమన్వయం చేస్తున్నట్లు వివరణ
- ప్రస్తుత పరిస్థితుల్లో హార్డ్ వర్క్ కాదు స్మార్ట్ వర్క్ కావాలన్న ముఖ్యమంత్రి



పెన్ పవర్ డెస్క్:ఐదేళ్ల పాలనలో వైసీపీ ప్రభుత్వం సృష్టించిన సమస్యలను తన రాజకీయ జీవితంలో ఎన్నడూ చూడలేదని ముఖ్యమంత్రి చంద్రబాబు విమర్శించారు. వైసీపీ పాలనతో ఆంధ్ర రాష్ట్రం కళ తప్పిందని ఆయన అన్నారు. ఉగాది పర్వదినం పురస్కరించుకుని విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో కూటమి ప్రభుత్వం వేడుకలు నిర్వహించింది. ఈ వేడుకల్లో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.. వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో అన్నీ చిక్కుముడులేనని, వాటిని ఒక్కొక్కటిగా విప్పుతున్నామని చెప్పారు. ప్రజలు ముందు అనే నినాదంతో తమ సర్కారు ముందుకు వెళుతోందని వివరించారు. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనలను సమన్వయం చేస్తూ అడుగులు వేస్తున్నామని తెలిపారు.

ప్రస్తుత పరిస్థితుల్లో హార్డ్ వర్క్ కన్నా స్మార్ట్ వర్క్ అవసరం ఎక్కువని చంద్రబాబు చెప్పారు. ఒకప్పుడు తాను సెల్ ఫోన్, ఐటీలను ప్రోత్సహిస్తే చాలామంది విమర్శించారని గుర్తుచేసుకున్నారు. సెల్ ఫోన్ తిండిపెడుతుందా అంటూ కామెంట్లు చేశారన్నారు. ఇప్పుడు ఇంట్లో కూర్చుని సెల్ ఫోన్ ద్వారా ఎన్నో పనులు చక్కబెట్టుకునే వీలు కలుగుతోందని చెప్పారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేసే ఉద్దేశంతో వాట్సాప్ గవర్నెన్స్ తీసుకొచ్చినట్లు తెలిపారు. వివిధ సర్టిఫికెట్ల కోసం గతంలో ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వచ్చేదని, ఇప్పుడు వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా క్షణాలలో ఫోన్ కు సర్టిఫికెట్ పంపిస్తున్నామని చంద్రబాబు వివరించారు.రాష్ట్రంలో పేదరిక నిర్మూలన కోసం మార్గదర్శి-బంగారు కుటుంబం, పీ4 కార్యక్రమాలకు శ్రీకారం చుట్టబోతున్నామని చంద్రబాబు చెప్పారు. క్వాంటం కంప్యూటింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో అసాధ్యమనేది లేదన్నారు. భవిష్యత్తులో ఏపీని పేదవారు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని, ఇది సాధ్యమైన రోజు తన జన్మ చరితార్థం అవుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు.



## 60 రోజుల్లోనే ఎంత మార్పు... ఏసీఏ స్టేడియం మళ్లీ పుట్టినట్టుగా ఉంది

- విశాఖలో ఏసీఏ స్టేడియాన్ని సందర్శించిన నారా లోకేశ్
- జై షాతో కలిసి స్టేడియం అభివృద్ధి పనుల పైలాన్ ఆవిష్కరణ
- జైషా గారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని లోకేశ్ వెల్లడి

పెన్ పవర్ డెస్క్:ఏపీ మంత్రి నారా లోకేశ్ ఐసీసీ చైర్మన్ జై షాతో కలిసి విశాఖపట్నంలోని ఏసీఏ-వీడీసీఏ క్రికెట్ స్టేడియంలో అభివృద్ధి పనుల శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. దీనిపై లోకేశ్ సోషల్ మీడియాలో స్పందించారు. "కేవలం 60 రోజుల్లోనే ఎంత అద్భుతమైన మార్పు! ఏసీఏ-వీడీసీఏ స్టేడియం మళ్లీ పుట్టినట్టుగా ఉంది. ప్రతిభకు, అంకితభావానికి ఇది నిజమైన ప్రతీక. 600 మందికి పైగా కార్మికులు... 8.64 లక్షల పనిగంటలు.. వెరసి ప్రపంచస్థాయి క్రికెట్ వేదిక సాకారమైంది. ఆంధ్రప్రదేశ్ క్రికెట్ మౌలిక సదుపాయాల బలోపేతానికి అచంచలమైన సహకారం అందిస్తున్న జై షా గారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాం. ఈ సందర్భంగా ఆంధ్రా క్రికెట్ సంఘం కార్యవర్గానికి, అధికారులకు అభినందనలు" అంటూ లోకేశ్ పేర్కొన్నారు.

## సీఎం చంద్రబాబును కలిసి ఒంటిమిట్ట రాములవారి కల్యాణానికి ఆహ్వానించిన టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు

- సీఎం చంద్రబాబును కలిసినటీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో శ్యామలరావు
- చంద్రబాబుకు ఉగాది శు భాకాంక్షలు తెలిపిన టీటీడీ బృందం



పెన్ పవర్ డెస్క్:తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ బీఆర్ నాయుడు నేడు ఉండవల్లి నివాసంలో సీఎం చంద్రబాబును కలిశారు. ఉగాది పర్వదినం సందర్భంగా ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలిపారు.

వివరాలు 2లో..

## మయన్మార్‌లో మళ్లీ భూకంపం... పరుగులు తీసిన ప్రజలు



- భూకంప తీవ్రత రిక్టర్ స్కేలుపై 5.1గా నమోదు
- శుక్రవారం నాటి భూకంపం కారణంగా 1600 మందికిపైగా మృతి
- బ్యాంకాక్‌లో గల్లంతైన 78 మంది జాడ కోసం గాలింపు
- కొనసాగుతున్న సహాయక చర్యలు

పెన్ పవర్ డెస్క్:మయన్మార్‌ను భూకంపాలు వెంటాడుతూనే ఉన్నాయి. శుక్రవారం 7.7 తీవ్రతతో సంభవించిన భూకంపం

వివరాలు 2లో..

## ఏపీలో పండుగ పూట విషాదం... ఒకే కుటుంబంలో నలుగురి ఆత్మహత్య

- శ్రీ సత్యసాయి జిల్లాలో ఘటన
- మడకశిరలో సైనైడ్ సేవించి నలుగురి బలవన్మరణం
- ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ సమస్యలే కారణం అయ్యుండొచ్చన్న పోలీసులు



పెన్ పవర్ డెస్క్:ఉగాది రోజున ఏపీలో విషాద ఘటన చోటుచేసుకుంది. శ్రీ సత్యసాయి జిల్లాలో ఒకే కుటుంబంలో నలుగురు ఆత్మహత్యకు పాల్పడ్డారు. మడకశిర పట్టణంలో

వివరాలు 2లో..

## విశాఖలో జై షాతో కలిసి ఐపీఎల్ మ్యాచ్ వీక్షించిన మంత్రి నారా లోకేశ్...

- విశాఖలో ఐపీఎల్ మ్యాచ్
- సన్ రైజర్స్ ఐ ఢిల్లీ క్యాపిటల్స్
- మంత్రి లోకేశ్, జై షాలకు విశాఖలో ఘనస్వాగతం



పెన్ పవర్ డెస్క్:ఏపీ విద్యా, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ విశాఖలో జరుగుతున్న ఐపీఎల్ మ్యాచ్ కు హాజరయ్యారు. విశాఖలోని ఏసీఏ-వీడీసీఏ స్టేడియంలో ఇవాళ సన్ రైజర్స్ హైదరాబాద్-ఢిల్లీ క్యాపిటల్స్ జట్లు తలపడుతున్నాయి. ఈ మ్యాచ్ ను నారా లోకేశ్ ఐసీసీ చైర్మన్ జైషాతో కలిసి వీక్షించారు.

వివరాలు 2లో..

## మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ

- ఛత్తీస్ గఢ్ లో లొంగిపోయిన 50 మంది మావోయిస్టులు
- వీరిలో 10 మంది మహిళా మావోయిస్టులు
- అందరికీ పునరావాసం కల్పిస్తామన్న బీజాపూర్ ఎస్పీ



పెన్ పవర్ డెస్క్:మావోయిస్టులకు మరో భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఛత్తీస్ గఢ్ లో 50 మంది మావోయిస్టులు పోలీసుల ముందు లొంగిపోయారు. బీజాపూర్ జిల్లా ఎస్పీ సమక్షంలో వీరు లొంగిపోయారు. లొంగిపోయిన వారిలో 10 మంది మహిళా మావోయిస్టులు కూడా ఉన్నారు.

వివరాలు 2లో..

## అమరావతిలో పీ-4 లోగో ఆవిష్కరించిన చంద్రబాబు, పవన్ కల్యాణ్

- అమరావతిలో పీ-4 ఆవిష్కరణ కార్యక్రమం
- హాజరైన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్



పెన్ పవర్ డెస్క్: పేదరికం లేని సమాజం తన జీవిత లక్ష్యమని, సున్నా పేదరికం సాధించడమే లక్ష్యంగా 'జీరో పావర్టీ పీ-4... మార్గదర్శి-బంగారు కుటుంబం' కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. సంపద కొందరి చేతుల్లోనే కేంద్రీకృతం కాకూడదని అన్నారు. ప్రతి ఒక్కరికీ నాణ్యమైన విద్య, ఆరోగ్యం, ఆర్థిక అవకాశాలు అందుబాటులో ఉంటేనే న్యాయమైన సమాజం సాధ్యమవుతుందని పేర్కొన్నారు.

వివరాలు 2లో..

## క్షుద్రపూజల కోసం వృద్ధుడి తలనరికి... మొండాన్ని 'హోలికా దహన్'లో కాల్చేసిన వైనం!

- బీహార్‌లోని ఔరంగాబాద్‌లో ఘటన
- ఓ వ్యక్తికి సంతానం కోసం క్షుద్రపూజలు
- వృద్ధుడిని కిడ్నాప్ చేసి తల నరికి దారుణం
- గతంలోనూ ఓ టీనేజర్‌ను బలిచ్చిన తాంత్రికుడు



పెన్ పవర్ డెస్క్:బీహార్‌లోని ఔరంగాబాద్‌లో దారుణం జరిగింది. క్షుద్రపూజల కోసం 65 ఏళ్ల వృద్ధుడిని చంపిన కొందరు వ్యక్తులు ఆపై తలను వేరు చేసి మొండాన్ని మంటల్లో వేసి కాల్చివేశారు. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు ఇప్పటి వరకు నలుగురిని అరెస్ట్ చేశారు. తాంత్రికుడు ప్రస్తుతం పరారీలో

వివరాలు 2లో..

## హైదరాబాద్ హెచ్‌సీయూ వద్ద నేడు కూడా ఉద్రిక్తత




- హెచ్‌సీయూ భూముల వేలాన్ని వ్యతిరేకిస్తూ విద్యార్థుల ఆందోళన
- చెట్లు తొలగింపుతో మరింత ఉద్రిక్తత
- నిరసనకారుల అరెస్టులను ఖండించిన ఎస్ఎఫ్ఐ
- హెచ్‌సీయూ భూములు వర్సిటీకే వినియోగించాలని విద్యార్థుల విజ్ఞప్తి

వివరాలు 2లో..

## పసిఫిక్ టోంగా దీవుల్లో భారీ భూకంపం... సునామీ అలర్ట్ జారీ

- టొంగాలో 7.1 తీవ్రతతో భూకంపం
- యూఎస్ జీఎస్ ప్రకటన
- తీర ప్రాంత ప్రజలకు సునామీ హెచ్చరికలు



పెన్ పవర్ డెస్క్:పసిఫిక్ మహాసముద్రంలో ఉన్న టోంగా దీవుల్లో ఆదివారం నాడు 7.1 తీవ్రతతో భూకంపం సంభవించింది. ఈ మేరకు యునైటెడ్ స్టేట్స్ జియోలాజికల్ సర్వే తెలిపింది. ఈ భూకంపం పంగై

వివరాలు 2లో..

## వైసీపీకి ఒక్క ఎంపీ, ఎమ్మెల్యే సీటు కూడా రాకుండా చేస్తాం

- వివేకా హత్య గురించి అవినాశ్ రెడ్డికి అంతా తెలుసన్న ఆదినారాయణరెడ్డి
- జగన్ కుటుంబమంతా కేసుల్లో ఇరుక్కుపోయిందని విమర్శ
- వారు చేసిన పాపాలను తమపై నెట్టే ప్రయత్నం చేశారని మండిపాటు



వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# పవన్ సంకల్పం.. లోకేశ్ సహకారం.. మొగల్తూరు హైస్కూల్ కు మహర్దశ

ఏపీలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, టీడీపీ యువనేత లోకేశ్ జోడి అదరగొడుతున్నారు. ఇద్దరూ కలిసి పనిచేయడమే కాకుండా ఒకరికొకరు మద్దతుగా నిలుస్తూ తమ బంధం చిరస్థాయిగా నిలుస్తుందని సంకేతాలిస్తున్నారు. ముఖ్యంగా పవన్ ను ఎంతో గౌరవిస్తున్న లోకేశ్.. జనసేనాని ఆశయాల సాధనకు నేను సైతం అంటూ లోకేశ్ ఆయన అడుగులో అడుగు వేస్తున్నారు. ముఖ్యంగా పవన్ స్వస్థలం మొగల్తూరులో పాఠశాల అభివృద్ధికి డిప్యూటీ సీఎం అనుకున్న వెంటనే మంత్రి లోకేశ్ రూ.1.71 కోట్లు విడుదల చేయడం చర్చనీయాంశం అవుతోంది. ప్రభుత్వంలో టాప్ 2, టాప్ 3 జోడి జంటగా తీసుకున్న ఈ నిర్ణయం పాఠశాల విద్యాశాఖలోనే ఓ రికార్డుగా చెబుతున్నారు. మొగల్తూరు మెగాస్టార్ చిరంజీవి సొంతూరు. పశ్చిమగోదావరి జిల్లాలో ఉండే మొగల్తూరు సాధారణ గ్రామం. మెగాస్టార్ సొంత ఊరు కావడంతో ఆ పల్లెకు రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు ఉంది. ఇక డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అధికారంలోకి వచ్చాక తన సొంతూరికి ఏదైనా చేయాలని భావించారు. ప్రధానంగా మొగల్తూరు పాఠశాలను ఆదర్శంగా తీర్చిదిద్దాలని నిర్ణయించారు. అనుకున్నదే తడువుగా తన టీమును పంపించి మొగల్తూరు పాఠశాలకు ఏయే వసతులు అవసరమవుతాయో సమగ్ర నివేదిక సమర్పించాలని ఆదేశించారు. పవన్ ఆశయం తెలుసుకున్న మంత్రి నారా లోకేశ్ కూడా మొగల్తూరు పాఠశాలపై ఫోకస్ చేశారు. తన సోదరుడు, జనసేనాని సంకల్పాన్ని తెలుసుకుని మొగల్తూరు పాఠశాలకు నిధుల వరద పారించారు. సాధారణంగా ఏదైనా పాఠశాలకు రూ.10 నుంచి రూ.20 లక్షలు కేటాయించి అభివృద్ధి పనులు చేస్తుంటారు. కానీ, డిప్యూటీ సీఎం అడిగిందే తడువుగా లోకేశ్ స్పందిస్తూ మొగల్తూరు పాఠశాలకు ఏకంగా రూ.1.71 కోట్లు విడుదల చేసి ఆ పాఠశాల రూపురేఖలే మార్చేయాలని నిర్ణయించారు. పంచాయతీరాజ్ శాఖను పర్యవేక్షిస్తున్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ రాష్ట్రంలో రహదారులు, గోశాలల నిర్మాణంపై పెద్దఎత్తున ఫోకస్ చేశారు. పల్లెపండుగ ద్వారా గిన్నీస్ రికార్డులు నమోదు చేశారు. అభివృద్ధి పనుల్లో ఆయనతో పోటీ పడాలని భావిస్తున్న మంత్రి లోకేశ్ డిప్యూటీ సీఎం కోరుకున్న విధంగా మొగల్తూరుకి నిధులు విడుదల చేయడం పొలిటికల్ సర్కిల్స్ లో చర్చకు దారితీస్తోంది. పవన్ సంకల్పం, లోకేశ్ సహకారంతో ఒక పాఠశాల రూపురేఖలే మారిపోయాయని, ఈ జోడి తలచుకుంటే రాష్ట్రం కూడా అభివృద్ధి పథాన పరుగులు తీస్తుందని అంటున్నారు.

# క్షుద్రపూజల కోసం వృద్ధుడి తలనరికి... మొండాన్ని 'హోలికా దహన్'లో కాల్చేసిన వైనం!

- మొదటి పేజీ తరువాయి

ఉండగా, అతడి బంధువును పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బాధిత వృద్ధుడిని గులాబ్ బిఘా గ్రామానికి చెందిన యుగల్ యాదవ్‌గా గుర్తించారు. మార్చి 13న మదన్‌పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో అదృశ్యమయ్యాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు అతడి కోసం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని నియమించారు. ఈ క్రమంలో పొరుగున ఉన్న బంగార్ గ్రామంలో 'హోలికా దహన్' (హోలీ దహనం) బూడిదలో కొన్ని మానవ ఎముకలను పోలీసులు గుర్తించారు. దీంతో ఆ స్థలాన్ని క్షుణ్ణంగా పరిశీలించగా యాదవ్‌కు చెందిన కాలిపోయిన ఎముకలు, చెప్పులు లభించాయి. దీంతో వెంటనే ఘటనా స్థలానికి డాగ్ స్క్వాడ్‌ను రప్పించారు. శునకాలు నేరుగా రామశిష్ రిక్యాసన్ అనే తాంత్రికుడి ఇంటికి తీసుకెళ్లాయి. అతడు ఇంట్లో లేకపోవడంతో ఆయన బంధువు ధర్మేంద్రను పోలీసులు ప్రశ్నించారు. తాంత్రికుడి గురించి పొంతనలేని సమాధానాలు ఇస్తుండటంతో ధర్మేంద్రను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతడిని విచారించగా ఒళ్లు గగుర్పొడిచే విషయాలు వెలుగులోకి వచ్చాయి. తాను మరికొందరితో కలిసి యుగల్ యాదవ్‌ను కిడ్నాప్ చేసినట్లు ధర్మేంద్ర అంగీకరించాడు. క్షుద్రపూజల కోసం అతడి తల నరికినట్లు చెప్పాడు. అనంతరం మొండాన్ని 'హోలికా దహన్ అగ్ని'లో వేసినట్లు వివరించాడు. అతడిచ్చిన సమాచారంతో సమీపంలోని పొలాల్లో యుగల్ యాదవ్ తలను స్వాధీనం చేసుకున్నారు. సంతానం కోసం ప్రయత్నిస్తున్న సుధీర్ పాశ్వాన్ అనే వ్యక్తి కోసం తాంత్రికుడు ఈ ఘాతుకానికి పాల్పడినట్లు విచారణలో తేలింది. గతంలో ఓ టీనేజర్‌ను కూడా బలిచ్చినట్లు నిందితుడు ధర్మేంద్ర పోలీసులకు తెలిపాడు. పాశ్వాన్, ధర్మేంద్రతోపాటు మరో ఇద్దరిని అరెస్ట్ చేసినట్లు పోలీసులు చెప్పారు. ఈ ఘటనతో సంబంధం ఉన్న ఓ బాలుడిని కూడా అరెస్ట్ చేసినట్లు పేర్కొన్నారు.

# సీఎం చంద్రబాబును కలిసి ఒంటిమిట్ట రాములవారి కల్యాణానికి ఆహ్వానించిన టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు

- మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా టీటీడీ చైర్మన్ తో పాటు వచ్చిన వేద పండితులు సీఎం చంద్రబాబుకు వేదాశీర్వచనాలు పలికారు. టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో శ్యామలరావు ముఖ్యమంత్రికిశాలువా కప్పి, శ్రీవారి ప్రసాదాలు అందజేశారు. తిరుమలలో భక్తులకు అందుతున్న సేవలపై టీటీడీ చైర్మన్ ను అడిగి చంద్రబాబు వివరాలు తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా... కడప జిల్లా ఒంటిమిట్ట క్షేత్రంలో నిర్వహించే రాములవారి
కల్యాణ మహోత్సవానికి రావాలంటూ చంద్రబాబును ఆహ్వానించారు. ఈ మేరకు టీటీడీ చైర్మన్ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏప్రిల్ 11న కల్యాణోత్సవం జరగనుంది.

# మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ

- మొదటి పేజీ తరువాయి

వీరిలో 14 మంది తలలపై రూ. 68 లక్షల రివార్డు ఉంది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... 50 మంది మావోయిస్టులు ఆయుధాలతో సహా లొంగిపోయారని తెలిపారు. వీరి లొంగుబాటులో సీఆర్పీఎఫ్, ఎస్టీఎఫ్, డీఆర్జీ కీలక పాత్ర పోషించాయని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం పునరావాస చర్యల్లో భాగంగా వీరిలో ఒక్కొక్కరికి రూ. 25 వేల చెక్ లను అందించామని తెలిపారు. వీరు జనజీవన స్రవంతిలో కలిసేందుకు పునరావాసం కల్పిస్తామని చెప్పారు.

# వైసీపీకి ఒక్క ఎంపీ, ఎమ్మెల్యే సీటు కూడా రాకుండా చేస్తాం

**పెన్ పవర్ డెస్క్:** మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య గురించి వైసీపీ ఎంపీ అవినాశ్ రెడ్డికి అంతా తెలుసని బీజేపీ ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి అన్నారు. దీనికి సంబంధించి సుప్రీంకోర్టులో ఏపీ ప్రభుత్వం అఫిడవిట్ దాఖలు చేసిందని చెప్పారు. వైసీపీ అధినేత జగన్ కుటుంబమంతా ఈడీ, సీబీఐ కేసుల్లో ఇరుక్కుపోయిందని అన్నారు. కడప జిల్లా పరువు తీసేశారని విమర్శించారు. వారు చేసిన పాపాలన్నింటినీ తమపై నెట్టే ప్రయత్నం చేశారని దుయ్యబట్టారు. వివేకా హత్య కేసులో తమకి సంబంధం లేదని వారు నిరూపించుకోవాలని చెప్పారు. ఎవరు చనిపోయినా జిల్లాకు రావడం, పరామర్శల పేరుతో రాజకీయాలు చేయడం జగన్ కు అలవాటయిందని ఆదినారాయణరెడ్డి విమర్శించారు. రెండు, మూడేళ్లలో ఎన్నికలు వస్తాయని, తాను మళ్లీ సీఎం అవుతానని జగన్ చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు. జమిలి ఎన్నికలు వస్తే వైసీపీకి ఒక్క ఎంపీ, ఎమ్మెల్యే సీటు కూడా రాకుండా చేస్తామని చెప్పారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కంటే వైసీపీ హయాంలో జరిగిన లిక్కర్ స్కామ్ పెద్దదని అన్నారు. లక్షల కోట్ల అప్పులు తెచ్చి కూడా రాష్ట్రాన్ని జగన్ నాశనం చేశారని దుయ్యబట్టారు.

# మయన్మార్‌లో మళ్లీ భూకంపం...

## పరుగులు తీసిన ప్రజలు

- మొదటి పేజీ తరువాయి

1600 మందికిపైగా ప్రాణాలను బలితీసుకుంది. తాజాగా మయన్మార్‌లోని రెండో అతిపెద్ద నగరమైన మాండలే సమీపంలో 5.1 తీవ్రతతో మరో భూకంపం సంభవించింది. దీంతో ప్రజలు ప్రాణ భయంతో ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. శుక్రవారం సంభవించిన భూకంపం ధాటికి రోడ్లు, వంతెనలు, కమ్యూనికేషన్ వ్యవస్థ దెబ్బతినడంతో సహాయక చర్యలకు విఘాతం కలుగుతోంది. శిథిలాలను తొలగిస్తున్న కొద్దీ మృతదేహాలు బయటపడుతుండటంతో మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. నిన్న ఏకంగా మూడు భూకంపాలు మయన్మార్ ప్రజలను భయపెట్టాయి. ఉదయం 11.53 గంటలకు 4.3 తీవ్రతతో, మధ్యాహ్నం 2.30 గంటలకు 3.8 తీవ్రతతో, 20 నిమిషాల అనంతరం 4.7 తీవ్రతతో మరో భూకంపం ప్రజలను భయపెట్టింది. శుక్రవారం నాటి భూకంపం కారణంగా థాయ్‌లాండ్ రాజధాని బ్యాంకాక్‌లో నిర్మాణంలో ఉన్న హైరైజ్ భవనం కుప్పకూలిన ఘటనలో అక్కడ పనిచేస్తున్న 78 కార్మికుల జాడ ఇంకా తెలియరాలేదు. నగరంలో చనిపోయిన మరో 10 మందిని నిన్న గుర్తించారు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

# విశాఖలో జై షాతో కలిసి ఐపీఎల్ మ్యాచ్ వీక్షించిన మంత్రి నారా లోకేశ్...

- మొదటి పేజీ తరువాయి

అంతకుముందు విశాఖ క్రికెట్ స్టేడియానికి చేరుకున్న మంత్రి లోకేశ్, ఐసీసీ చైర్మన్ జై షా, బీసీసీఐ ప్రెసిడెంట్ రోజర్ బిన్నీలకు ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు కేశినేని చిన్ని, ఇతర సభ్యులు ఘనస్వాగతం పలికారు. మంత్రి లోకేశ్ ను ఏసీఏ అధ్యక్షుడు కేశినేని చిన్ని శాలువాతో సత్కరించి మొమెంటో బహూకరించారు. అనంతరం స్టేడియం పునరుద్ధరణ, ఆధునికీకరణను పురస్కరించుకుని ఐసీసీ చైర్మన్ జై షా, బీసీసీఐ ప్రెసిడెంట్ రోజర్ బిన్నీ, ఏసీఏ ప్రెసిడెంట్ కేశినేని చిన్నితో కలిసి నారా లోకేశ్ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్, విశాఖ ఎంపీ శ్రీ భరత్, మాజీ క్రికెటర్ చాముండేశ్వరినాథ్,
బీసీసీఐ వైస్ ప్రెసిడెంట్ రాజీవ్ శుక్లా, భారత మహిళా క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ మిథాలీ రాజ్, ఏసీఏ సెక్రటరీ సానా సతీష్, ట్రెజరర్ దండమూడి శ్రీనివాస్, ఇతర ఏసీఈ అపెక్స్ కౌన్సిల్ సభ్యులు కూడా పాల్గొన్నారు.
ఇవాళ విశాఖ ఎయిర్ పోర్ట్ కు చేరుకున్న విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్, ఐసీసీ చైర్మన్ జై షాకు టీడీపీ ప్రజాప్రతినిధులు, నేతలు, అధికారులు ఘనస్వాగతం పలికారు.

## ఏపీలో పండుగ పూట విషాదం...

# ఒకే కుటుంబంలో నలుగురి ఆత్మహత్య

- మొదటి పేజీ తరువాయి

ఈ ఘటన జరిగింది. స్వర్ణకారుడు కృష్ణమాచారి (55), భార్య సరళమ్మ, వారి ఇద్దరి కుమారులు సంతోష్, భువనేశ్ తమ ఇంట్లో విగతజీవులుగా కనిపించారు. దీనిపై సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని, మృతదేహాలను స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఇవాళ ఉదయం కృష్ణమాచారి ఇంటికి ఆయన తండ్రి వచ్చినప్పుడు ఈ ఘటన వెలుగుచూసింది. ఆయన ఇతర బంధువులకు, పోలీసులకు సమాచారం అందించారు. కాగా, ఆ నలుగురు అత్యంత ప్రాణాంతక విషం సైనైడ్ సేవించి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. తమ కుమారులకు విషం ఇచ్చి, ఆపై కృష్ణమాచారి, సరళమ్మ కూడా విషం తీసుకుని ఉంటారని పోలీసులు భావిస్తున్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులకు తోడు, కుటుంబ పరమైన సమస్యలు కూడా వారి బలవన్మరణాలకు దారితీసి ఉంటాయని పోలీసులు ప్రాథమికంగా అంచనా వేశారు.

# అమరావతిలో పీ-4 లోగో ఆవిష్కరించిన చంద్రబాబు, పవన్ కల్యాణ్

- మొదటి పేజీ తరువాయి

పీ-4 అంటే పబ్లిక్, ప్రైవేట్, పీపుల్ పార్టనర్ షిప్ అని వివరించారు. ఇవాళ అమరావతిలో పీ-4 కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తదితరులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో చంద్రబాబు, పవన్ కల్యాణ్ పీ-4 లోగోను ఆవిష్కరించారు. పీ-4 కోసం ప్రత్యేక పోర్టల్ (%swarnaandhrap4@ap.gov.in%)ను చంద్రబాబు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంగళగిరికి చెందిన నరసింహ కుటుంబాన్ని తొలి బంగారు కుటుంబంగా ఎంపిక చేశారు. భవన నిర్మాణ కార్మికుడు ఇమ్మానుయేల్ కుటుంబాన్ని రెండో బంగారు కుటుంబంగా ఎంపిక చేశారు.

# హైదరాబాద్ హెచ్‌సీయూ వద్ద నేడు కూడా ఉద్రిక్తత

**పెన్ పవర్ డెస్క్:** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలంకు వ్యతిరేకంగా విద్యార్థుల ఆందోళనలు తీవ్రరూపుదాల్చుతున్నాయి. వేలాన్ని వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థులు నిన్నటి నుంచి నిరసన తెలుపుతున్నారు. ఈ నేపథ్యంలో, ఇవాళ విశ్వవిద్యాలయం ఆవరణలో చెట్లను తొలగించడానికి ప్రభుత్వం పూనుకోవడంతో వివాదం మరింత ముదిరింది. నేడు కూడా హెచ్‌సీయూ విద్యార్థులు ఆందోళన బాటపట్టారు. చెట్లను తొలగించేందుకు అధికారులు తీసుకువచ్చిన జేసీబీలను విద్యార్థులు అడ్డుకున్నారు. నిరసన తెలుపుతున్న విద్యార్థులను పోలీసులు అరెస్టు చేయడంతో ఉద్రిక్తత నెలకొంది. విద్యార్థుల అరెస్టులను తెలంగాణ ఎస్ఎఫ్ఐ తీవ్రంగా ఖండించింది. అహంకారపూరితంగా వ్యవహరిస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెంటనే విద్యార్థులను విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేసింది. యూనివర్సిటీకి చెందిన సుమారు 500 ఎకరాల భూమిని గత 50 ఏళ్లలో వివిధ కారణాలతో ప్రభుత్వం వెనక్కి తీసుకుందని విద్యార్థి సంఘాలు ఆరోపిస్తున్నాయి. మొదట్లో 2,300 ఎకరాలలో హెచ్‌సీయూ ఉండగా, ప్రస్తుతం యూజీసీ లెక్కల ప్రకారం 1800 ఎకరాలు మాత్రమే ఉందని వారు పేర్కొంటున్నారు. తాజాగా, టీజీఐఐసీ ద్వారా 400 ఎకరాలను వేలం వేయడానికి ప్రభుత్వం నిర్ణయించడంతో విద్యార్థులు, సిబ్బంది ఆందోళన బాట పట్టారు. అయితే, ఈ స్థలం హెచ్‌సీయూకు చెందదని, కోర్టు తీర్పు మేరకే అభివృద్ధి కోసం 400 ఎకరాల భూమిని టీజీఐఐసీకి అప్పగించామని ప్రభుత్వం స్పష్టం చేసింది. దీనిపై విద్యార్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. హెచ్‌సీయూ పూర్వ విద్యార్థులైన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఐటీ మంత్రి శ్రీధర్ బాబులు ఈ వ్యవహారంలో జోక్యం చేసుకుని, హెచ్‌సీయూ భూములు వర్సిటీ అవసరాలకే వినియోగించేలా చూడాలని విద్యార్థులు కోరుతున్నారు.

## పసిఫిక్ టోంగా దీవుల్లో భారీ భూకంపం...

# సునామీ అలర్ట్ జారీ

- మొదటి పేజీ తరువాయి

గ్రామానికి ఆగ్నేయంగా 90 కిలోమీటర్ల (56 మైళ్లు) దూరంలో సంభవించింది. దీని ప్రభావం నియు ద్వీప దేశం వరకు విస్తరించిందని హెచ్చరికలు జారీ చేశారు. అమెరికా సునామీ హెచ్చరిక కేంద్రం సునామీ వచ్చే అవకాశం ఉందని హెచ్చరించింది. నియు, టోంగా తీరాల్లో అలల స్థాయి 0.3 మీటర్ల నుంచి 1 మీటర్ల వరకు పెరిగే అవకాశం ఉందని తెలిపింది. తొలుత, భూకంప కేంద్రం నుంచి 300 కిలోమీటర్ల పరిధిలో ప్రమాదకరమైన సునామీ అలలు వచ్చే అవకాశం ఉందని హెచ్చరించింది. తీర ప్రాంతాలకు దూరంగా ఉండాలని టోంగా అధికారులు ప్రజలకు సూచించారు. లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజలు ఎత్తైన ప్రాంతాలకు లేదా తీర ప్రాంతానికి దూరంగా వెళ్లాలని టోంగా నేషనల్ డిజాస్టర్ రిస్క్ మేనేజ్‌మెంట్ కార్యాలయం ఫేస్‌బుక్ ద్వారా తెలిపింది. టోంగాలో భూకంపాలు సాధారణం. ఇది తక్కువ ఎత్తులో ఉన్న ద్వీపసమూహం. ఇక్కడ దాదాపు 1,00,000 మంది ప్రజలు నివసిస్తున్నారు. ఇది ఆగ్నేయాసియా గుండా పసిఫిక్ బేసిన్ వరకు విస్తరించి ఉన్న తీవ్రమైన టెక్టోనిక్ కార్యకలాపాల ప్రాంతమైన 'రింగ్ ఆఫ్ ఫైర్' పై ఉంది. శుక్రవారం మధ్యాహ్నం మయన్మార్‌లో 7.7 తీవ్రతతో భూకంపం సంభవించడం తెలిసిందే. దీని ప్రభావంతో అనేక భవనాలు కూలిపోయాయి. విమానాశ్రయంతో సహా ఇతర మౌలిక సదుపాయాలు దెబ్బతిన్నాయి. 1,600 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. థాయిలాండ్ రాజధాని బ్యాంకాక్ లోనూ భూకంప ప్రభావంతో 10 మంది మరణించారు.

పెన్ పవర్
ప్రకాశం



ఎపిసోడ్ - 2

# మరిడి నాయుడు అంటే ఏంటనుకుంటున్నా...వేంటి...?

**రక్షక బాటుడా... కక్షక బాటుడా...? -దేవస్థాన రూంలో ముద్దాయిను దాచిన ఎస్సై!**

**వద్దన్నందుకు ఆలయ అధికారులపై కక్ష కట్టిన ఎస్సై -దేవస్థానం గేట్ దాటిన కార్లు**

**హుండీ లెక్కింపు జరుగుతుంటే నాకెందుకు చెప్పలేదు..? -లెటర్ ఇస్తే సరిపోతుందా..?**

**దేవస్థాన రూంలో ముద్దాయిను దాచొద్దన్నందుకు ఆలయ అధికారులపై కక్ష కట్టిన ఎస్సై మరిడి**

**ఎడిటర్, పెన్ పవర్ మార్చి 30:**

ఇటీవల మండలంలో అయ్యవారిపల్లి ,చుండి, కూని పాలెం తదితర గ్రామాలలో గొర్రెలు దొంగతనాలకు గురైన సంగతి తెలిసిందే. అయితే గొర్రెల దొంగతనంలో ముద్దాయిను వలేటివారిపాలెం ఎస్సై మన మరిడి నాయుడు పట్టుకున్నాడు. ఈ విషయాన్ని బయటకు పొక్కనీయకుండా ఆ ముద్దాయిను పట్టుకున్న విషయం బయటకు రాకుండా మాలకొండ దేవస్థాన ఉన్నతాధికారులకు తెలియకుండా... కొండ కింద 16 రూముల సత్రం వద్ద పనిచేస్తున్న ఓ ఉద్యోగి తో మంతనాలు జరిపి 3 రోజులు పాటు రహస్యంగా, దాచి ఇద్దరు కానిస్టేబుళ్ల ను కాపలా పెట్టాడు. మొత్తానికి విషయం మాలకొండ దేవస్థానం ఉన్నతాధికారులకు తెలిసింది. ముద్దాయిను దేవస్థానం రూం లో దాచిన విషయం బయటకు తెలిస్తే, దేవస్థానంలో పనిచేస్తున్న ఉద్యోగుల ఉద్యోగాలు పోతాయని ఆలయ ఉన్నతాధికారులు ఎస్సై మరిడి నాయుడు తో ఆలయ కార్యనిర్వహణాధికారి కే వి సాగర్ బాబు ఫోన్ లో మాట్లాడి చీవాట్లు పెట్టారని విశ్వసనీయ సమాచారం. దీంతో గురువారం కొండ కింద16 రూమల సత్రంలో అప్పటి వరకు దాచిన ఆ ముద్దాయిను, ముద్దాయికు కాపలా ఉన్న ఇద్దరు పోలీస్ కానిస్టేబుళ్ల ను బయటకు తీసుకొచ్చారు. దొంగను దేవస్థానంలో వద్దన్న విషయాన్ని మనసులో పెట్టుకున్న ఎస్సై శనివారం స్వామి వారిని దర్శించుకోవడానికి వచ్చి, ఎస్సై ముందు కాస్త హడావుడి చేశారు. అప్పటికే పోలీసు సిబ్బంది విఐపి క్యూలైన్ లో తమకు అనుకూలమైన వారిని విఐపి క్యూలైన్ లో పంపాలని అక్కడ జువాన్ కు హుకూం జారీ చేశారు. లోపల ఈఓ ఉన్నారాని కొంచెం వేచి ఉంటే పంపిస్తానని ఆయన చెప్పడంతో అప్పటివరకు ఆగలేకపోయిన ఆ కానిస్టేబుల్ అక్కడ ఉన్న జవాన్ పై పెద్ద పెద్దగా కేకలు వేస్తూ వాగ్వాదం పెట్టుకున్నారు. కనిసం చిత్తశుద్ధి లేకుండా ప్రవర్తింఛడంపై భక్తులు నవ్వుకున్నారు. ఇదంతా కేవలం ముద్దాయిను దేవస్థానం రూం లో దాచి ఉంచలేదని మనసులో పెట్టుకొని కావాలని కక్ష పూరితంగా వ్యవహరిస్తున్నారని ఆలయ సిబ్బందికి అర్థమైంది.

**ముద్దాయిను దేవస్థానంలో దాచాల్సిన అవసరం ఏంటి...?:** గొర్రెల దొంగతనం లో అనుమానితుడిని పట్టుకున్న ఎస్సై మరిడి నాయుడు ముద్దాయిను స్టేషన్ కు తరలించకుండా, మాలకొండ దేవస్థానంలో తమ సిబ్బంది ని పెట్టి మరీ మూడో కంటికి తెలియకుండా దాచిపెట్టాల్సిన అవసరం ఏంటని ప్రజలు చర్చించుకుంటున్నారు. దొంగలకు పోలీసులకు మధ్య లావాదేవీలు ఏమైనా ఉన్నాయా..? అమ్మ పుట్టిల్లు మేనమామకే ఎరుక అన్నట్టు చందంగా... ముద్దాయికి ఎస్సై కి ఏమైన సంబంధం ఉందా?. ముద్దాయిలను పవిత్ర దేవస్థానంలో రూం లో దాచడం లో అంతర్యం ఏంటని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎస్సై రక్షక భటుడా లేక దొంగలకు భటుడా అని ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు. ఎస్సై వచ్చినప్పటినుండి కేసులు విషయంలో అలసత్వం వహిస్తూ ప్రతీ కేసును ఇలాగే నీరుగారుస్తున్నారని ప్రజలు చెప్పుకుంటున్నారు. ప్రజలకు రక్షణ కల్పించాల్సిన ఎస్సై ముద్దాయిలకు కాపలా ఉండటంలో అంతర్యం ఏమిటో పోలీస్ ఉన్నతాధికారులే చెప్పాలి.

**ఏకపక్ష ధోరణి లో ఎస్సై పనితీరు :** ఎస్సై మరిడి నాయుడు పని తీరు ఏకపక్ష ధోరణి లో ఉందని పలువురు కక్షిదారులు పెన్ పవర్ వద్ద వాపోయారు. మండలంలోని పలు గ్రామాల్లో గొర్రెల దొంగతనాలు ఎక్కువైయ్యాయని, గొర్రెల కాపరులు ఎస్సై తో చెబితే . గొర్రెల కాపరులు తమ దొడ్ల దగ్గర సిసి కెమెరా లు బిగించుకోవాలని, లేకపోతే నేను ఏం చేయలేనని మాట్లాడినట్లు గొర్రెల కాపరులు చెబుతున్నారు. పగలంతా మీరు గొర్రెల దగ్గర తిరిగితే మీకు ఎలా నిద్ర వస్తుందో . నేను కూడా పగలంతా డ్యూటీ చూస్తే నాకు కూడా మీలాగే నిద్ర వస్తుందని, నేను రాత్రులు గొర్రెలకు కాపలా ఉండలేనని చెప్పారని చెప్పుకొచ్చారు. ఇలా ఏ పిర్యాదు ఇవ్వడానికి స్టేషన్ కి వెళ్లినా... ఫిర్యాదుదారులను ఆక్షేపిస్తూ, ఏక పక్షంగా వ్యవహరిస్తున్నారని చెబుతున్నారు.

**గేట్ దాటి లోపలికి :** దేవస్థానానికి వచ్చే కార్లు అన్ని కొండపై కారు పార్కింగ్ లో పెడతారు. విఐపిల కార్లు విఐపి పార్కింగ్ లో పెడతారు. అయితే గడిచిన శనివారం మాత్రం మన ఎస్సై మరిడి నాయుడు మాత్రం తనకు అనుకూలమైన ఓ అధికారి కారును డైరెక్ట్ గా గేటు దగ్గరుండి మరీ లోపలికి పంపించాడు. దీంతో భక్తులు అవాక్కయ్యారు. ఎంత పోలీసైతే మాత్రం కార్లు గేట్ లోపల పెడతారా. ఈరోజు గేటు లోపల పెట్టారంటే రేపు గుడిలోపల పెట్టేలా ఉన్నాడని భక్తులు మాట్లాడుకున్నారు . లోపలికి వచ్చిన కారును గమనించిన ఆలయ సీనియర్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు గేట్ వద్ద ఉన్న జవాను ప్రశ్నించారు. ఎస్సై ఎంత చెప్పినా వినకుండా గేట్ తీయాలని ఈఓతో నేను మాట్లాడుకుంటానని ఎస్సై చెప్పారని ఆ జవాన్ జవాబు ఇచ్చాడు. దేవస్థాన సీనియర్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు ఎస్సై ని ఇదేంటని ప్రశ్నించారు. దీంతో మీరు అంతా మాకు చెప్పి చేస్తున్నారా... అని ఎస్సై గేర్ మార్చేశారు. హుండీ లెక్కింపు జరుగుతుంటే నాకు సమాచారం ఎందుకు ఇవ్వలేదు. మీరు లెటర్ ఇస్తే సరిపోతుందా! మాకు చెప్పాల్సిన అవసరం లేదా. సరే అయితే, ఇక నుంచి మీకు చెప్పాల్సిన అవసరం లేదు. మేం కూడా లేటర్ ఇస్తే సరిపోతుంది లే అంటూ గేర్ మార్చేశాడు. మరి నాయుడుగారి ఇలా టాప్ గేర్ లో వెళ్తున్నాడు అంటే, ఆ శాఖ ఉన్నతాధికారులకు అంతా తెలిసే జరుగుతుందా..? అంటే పైనున్న ఆ పరమాత్ముడికే తెలియాలి.

ఎపిసోడ్ 3లో.....
ఓ ముద్దాయి పవిత్ర ఆలయంలో సూసైడ్ చేసుకుంటే
దానికి బాధ్యులు ఎవరు..?

# టిడిపి ఇన్ చార్జీ కుతంత్ర రాజకీయం చెల్లదు

**యస్సి ,యస్టీ బిసి ఎంపిటిసిలను గృహనిర్భంధం చేయడం హక్కులను కాలరాయడమే**

**పోలీసు వ్యవస్ద టిడిపి ఇన్ చార్జి చేష్టలకు అత్యుత్సాహం చూపుతున్నారు**

**కోట్ల సుబ్బారెడ్డి పార్టి వ్యతిరేకంగా పనిచేసాడు, పార్టి అధిష్టానం చర్యతీసుకుంటుంది**



**ఆర్ సి ఇన్ చార్జి యర్రగొండపాలెం**
**పెన్ పవర్ మార్చి 30**

ఇటివల జరిగిన త్రిపురాంతకం ఉపఎన్నికలలో సగభాగం యంపిటిసిల బలంలేకున్నా అధికార గర్వంతో, అక్రమంగా కొల్లగొడుతున్న ధనంతొ యంపిపి పదవిని దక్కించుకునేందుకు టిడిపి ఇన్ చార్జి ఎరిక్షన్ బాబు కుయక్తులు పన్నాడని, ఆయన కుతంత్ర రాజకీయలు చెల్లలేదని రాష్ట్ర వైయస్సాఆర్ సిపి అధికార ప్రతినిధి ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు.ఆ దివారం పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. త్రిపురాంతకం మండల గ్రాంటును దోచుకునేందుకు 8 మంది యంపిటిసి సభ్యులను మభ్యపెట్టి, కేసులు పెడతామంటు భయపెట్టి అయిదురోజులపాటు గృహ నిర్భంధం చేసారని అన్నారు.టిడిపి ఇన్ చార్జీ హుకూంతొ పోలీసులు కూడా అత్యుత్సాహం చూపారని యంపిటిసిలను గృహ నిర్భంధం సమయంలో ఇద్దరు పోలీసులు పహారా ఉండటం ఏమిటని ప్రశ్నించారు.యస్సి యస్టి బిసి యంపిటిసిల హక్కులను,స్వేచ్చాను కాలరాసారని విమర్శించారు.రక్షణ కల్పించాల్సిన పోలీసు వ్యవస్ద యస్టి యస్సిల స్వేచ్చాను భంగపరిందని,టిడిపి ఇన్ చార్జీ ఆదేశాలు పాటించి అధికార దుర్వినియోగానికి పాల్పడిన పోలీసుల తీరు ప్రమాధకరంగా మారుతుందని అన్నారు.వైసిపి యంపిటిసిలను నిర్భందించి టిడిపి కండవలు వేసుకోవాలని బెదిరించడం నీచ రాజకీయమని,ఇటువంటి వారిపై పోలీసు వ్యవస్ద చర్యలు తీసుకోదా,ఎన్నికల కమీషన్ ఆదేశాలు పాటించరా అని దుయ్యపట్టారు.అనంతరం యంపిటిసిలు మాట్లాడుతు తాము వైసిపి పార్టి యంపిటిసిలమని మమ్మల్ని వైసిపి పార్టి గెలుపుకోసమంటు టిడిపి తో కుమ్మక్కయి మోసం చేసారని అన్నారు.తాము ఎప్పటికి జగనన్న సైనికులమేనని,తమ ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర వెంటే పయనిస్తామని అన్నారుఈ కార్యక్రమంలో కంకణాలపల్లి,సంగంతాండా,దూపాదు,గోళ్ళపల్లి యంపిటిసిలు పాల్గోన్నారు.




# రాష్ట్ర సమగ్రాభివృద్ధి ముఖ్యమంత్రి ఆశయం

**- రాష్ట్ర మంత్రి డాక్టర్ డోలా - ఘనంగా ఉగాది వేడుకలు**

**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ మార్చి 30**








రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో స్వస్తిశ్రీ శ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో రాష్ట్రం అన్నీ రంగాల్లో అభివృద్ధి చెంది సర్వతోముఖాభివృద్ధికి నాంధి పలకాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు. జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఆదివారం ఒంగోలులోని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ మండపం నందు నిర్వహించబడిన స్వస్తిశ్రీ 'శ్రీ విశ్వావసు' నామ సంవత్సర ఉగాది ఉత్సవాలను రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, సంతనూతలపాడు శాసన సభ్యులు బి.ఎన్ విజయకుమార్, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణ లతో కలసి జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, జిల్లా ప్రజలకు శ్రీ విశ్వావసు నామ సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ, విశ్వావసు నామ సంవత్సరంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అన్నీ రంగాల్లో అభివృద్ధి చెంది సర్వతోముఖాభివృద్ధికి నాంధి పలకాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సంప్రదాయాలను, సంస్కృతులను మరచిపోరాదన్న ఉద్దేశంతో, వాటిని కొనసాగించాలన్న ఆకాంక్షతో ఈ కార్యక్రమాలను రాష్ట్ర వ్యాప్తంగా జరుపుకోవడం జరుగుచున్నదన్నారు. ఈ విశ్వావసు నామ సంవత్సరంలో అధిపతి రాజుగా సూర్యుడు ఉండటం, అదేవిధంగా రైతులకు, అన్నీ వర్గాల ప్రజలకు మేలు జరిగే విధంగా, వర్షాలు సమృద్ధిగా సకాలంలో పడే విధంగా ఉండటం చాలా సంతోషమన్నారు. ఈ సంవత్సరం రాష్ట్ర ప్రజలందరికీ మంచి జరగాలని, రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి నాంధి పలకాలన్నారు. విజన్ 2047 లో భాగంగా పేదరికం లేని సమాజమే లక్ష్యంతో ఈ రోజు అమరావతి లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పి 4 విధానాన్ని ప్రారంభిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ, దేశ విదేశాల్లో నివశించే ప్రతి తెలుగు వారు ఘనంగా జరుపుకునే పండుగ ఉగాది పండుగ అని, ఈ విశ్వావసు నామ ఉగాది సంవత్సరంలో ప్రజలందరికి సుఖసంతోషాలతో మేలు జరగాలని ఆశిస్తూ, పేద ప్రజలకు మంచి జరగాలన్న లక్ష్యంతో ఈ రోజు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు పి4 కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. సంతనూతలపాడు శాసన సభ్యులు బి ఎన్ విజయకుమార్ మాట్లాడుతూ, నియోజక వర్గ, జిల్లా, రాష్ట్ర ప్రజలందరూ ఈ సంవత్సరం అభివృద్ధి చెంది సంతోషంగా జీవనం సాగించాలని కోరుతూ అందరికి విశ్వావసు నామ ఉగాది సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత మాట్లాడుతూ, ఈ సంవత్సరం ఒంగోలు నగర పాలక సంస్థ అన్నీ రంగాల్లో ముందుకు పోవాలని, నగర ప్రజలు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవనం సాగించాలని కోరుకుంటూ నగర పాలక సంస్థ ద్వారా నగర ప్రజలకు అవసరమైన త్రాగునీరు వంటి మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేయడం జరుగుతుందన్నారు. ఏపీ మాల వెల్ఫేర్ కో ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డా. విజయ కుమార్ మాట్లాడుతూ, ఈ నూతన సంవత్సరంలో ప్రజలందరికి శుభం కలగాలని, రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల నాయకత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం రెండూ కూడా మంచిగా అభివృద్ధి పదంలో పయనిస్తూ అన్నీ వర్గాల ప్రజలకు మంచి జరగాలన్నారు. జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణ మాట్లాడుతూ, జిల్లా యంత్రాంగం, దేవాదాయశాఖ శాఖ సంయుక్తంగా ఈ రోజు విశ్వావసు నామ సంవత్సర ఉగాది వేడుకలు జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ సంవత్సరం జిల్లా మొత్తం సస్యశ్యామలంగా ఉంటూ, వ్యవసాయ, ఆరోగ్యం, విద్య, వైద్యం, పారిశ్రామిక రంగాల్లో మరింత పురోభివృద్ది సాధించేలా జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందన్నారు. తొలుత మఠంపల్లి దక్షిణామూర్తి విశ్వావసు నామ సంవత్సరంలో ఏ ఏ రాశుల వారికి ఎలా వుంటుందో రాశుల వారిగా పంచాంగ శ్రవణం వినిపించారు. అనంతరం కవి, రచయిత, పాఠ్య పుస్తక రచయిత, నాగభైరవ సాహిత్య పీఠం నిర్వహణ, విశ్రాంతి తెలుగు ఉపాధ్యాయులు, ఉపన్యాసకులు డాక్టర్ నాగభైరవ ఆదినారాయణ, అష్టావధాని, మైనంపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఎం. నాగ కుమార శర్మ, అష్టావధాని, ఉపాధ్యాయులు ధూపాటి రామచార్యులు, పద్య కవి, సాహిత్య వేత్త, సమీక్షకులు, గాయకులు, మహతి సాహితీ సంస్థ నిర్వాహకులు, టంగుటూరు ఎంఈవో తన్నీరు బాలాజీ, కవయిత్రి, ఉప్పుగుండూరు జడ్పీహెచ్ఎస్ ఉపాధ్యాయులు డా. మున్నంగి రాజకుమారి, కవయిత్రి, ఉపాధ్యాయులు, శ్రీ శ్రీ కళావేదిక జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరి నాగభూషణం, సాహిత్యంలో డాక్టరేట్, తెలుగు పండిట్ శేషాచెల వాసు లచే ఉగాది కవి సమ్మేళనం జరగగా, ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరూ ఆసక్తితో వినడం జరిగింది. అనంతరం వీరిరితో పాటు మాధవాచారి ( ఆర్టిస్ట్), ఇమ్మాన్యుయేల్ ( ఫ్లూటిస్ట్), శివ కుమారి ( నళిని ప్రియ కూచిపూడి నృత్యా నికేతన్), ఆదినారాయణ ( సాహిత్య వేత్త), షేక్. ఖాసిం ( మ్యూజిక్ డైరెక్టర్ ఇన్ ఫిలిమ్స్) వారిని మంత్రి డా. శ్రీ బాల వీరాంజనేయ స్వామీ సన్మానించి ఉగాది పురస్కారాలను అందచేయడం జరిగింది. దేవాదాయ శాఖ తరపున నంద్యాల ప్రసాద్ చార్యులు, అర్చకులు, శ్రీ వెలుగొండ వెంకటేశ్వర స్వామి దేవస్థానం గార్లెదిన్నె వారిని, కొండవీటి సుదర్శనాచార్యులు, అర్చకులు, శ్రీ లక్ష్మి నరసింహ స్వామీ దేవస్థానం, దోర్నాల వారిని, శంకర్ మంచి . ప్రసాదశాస్త్రి అర్చరులు, శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి దేవస్థానం, ఒంగోలు వారిని, మండాడి, నరసింహమూర్తి, వేద పండితులు శ్రీఆంజనేయ స్వామి దేవస్థానం, సంతపేట, ఒంగోలు వారిని ఈ సందర్భంగా సన్మానించి ఉగాది పురస్కారాలను అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా అపెక్స్ ఉన్నత పాఠశాల, పేస్ ఉన్నత పాఠశాల, డ్రీమ్స్ ఉన్నత పాఠశాల విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ ఉగాది వేడుకల్లో ఎపి పర్యటకాభివృద్ధి సంస్థ చైర్మన్ డా. నూకసాని బాలాజీ, జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, ఒంగోలు, కనిగిరి ఆర్డిఓ లు లక్ష్మి ప్రసన్న, కేశవర్ధన్ రెడ్డి, జిల్లా పరిషత్ సిఈఓ చిరంజీవి, జిల్లా విద్యా శాఖాధికారి కిరణ్ కుమార్, ఎస్ సి కార్పోరేషన్ ఈడి అర్జున్ నాయక్, డీపీఓ వెంకట నాయుడు, సోషల్ వెల్ఫేర్ డిడి లక్ష్మా నాయక్, దేవాదాయ శాఖ ఏసి జనార్దన్ రెడ్డి, ఐసిడిఎస్ పిడి హేన సుజన, మునిసిపల్ కమిషనర్ డాక్టర్.కోడూరి వెంకటేశ్వర రావు, ఉప కమిషనర్ రవాణాశాఖ ఆర్. సుశీల, సిపిఓ వెంకటేశ్వర రావు, అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.











## ఘనంగా నూతన సంవత్సర ఉగాది ఉత్సవాలు







**దొనకొండ మార్చి 30 పెన్ పవర్**

మండల కేంద్రంలో అంబేద్కర్ బొమ్మ సర్కిల్లో శ్రీ ఆనంద ఆశ్రమంలో ఉగాది పురస్కరించుకొని ఆనందాశ్రమంలో వేంచేసి యున్న సకల దేవతలకు ప్రత్యేక పూజలు ప్రత్యేక అలంకరణ చేసి మహా నైవేద్యం సమర్పించారు శ్రీ భైరవానంద స్వామి పరివేక్షణలో ఆశ్రమ ప్రధాన అర్చకులు మణి బాబు శర్మ పంచాంగ శ్రవణాన్ని విశేషంగా పట్టణం చేశారు పంచాంగ శ్రవణం పూర్తయిన తర్వాత భక్తులందరికీ చద్రుసులతో కూడిన ఉగాది పచ్చడిని పంపిణీ చేశారు వచ్చిన భక్తులకుఆరవల్లిపాడు గ్రామ వాస్తవ్యులు బండారి మధు స్వామి అన్నదానం చేశారు కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## అంకాల పరమేశ్వరి సేవలో పాల్గొన్న బెల్లంకొండ అధినేతలు






**పొదిలి, పెన్ పవర్, మార్చి 30**

మండలంలోని కమ్మలపాడు గ్రామం వద్ద వేంచేసి ఉన్న అంకాల పరమేశ్వరి దేవి సేవలో బెల్లంకొండ విద్యాసంస్థల అధినేతలు డాక్టర్ బెల్లంకొండ శ్రీనివాసరావు, విజయలక్ష్మి దంపతులు పాల్గొన్నారు ఉగాది పండుగ సందర్భంగా ఆదివారం నాడు వారు అంకాల పరమేశ్వరి ఆలయాన్ని సందర్శించి, అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపారు అనంతరం నిర్వహించిన పరమేశ్వరి దేవి పల్లకి సేవలో వారు పాల్గొని, అమ్మవారి పట్ల తమకున్న భక్తి ప్రపత్తులను చాటుకున్నారు ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నెల్లూరు జిల్లా వైసీపీ ఎంప్లాయీస్ అండ్ పెన్షనర్స్ వింగ్ అధ్యక్షులుగా మర్లపాటి ఆదాం నియమకం

### అభినందనలు తెలిపిన మండల వైసీపీ పార్టీ



**ఉలవపాడు, పెన్ పవర్, మార్చి 30:**

మండలంలోని వీరేపల్లి గ్రామానికి చెందిన నివాసితులు, రిటైర్డ్ టీచర్ గా విధులు నిర్వహించి, నియోజకవర్గానికి సుపరిచితులు అయినటువంటి మర్లపాటి అదాం ను వైయస్సార్ కాంగ్రెస్ పార్టి నెల్లూరు జిల్లా ఎంప్లాయీస్ అండ్ పెన్షర్సు వింగ్ అధ్యక్షులుగా నియమించిన సందర్భంగా మండల వై.యస్.ఆర్ సీపీ పార్టీ తో పాటు పలువురు నాయకులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వైసీపీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి, నెల్లూరు జిల్లా అధ్యక్షులు కాకాని గోవర్ధన్ రెడ్డితో పాటు, తమపై నమ్మకంతో పార్టీని బలోపేతం చేయడానికి చేయూత నిచ్చిన మాజీ శాసనసభ్యులు, కందుకూరు నియోజకవర్గ ఇన్చార్జి బుర్రా మధుసూధన్ యాదవ్ కు, ,ఉలవపాడు మండల వైయస్సార్ కాంగ్రెసు పార్టీ తరపున ధన్యవాదాలు తెలుపుతున్నట్లు మండల పార్టీ అధ్యక్షులు నన్నం పోతురాజు తెలియజేశారు.

# రామాలయంలో ఎస్పీ దామోదర్ దంపతుల పూజలు









**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ మార్చి 30**

శ్రీ విశ్వావసు నామ సంవత్సర (ఉగాది) పండుగ సందర్భంగా శ్రీ సీతారామచంద్ర స్వామి భక్త జన సేవా సమితి ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో వేంచేసియున్న శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం నందు నిర్వహించిన శ్రీ సీతారాములస్వామి వారి పూజా కార్యక్రమంలో ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్ సతీసమేతంగా పాల్గొన్నారు. అనంతరం ఎస్పీ దంపతులు నూతన పంచాంగావిష్కరణ చేసి, పంచాంగ వితరణ కావించి భక్తులకు పంపిణీ చేశారు. దేవాలయం ఆవరణలో రాగి మొక్కను నాటారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పోలీస్ సిబ్బందికి, జిల్లా ప్రజలకు శ్రీ విశ్వావసు నామ సంవత్సర శుభాకాంక్షలు (ఉగాది) తెలియచేసినారు. పండుగను కుటుంబ సభ్యులతో ఆనందంగా, ఉత్సాహంగా జరుపుకోవాలని, ప్రజలంతా సుఖ, సంతోషాలు, ఆయురారోగ్యాలతోను, అష్టైశ్వర్యాలతోను తులతూగాలని ఆకాంక్షించారు. ఉగాది పర్వదినం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ప్రముఖ దేవాలయాలు, తిరునాళ్ళు జరిగే ప్రదేశాలలో అధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా పటిష్ట బందోబస్త్ ఏర్పాటు చేశామని, ప్రజల వాహనాలు రద్దీ వలన ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకున్నామని, ప్రత్యేక పార్కింగు ప్రదేశాలను ఏర్పాటు చేశామన్నారు. దేవాలయ ప్రాంగణాలలో బ్యారికేడ్లు ఏర్పాటు చేసేమన్నారు. క్యూ లైన్లు వద్ద భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సిబ్బందిని నియమించామని, దొంగతనాలు జరగకుండా అనుమానిత వ్యక్తులపై కూడా నిఘా ఉంచామన్నారు. ఒంగోలులోని జిల్లా పోలీస్ క్వార్టర్స్ లో ఉన్న శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానము నందు మార్చి 30 నుండి ఏప్రిల్ 07 వరకు వసంత నవరాత్రోత్సవములు జరుగును. ఈ కార్యక్రమంలో ఒంగోలు డిఎస్పీ ఆర్. శ్రీనివాసరావు, ఏఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, ఆర్ఐలు సీతారామి రెడ్డి, రమణారెడ్డి, ఖాసీం వల్లి, ఎఆర్ఎస్సైలు, ఆలయ ప్రధాన అర్చకులు యం.రమణ దీక్షితులు, యం.దక్షణా మూర్తి, శ్రీ సీతారామచంద్ర స్వామి భక్త జన సేవా సమితి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా ఉగాది వేడుకలు





**గిద్దలూరు పెన్ పవర్ మార్చి 30**

గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం "ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా "వేద పండితులు. ప్రత్యక పూజాది కార్యకర్మాలు నిర్వహించారు ఎమ్మెల్యే అశోక్ రెడ్డికి" వేద ఆశీర్వచనం చేసి ఉగాది పచ్చడిని అందజేశారు. అనంతరం పండితులు పంచాంగ శ్రవణం చేసారు. విశ్వావసు నామ సంవత్సరం లో సకాలంలో సరైన వర్షాలు కురిసి పాడి పంటలు బాగాపండుతాయని నియోజకవర్గం , రాష్టం సుభీక్షంగా ఉంటాయని పండితులు పంచాంగ శ్రవణం లో పేర్కొన్నారు .ఈ ఉగాది వేడుకల్లో తెలుగుదేశం నాయకులు తదితరులు పాల్గోన్న వారికి ఎమ్మెల్యే ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తీర్థ ప్రసాదాలనొసంగారు. పెద్దఎత్తున పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# రంజాన్ పర్వదిన నమాజులకు ముస్తాబైన ఈద్గాలు

**సౌదీలో ఆదివారం ముగిసిన రంజాన్ పర్వదిన నమాజులు.**

**ఆదివారం కనిపించిన నెలవంక -సోమవారం రంజాన్ పర్వదినం జరుపుకునేందుకు ఏర్పాటు చేసుకున్న ముస్లింలు.**

**ముస్లింలకు ఈద్ ముబారక్ తెలియజేస్తున్న ముస్లింమేతరులు.**





**కొమరోలు పెన్ పవర్ మార్చి 30**

రంజాన్ పర్వదిన నమాజుల కొరకు మండలంలోని పలు గ్రామాల వెలుపల గల ఈద్గాలు ముస్తాబయ్యాయి .ముస్లింలు ప్రధానంగా జరుపుకునే పండుగలు రంజాన్ ఒకటి కాగా రెండవ పండుగ బక్రీద్ . ఈ రెండు పండుగల సందర్భంగా ముస్లిం సోదరులు గ్రామాల వెలుపలగల ఈద్గాల వద్దకు తక్బీర్ పాడుకుంటూ ర్యాలీగా వెళ్తారు. అక్కడ మత పెద్దల ఆధ్వర్యంలో నమాజులు జరుపుకుంటారు .అందులో భాగంగా సౌదీలో ఈనెల 29వ తేదీ నెలవంక కనిపించడంతో 30వ తేదీ అక్కడ రంజాన్ పండుగను జరుపుకున్నారు .భారతదేశంలో ఈనెల 30వ తేదీ ఆదివారం నెలవంక కనిపించడంతో 31వ తేదీ సోమవారం రంజాన్ పండుగ జరుపుకోవాలని మత పెద్దలు ప్రకటించారు .దీనితో గ్రామాల వెలుపలగల ఈద్గాలను నమాజుల కొరకు శుభ్రపరచి ముస్తాబు చేశారు. సోమవారం ఉదయం 9 గంటలకు మసీదుల వద్దకు చేరిన ముస్లిం సోదరులు ర్యాలీగా తగ్బీర్ పాడుకుంటూ ఈద్గాల వద్దకు చేరుతారు .అక్కడ మత పెద్దల ఆధ్వర్యంలో రంజాన్ నమాజులు నిర్వహిస్తారు .దువా అనంతరం ముస్లింలు పరస్పరం ఆలింగనం చేసుకుంటూ ఈద్ ముబారక్ తెలియజేసుకుంటారు .ఆ తర్వాత దానధర్మాలు చేసుకుంటూ ఇళ్లకు చేరుకుంటారు. మహిళలు, బాలికలు తమ ఇళ్లలోనే జట్లు జట్లుగా ఏర్పడి నమాజులు నిర్వహించుకుంటారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లిమేతరులు ముస్లిం సోదరులకు ఈద్ ముబారక్ తెలియజేస్తున్నారు.

# ముస్లీం సోదర సోదరిమణులకు ఈద్ ముబారక్

### రాష్ట్ర వైయస్సాఆర్ సిపి అధికారప్రతినిధి ఎమ్మేల్యే తాటిపర్తి

**ఆర్ సి ఇన్ చార్జ్ యర్రగొండపాలెం పెన్ పవర్ మార్చి 30**

యర్రగొండపాలెం నియోజకవర్గ ముస్లీం సోదర సోదరిమణులకు రాష్ట్రవైయస్సాఆర్ సిపి అధికార ప్రతినిధి ఎమ్మేల్యే తాటిపర్తి చంద్రశేఖర్ రంజాన్ ఈద్ ముబారక్ తెలిపారు.అత్యంత భక్తి శ్రద్ధలతొ త్యాగ పూరితమైన కఠిన ఉపవాసదీక్షలను చేపట్టి,పవిత్ర ఖురాన్ పఠనంతో తరావి నమాజ్ చేయడం గొప్పవిషమని అన్నారు.రంజాన్ మాసంలో ఫిత్రా,జాకత్ లు చేసి సాటి మానవుడి పేదరికాన్ని రూపుమాపేందుకు అల్లా మార్గంలొ నడుచుకోవడం ఆదర్శనీయమని అన్నారు.రంజాన్ పండగ సందర్భంగా ఈద్గా మైదానంలో నమాజు చేసే ప్రతిఒక్కరికి అస్సలాం వాలైకుం,ఈద్ ముబారక్ తెలిపారు.



## ముఖ్య మంత్రి చే చల్లా నాగేశ్వరమ్మకు ఉగాది పురస్కార ప్రదానం



**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు మార్చి 30**

జిల్లాకు చెందిన ప్రముఖ గాయని చల్లా నాగేశ్వరమ్మ 2025 విశ్వావసు ఉగాది పురస్కారానికి ఎంపికైన విషయం మనకు తెలిసినదే. ఆదివారం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన ఉగాది కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆమెకి పురస్కారం అందించి, జ్ఞాపిక,శాలువా రూ.10 వేలునగదు బహుమతితో సత్కరించారు. సంగీత రంగానికి ఆమె చేస్తున్న సేవలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్, ఆంధ్ర ప్రదేశ్ సాంస్కృతిక సంఘం చైర్మన్ పొడపాటి తేజస్విని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మక సాంస్కృతిక సమితి ముఖ్య కార్యనిర్వహణాధికారి ఆర్. మల్లికార్జున రావు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 10న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ ఒంగోలు పర్యటన




**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు మార్చి 30**

ఒంగోలు నగరంలో ఇళ్లు లేని పేదలకు గత జగన్ ప్రభుత్వం ఇళ్ళ స్థలాలు పంపిణి చేసిన అగ్రహారం భూములను సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ ఏప్రిల్ 10 న పరిశీలిస్తారని జిల్లా కార్యదర్శి యం.యల్. నారాయణ తెలిపారు. ఆదివారం ఒంగోలు నియోజకవర్గ సిపిఐ సమావేశం నగర కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు అధ్యక్షతన స్థానిక మల్లయ్యలింగంభవన్ లో జరిగినది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న నారాయణ మాట్లాడుతూ గత ప్రభుత్వం హయాం లో 300 కోట్ల ప్రభుత్వ ధనాన్ని ఖర్చుపెట్టి 430 ఎకరాల భూమిని అగ్రహారం, చెరుకుంపాలెం వద్ద కొనుగోలుచేసి లేఔట్ వేసి షుమారు 22 వేలమంది లబ్ధిదారులకు ఒక్క సెంటు చొప్పున పట్టాలను అట్టహాసంగా పంపిణిచేశారని తెలిపారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం అందులో ఎక్కువ మంది అనర్హులు ఉన్నారనే సాకుతో మొత్తం పట్టాలను రద్దు చేసి కొత్త జాబితాను తయారు చేస్తామని ప్రకటించడం సరైనదికాదన్నారు. ఈ ప్రభుత్వం పట్టణ ప్రంతాలలో రెండు సెంట్లు ఇచ్చి ఇంటి నిర్మాణానికి 4లక్షలు ఇస్తామని ఎన్నికల ముందు, తర్వాత హామీ ఇచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేస్తూ వెంటనే లేఔట్ ను మార్చి 2సెంట్లు లబ్ధిదారులకు స్వాదీనం చేయాలని నారాయణ డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి జిల్లా కలెక్టర్ తో రామకృష్ణ చర్చిస్తారని తెలిపారు. ఒంగోలు నగరం లో పట్టాలు పొందిన 22వేల మంది లబ్దిదారులు పట్టా జెరాక్స్ తో ఈ కార్యక్రమం లో పాల్గొనాలని లబ్దిదారులకు నారాయణ పిలుపు నిచ్చారు. ఈ సమావేశం లో సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్. వెంకట్రావు, ఆర్. రామకృష్ణ, యం. విజయ, గద్దల రవి, శ్రీరామ శ్రీనివాస్, పి.రాంబాబు, సి.హెచ్.వెంకటేశ్వర్లు,రమేష్, నరసింహ, కారుమూడి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి ప్రభుత్వ ఉద్యోగుల, పెన్షనర్ల సంఘం గిద్దలూరు నియోజకవర్గ అధ్యక్షులుగా బంగారు విశ్వరూపం

కొమరోలు మండలం అల్లినగరం గ్రామానికి చెందిన బంగారు విశ్వరూపం.

గ్రామస్థాయి నుంచి మండల స్థాయికి ,మండల స్థాయి నుంచి నియోజకవర్గ స్థాయికి అంచెలంచెలుగా ఎదిగిన విశ్వరూపం.

విశ్వరూపం పేరు ఎంపిక చేసి అధిష్టానానికి ప్రతిపాదనలు పంపిన వైసిపి గిద్దలూరు నియోజకవర్గ ఇన్చార్జి కుందూరు నాగార్జున రెడ్డి, కొమరోలు మండలం వైసీపీ సీనియర్ నాయకులు నాదెళ్ల వెంగయ్య చౌదరి, జడ్పిటిసి సారే వెంకట నాయుడు తదితరులు.

గిద్దలూరు నియోజకవర్గం వైసీపీ ఎంప్లాయిస్ పెన్షనర్స్ సంఘ అధ్యక్షునిగా విశ్వరూపం పేరును ప్రకటించిన వైసిపి అధిష్టానం.





**కొమరోలు పెన్ పవర్ మార్చ్ 30.**

కొమరోలు మండలం అల్లినగరం గ్రామానికి చెందిన వైసిపి నాయకులు బంగారు విశ్వరూపంను గిద్దలూరు నియోజకవర్గ వైసిపి ఎంప్లాయిస్ అండ్ పెన్షనర్స్ సంఘ అధ్యక్షునిగా నియమిస్తూ వైసిపి అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసింది .ఆ మేరకు బంగారు విస్వరూపం కు మండలంలోని వైసీపీ నేతలు కార్యకర్తలు అభినందనలు తెలియజేస్తు న్నారు. బంగారు స్వరూపం అల్లినగరం పంచాయతీలో ఓటమి తెలియని, అలుపెరుగని ,రాజీలేని పోరాటం సాగిస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి గ్రామపంచాయతీ అభివృద్ధికి ,ప్రజల సంక్షేమానికి కృషి చేస్తున్నారు. ఎన్నో అవాంతరాలు, ఇబ్బందులు, ఒడుదుడుకులు ఎదురవు తున్నప్పటికీ వాటిని గుండె ధైర్యంతో ఆత్మవిశ్వాసంతో ప్రజల సహకారంతో మండల స్థాయి నాయకుల సూచనలు సలహాలతో అధిగమిస్తూ తనదైన శైలిలో ముందుకు సాగుతున్నారు. కాగా, తన తండ్రి ఆశయ సాధన కోసం విశ్వరూపం తనదైన శైలిలో ప్రజాసేవ చేస్తూ, అందరి ఆదరాభిమానాలు పొందుతూ ముందుకు సాగుతున్నారు .వైసీపీ పార్టీలో క్రియాశీలక సభ్యునిగా కొనసాగుతూ వైసిపి బలోపేతానికి కృషి చేస్తూ ముందుకు సాగుతున్నారు .దీనితో విశ్వరూపం గ్రామస్థాయి నుంచి మండల స్థాయి నేతగా గుర్తింపు పొందారు . అవకాశం కలిగిన ప్రతి సమయంలోను అప్పటి ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి వైసిపి సీనియర్ నాయకులతో ,గిద్దలూరు నియోజకవర్గ శాసనసభ్యులు, పార్లమెంట్ సభ్యులతో అనేక మార్లు కలిసి కొమరోలు మండల సమస్య గురించి చర్చించేవారు. ఇప్పటికి కూడా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని తరచూ కలుస్తూ పార్టీ బలోపేతం గురించి మాట్లాడుతున్నారు ..కాగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వివిధ శాఖలకు అధ్యక్షులను నియమించే కార్యక్రమం చేపట్టింది .అందులో భాగంగా కొమరోలు మండల వైసీపీ అధ్యక్షునిగా కొమరోలు మండలం రాజుపాలెం గ్రామానికి చెందిన మేరుగా రవికుమార్ ను గిద్దలూరు నియోజకవర్గ ఇన్చార్జి, మండల స్థాయి అధికారుల సూచనల మేరకు వైసిపి అధిష్టానం నియమించింది .ఇక గిద్దలూరు నియోజకవర్గ వైసిపి ఎంప్లాయిస్ అండ్ పెన్షనర్ల సంఘం అధ్యక్షులుగా బంగారు విశ్వరూపం పేరును గిద్దలూరు నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జ్ కుందూరు నాగార్జున రెడ్డి, కొమరోలు మండల జడ్పిటిసి సభ్యులు సారే వెంకట నాయుడు ,మండల సీనియర్ వైసీపీ నేత నాదెండ్ల వెంగయ్య చౌదరి ,మండల పరిషత్ ఉపాధ్యక్షులు షేక్ మౌలాలి, ఎంపీటీసీలు షేక్ సుభాని ,ఎన్ తిరుపతి రాజు ,జాజం వెంకటరమణ ,సారే సుజాత తో పాటు పలువురు సర్పంచులు, పార్టీ సీనియర్ నాయకులు ప్రతిపాదించి అధిష్టానాన్ని పంపించారు. అధిష్టానం ఆదేశాల మేరకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి ,గిద్దలూరు నియోజకవర్గం వైసీపీ ఎంప్లాయిస్ అండ్ పెన్షనర్ల సంఘం అధ్యక్షులుగా కొమరోలు మండలానికి చెందిన బంగారు విశ్వరూపంను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. దీనితో బంగారు విశ్వరూపంను గిద్దలూరు నియోజకవర్గంలోని పలువురు వైసీపీ నేతలు కార్యకర్తలు అభినందిస్తున్నారు .ఇక తనకు గిద్దలూరు నియోజకవర్గ స్థాయి లో పదవి కల్పించిన వైసీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి, గిద్దలూరు స్థాయి లో పదవి రావడానికి కృషి చేసి తన పేరును ప్రతిపాదించి అధిష్టానానికి పంపిన గిద్దలూరు నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ కుందూరు నాగార్జున రెడ్డికి, ఒంగోలు పార్లమెంట్ నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జ్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి ,కొమరోలు మండలం జడ్పిటిసి సభ్యులు సారే వెంకట నాయుడు ,మండల సీనియర్ వైసీపీ నాయకులు నాదెళ్ల వెంగయ్య చౌదరికి మండల పరిషత్ ఉపాధ్యక్షులు షేక్ మౌలాలి ,ఎంపీటీసీలు షేక్ సుభాని, ఎన్ తిరుపతి రాజు ,జాజం వెంకటరమణ ,సార్ సుజాత తో పాటు మండలంలోని సర్పంచులకు వైసీపీ నేతలు కార్యకర్తలకు బంగారు విశ్వరూపం ధన్యవాదాలు తెలిపారు. అది స్థానం కల్పించిన పదవికి వన్నె తెచ్చి గిద్దలూరు నియోజకవర్గంలో వైసీపీని మరింత బలోపేతం చేసి ,వచ్చే ఎన్నికలలో పార్టీ అధికారంలోకి రావడానికి అలాగే త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో వైసిపి అభ్యర్థులు ఘన విజయం సాధించడానికి తన వంతుగా కృషి చేస్తానని బంగారు విశ్వరూపం తెలిపారు.

## బెల్లంకొండ కళాశాలలో మన్ కి బాత్ ప్రదర్శన





**పొదిలి, పెన్ పవర్, మార్చి 30**

మండలంలోని కంబాలపాడు గ్రామంలో గల బెల్లంకొండ కళాశాలలో ఆదివారం నాడు ప్రధానమంత్రి మన్ కీ బాత్ ప్రదర్శన జరిగింది ఈ సందర్భంగా కళాశాలలో ప్రధానమంత్రి ఆధ్వర్యంలో జరిగిన మన్ కీ బాత్ ప్రదర్శనను కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు వీక్షించారు ఆ కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముందుగా తెలుగు ప్రజలకు తెలుగు భాష దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు అలాగే తెలంగాణలోని ఆదిలాబాద్ ఆదివాసి మహిళల అభివృద్ధి గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు అక్కడి ఆదివాసి మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఇప్పపువ్వు లడ్డూల తయారీ విక్రయాలు, వాటిలో మహిళల స్వయంకృషి గురించి ప్రత్యేకంగా అభినందించారు ఈ సందర్భంగా బెల్లంకొండ విద్యాసంస్థల అధినేతలు బెల్లంకొండ శ్రీనివాసరావు, బెల్లంకొండ విజయలక్ష్మి లు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ చేసిన సూచనలు, అభివృద్ధి మార్గాలు అందరికీ ఆచరణీయమని చెప్పారు.

## బాల్యం నుంచే దేశం పట్ల భక్తి భావము సేవాభావము నేర్పించాలి







**పొన్నలూరు పెన్ పవర్ మార్చి 30**

మండల కేంద్రమైన పొన్నలూరు గ్రామంలో రాష్ట్రీయ స్వయంసేవక సంఘ్ శాఖ ఆధ్వర్యంలో తెలుగు సంవత్సరము శ్రీ విశ్వావమ నామ ఉగాధి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్వాతంత్ర్యం వచ్చింది, బాగానే వుంది, అసలు స్వాతంత్ర్యం ఎందుకు కోల్పోవలసి వచ్చింది, వచ్చిన స్వాతంత్ర్యం మరలా కోల్పోకుండా వుండాలంటే మనం ఏమి చెయ్యాలో ఆలోచించిన వారు డాక్టర్జీ. ఆ ఆలోచన నుండి ఉద్భవించినదే ఆర్ ఎస్ ఎస్. బాల్యదశ నుండే దేశము పట్ల భక్తి భావము, సేవాభావము పిల్లలకు నేర్పించి , వారుదేశము పట్ల ప్రేమ కలిగివుండేటట్లు ఆర్ ఎస్ ఎస్ కృషి చేస్తుందని ఈరోజు అనేక మంది స్వయం సేవకులు వివిధ క్షేత్రాలలో పని చేస్తూ, మన దేశాన్ని ప్రపంచానికి మార్గదర్శి గా నిలపడానికి కృషి చేస్తున్నారు.అని ప్రముఖ ఆయుర్వేద వైద్యులుశ్రీ యం. శివప్రసాద్ అన్నారు. మండల కేంద్రమైన పొన్నలూరుగ్రామం లో రాష్ట్రీయ స్వయంసేవక సంఘ్, పొన్నలూరు శాఖ ఆధ్వర్యములో నూతన తెలుగు సంవత్సరము శ్రీ విశ్వావసు నామ ఉగాది వేడుకలు ఆర్ ఎస్ ఎస్ ఆధ్య సర్ సంఘచాలక్ మాననీయ కేశవ రావ్ బలిరామ్ హెగ్డే వార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.విశ్రాంత ఎక్సయిజ్ ఉద్యోగి కలవకూరి చెన్నయ్య ముఖ్య అతిథిగా, ప్రధాన వక్త గా ప్రముఖ ఆయుర్వేద వైద్యులు శ్రీ యం. శివప్రసాద్ స్వయం సేవకులు చలపతి రావు గ్రామస్తులు పాల్గొన్నారు.

## శ్రీగిరిలో సంప్రదాయబద్దంగా ఉగాది వేడుకలు

- మఠంపల్లి దక్షిణామూర్తి శాస్త్రి చే పంచాంగ శ్రావణం

- నేత్ర పర్వంగా శ్రీవారి ఆస్థానం







**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు మార్చి 30**

ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్దేశ్వరీ పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఆదివారం శ్రీ విశ్వావసు నామ సంవత్సర తెలుగు ఉగాది పర్వదినాన్ని శాస్త్రోక్తంగా సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు తెల్లవారుజామునుండే శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దర్శనానికి తరలి వచ్చారు, కార్యక్రమంలో భాగంగా శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి దేవస్థానం అర్చకులు వేద పండితులు సువర్ణ అష్ట దళ పద్మ పాదార్చనను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. సాయంత్రం ప్రముఖ వేద పురోహితులు మఠంపల్లి దక్షిణామూర్తి శాస్త్రి పంచాంగ శ్రావణం చేశారు. శ్రీవారి ఆస్థానం కార్యక్రమాన్ని నేత్ర పర్వంగా నిర్వహించారు. శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి , ఆర్జిత సేవల ధర్మకర్త ఆలూరు సుశీలా దేవి, కార్య నిర్వహణ ధర్మకర్త సి వి రామకృష్ణారావు , ధర్మకర్తలు ఆలూరు వెంకటేశ్వరరావు, ఆలూరు లక్ష్మీ కుమారితోపాటు ఆలూరు జై శంకర్ తదితరులు పర్యవేక్షించారు. భక్తులకు శ్రీవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## శ్రీ నారాయణ స్వామి దేవస్థానంలో ఘనముగా ఉగాది వేడుకలు

వైభవంగా అభిషేకోత్సవం, గోపూజ, మహా నైవేద్యం





**చంద్రశేఖరపురం, పెన్ పవర్, మార్చి 30**

చంద్రశేఖరపురం మండలం మిట్టపాలెం గ్రామంలో ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ నారాయణ స్వామి దేవస్థానంలో నూతన సంవత్సరాది ఉగాది పురస్కరించుకొని ఉగాది వేడుకలను శ్రీ నారాయణ స్వామి దైవ నామ స్మరణతో అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనముగా నిర్వహించారు ఆలయాన్ని పలు రకాల పుష్పాలు మామిడి తోరణాలతో అలంకరించారు ఆదివారం స్వామివారికి ప్రీతికమైన రోజు కావడం మరియు నూతన సంవత్సర ఉగాది పండుగ కావడం తో ఉదయం నుంచి దర్శనానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు ఈ సందర్భంగా శ్రీ నారాయణస్వామి దేవస్థానం కార్యనిర్వాహణాధికారి గిరిరాజు నరసింహబాబు మరియు శ్రీ నారాయణ స్వామి దేవస్థానం వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చిన్న ఆదినారాయణ ఆధ్వర్యంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. వివిధ ప్రాంతాల నుండి భక్తులు వచ్చి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా శ్రీ నారాయణస్వామి వారి మూల విరాట్ ను వివిధ రకాల పూలమాలలతో అలంకరించి పంచామృతాభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణస్వామి అభిషేకోత్సవం అర్చకులు మంకాల ప్రసాద్ శర్మ వేదమంత్రాలతో ఘనముగా నిర్వహించారు ఆలయ ప్రాంగణంలోని గోశాలలో గోపూజ కార్యక్రమం నిర్వహించారు తదుపరి భక్తులు మహా నైవేద్యంతో వేడుకగా భజంత్రీల మేళతాళాల నడుమ ఆలయం చుట్టూ ప్రదక్షిణాలు చేసి స్వామివారికి నైవేద్యం సమర్పించారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి పూజలు చేశారు అర్చకులు భక్తులను ఆశీర్వదించి భక్తులందరికీ స్వామివారి తీర్థప్రసాదాలు మరియు ఉగాది పచ్చడిని పంపిణీ చేశారు అనంతరం భక్తులకు ఏర్పాటుచేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో కొమ్మినేని వెంకట్రావు, బైసాని మధుసూదన్ కండక్టర్, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## గంగమ్మ తల్లి సన్నిధిలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం

నన్నసాని గుంటెయ్య కుటుంబ సభ్యులు





**చంద్రశేఖరపురం పెన్ పవర్ మార్చి 30**

చంద్రశేఖరపురం పట్టణం లో వెలసిన శ్రీశ్రీశ్రీ గంగమ్మతల్లి దేవస్థానం నకు వచ్చు భక్తులకు గంగమ్మ తల్లి అన్నదాన సేవా సమితి ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తారు ఈరోజు అన్నదాన కార్యక్రమంలో భాగంగా నన్నసాని గుంటెయ్య కుటుంబ సభ్యులు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు గుంటెయ్య కుటుంబ సభ్యులు భక్తులకు ప్రత్యేక అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.

## ముస్లింలకు ఎమ్మెల్యే దామచర్ల రంజాన్ పండగ శుభాకాంక్షలు

**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు మార్చి 30**

పవిత్ర ఖురాన్ బోధించిన జకాత్, ఫిత్రా వంటి విలువైన సేవా నియమాలను పాటిస్తూ, ధానధర్మాలు చేస్తూ.. పేదల ఆకలి తీర్చే పండగ రంజాన్ అని ఒంగోలు శాసనసభ్యులు, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, దామచర్ల జనార్దన్ రావు పేర్కొన్నారు. పవిత్ర రంజాన్ సందర్భంగా నెల రోజులపాటు నిష్ఠతో ఉపవాసాలు చేసిన ముస్లింలందరిపై ఆ అల్లా ఆశీస్సులు ఉండాలని దామచర్ల ఆకాక్షించారు. ప్రకాశం జిల్లా ముస్లిం సోదర సోదరీమణులకు దామచర్ల జనార్దన్ రావు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.



# ప్రజల ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యం

## పేదలకు ఆర్థిక భరోసా కల్పించేందుకే సీఎంఆర్ఎఫ్ -గత వైసిపి ప్రభుత్వంలో సిఎంఆర్ఎఫ్ నిర్వీర్యం

## ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు - 43 మందికి 23 లక్షల చెక్కులు అందించిన ఎమ్మెల్యే ఏలూరి





**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ మార్చి 30**

ప్రజల ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యం ఇస్తుందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. ఆదివారం ఎమ్మెల్యే ఏలూరి క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే సిఫారసు మేరకు అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందిన పలువురికి సీఎం సహాయ నిధి నుంచి సీఎంఆర్ చెక్కులను అందజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి నియోజకవర్గంలోని అర్హులైన పేదలకు 43 మందికి 22, 82,304 చెక్కులను అందించినట్లు ఎమ్మెల్యే ఏలూరి తెలిపారు. కొత్తగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పర్చూరు నియోజకవర్గంలోని ముఖ్యమంత్రి సహాయ నిధి 317 మందికి 3,60,22,467 రూపాయలు అందించినట్లు వెల్లడించారు. గతం వైసిపి ప్రభుత్వం ఐదు సంవత్సరాలు ఎన్నో వేల కోట్ల రూపాయలు పేదలకు ఉచితంగా ఇస్తున్నామని గొప్పలు చెప్పి పేదలకు ఉపయోగపడే సీఎం సహాయ నిధిని పూర్తిగా నిర్వీర్యం చేసిందన్నారు. కనీసం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సానుభూతిపరులకు కూడా ఏ ఒక్కరికి కూడా లబ్ధి చేయనివ్వకుండా కక్షపూరితంగా వ్యవహరించిందన్నారు. కూటమి ప్రభుత్వం ఎక్కడా కూడా రాజకీయానికి తావు లేకుండా అర్హులైన పేదలందరికీ ముఖ్యమంత్రి సహాయనిధి అందిస్తుందన్నారు. మూడవసారి ఎమ్మెల్యేగా నన్ను మీ ప్రతినిధిగా ఎన్నుకొని పెద్ద బాధ్యత నాపై ఉంచారన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నామని మీరందరూ అండగా ఉన్నారని గుర్తు చేశారు. మీరు ఇచ్చిన ఈ అవకాశాన్ని ఈ ప్రాంత అభివృద్ధికి ప్రాంత ప్రజల శ్రేయస్సుకి నా శక్తివంతన లేకుండా కృషి చేస్తానని ఎమ్మెల్యే ఏలూరి అన్నారు.

**43 కుటుంబాలకు 23 లక్షలు....**

బొబ్బేపల్లి కి చెందిన విప్పర్ల విజయలక్ష్మి 49665, షేక్ షకీనా 35,500 ,చిమ్మిరి బండ కి చెందిన అలపర్తి అంజమ్మ 50524, ద్రోణదుల కి చెందిన చిలుకూరి పూర్ణ 42919, పెంట్యాల జయంతి 35,000, జనరాజు పల్లి వెంకటేశ్వర్లు 50524, ఇసుక దర్శికి చెందిన 30028, కోలలపూడి కి చెందిన గాలం శ్రీనివాసరావు 44406, సాదినేని పద్మ 23920, మార్టూరు కి చెందిన బొంగు రమాదేవి 39541, కంచర్ల విజయలక్ష్మి 19641, షేక్ సుభానిబి 35,000, రాజుపాలెం కి చెందిన వాసుపల్లి అనురాధ 48147, తాటివారిపాలెం కి చెందిన గంజి గాలయ్య 41250, వలపర్ల కి చెందిన ఎలగా హరిబాబు 41520, షేక్ సుభాని 30600, షేక్ పల్లమల్లి షహీనా 18460, శ్యామలవారి పాలెం కి చెందిన జక్కిరెడ్డి కోటిరెడ్డి 71387, అన్నంబొట్లవారి పాలెం కి చెందిన పచ్చల శ్రీదేవి 27114, భూషయపాలెం కి చెందిన కొల్ల సాంబయ్య45800, నూతలపాడు కి చెందిన విన్నకోట అంజమ్మ 30786, షేక్ అల్లావుద్దీన్ 32064, బోడవాడకి చెందిన కోట బుచ్చయ్య 47709, పర్చూరు కి చెందిన నల్లపోతుల పెద్ద శ్రీను 25014, పోతినవారి పాలెం కి పోతిన వెంకాయమ్మ 81000, నాయుడు మంజూష 16310, రంగప్పనాయుడు వారిపాలెం కి చెందిన మొగల్ మస్తాన్ బి 30028, దగ్గుబాడు కి చెందిన పెంటేల శ్రీకాంత్ 40,000,అదిపూడి కి చెందిన కొత్ర లక్ష్మినర్సయ్య 51309, కారంచేడు కు చెందినకుమ్మరి ఝాన్సీ 20524, గంగవరం కి చెందిన కందుల విజయలక్ష్మి 30,000, సూదివారిపాలెం కి చెందిన మానుకొండ సౌమ్య 36946, కొనికి గ్రామానికి చెందిన పావులూరి శ్యామ్ 30166, అంకిరెడ్డిపాలెం కి చెందిన కంది వెంకటరెడ్డి 22846, ఇంకొల్లు గ్రామానికి చెందిన ఆవుల నక్షత్ర 25,000 ల చెక్కులను ఎమ్మెల్యే ఏలూరి అందజేశారు.

# ప్రవీణ్ పాస్టర్ మరణం పై విచారణ జరిపించాలని కోరుతూ పొదిలిలో క్రైస్తవుల ప్రదర్శన




**పొదిలి, పెన్ పవర్, మార్చి 30**

పగడాల ప్రవీణ్ కుమార్ పాస్టర్ మరణం పై విచారణ జరిపించి, వాస్తవాలు బయటికి తీసుకుని రావాలని కోరుతూ పొదిలిలో ఆదివారం సాయంత్రం క్రైస్తవులు శాంతి ర్యాలీ జరిపారు పట్టణంలోని పెద్ద చర్చి దగ్గర నుండి క్రైస్తవులు పాస్టర్ ప్రవీణ్ మరణం పై నిష్పక్షపాతంగా విచారణ జరిపించి, చర్యలు తీసుకోవాలని నినాదాలు చేశారు అలాగే మాకు న్యాయం కావాలి అంటూ క్రైస్తవులు చేసిన నినాదాలు పట్టణంలో హోరెత్తించాయి అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్ వద్దకు క్రైస్తవులు చేరుకొని, వినతి పత్రాన్ని పోలీసు అధికారులకు అందజేశారు ఈ కార్యక్రమానికి క్రైస్తవ సంఘ నాయకులు నాయకత్వం వహించారు.

# రంజాన్ పర్వదినాన్ని ప్రశాంత వాతావరణంలో ఆనందోత్సవాలతో జరుపుకోవాలి

మండలంలోని ముస్లిం లకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఎస్సై నాగరాజు.

రంజాన్ నమాజుల సందర్భంగా ఈద్గాల వద్ద ,దర్గాలు, మసీదుల వద్ద, గట్టి బందోబస్తు ఏర్పాటు.

ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు అవకాశం ఇవ్వకుండా ఉద్దేశపూర్వకంగా గొడవలు సృష్టించేందుకు ప్రయత్నించే వారిపై వారిపై కఠిన చర్యలు తప్పవు.

కొమరోలు ఎస్సై జక్కుల నాగరాజు హెచ్చరిక.




**కొమరోలు పెన్ పవర్ మార్చి 30**

కొమరోలు మండలంలోని ముస్లింలు రంజాన్ పర్వదినాన్ని, ప్రత్యేక నమాజులను ప్రశాంత వాతావరణంలో ఆనందోత్సవాలతో కుటుంబ సభ్యులతో కలిసి ఘనంగా జరుపుకోవాలని కొమరోలు ఎస్సై జక్కుల నాగరాజు కోరారు. రంజాన్ పర్వదిన సందర్భంగా మండలంలోని ముస్లింలకు ఆయన ఈద్ ముబారక్ తెలియజేశారు. రంజాన్ పర్వదిన సందర్భంగా మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు వీలుగా ముందస్తుగా ఈద్గాలు ,మసీదులు, దర్గాల వద్ద పోలీసు సిబ్బందితో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశామని, తాను పర్యవేక్షిస్తూ ఉంటానని తెలిపారు. రంజాన్ పర్వదిన సందర్భంగా ఎవరైనా ఉద్దేశపూర్వకంగా అవాంఛనీయ సంఘటనలను గొడవలను సృష్టించే ప్రయత్నం చేస్తే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటానని ఆయన హెచ్చరించారు. మండలంలోని ముస్లింలందరూ ఆయా గ్రామాలలో రంజాన్ పర్వదినాన్ని కుటుంబ సభ్యులతో బంధుమిత్రులతో భక్తిశ్రద్ధలతో ఆనందోత్సవాలతో ఘనంగా జరుపుకోవాలని ఆయన కోరారు.

# ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు

*- జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్*



**క్రైం రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ మార్చి 30**

రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదర, సోదరీమణులకు ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్ శుభాకాంక్షలు తెలియ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎంతో పవిత్రమైన రంజాన్ మాసం అంతా నియమనిష్ఠలతో, కఠోరమైన ఉపవాసాలతో, దైవ ప్రార్థనలతో గడిపి, పేద వారికి సాయం చేస్తూ భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారన్నారు. త్యాగం, సేవానిరతి, పవిత్రతలకు ప్రతీకైన రంజాన్ పర్వదినం ఘనంగా జరుపుకోవాలని సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. దైవ చింతన, భక్తి శ్రద్ధలతో కఠిన ఉపవాస దీక్షలు ఆచరిస్తూ ముస్లిం సోదరులు తమ ఇష్టదైవాన్ని కొలవడం ఆదర్శప్రాయమన్నారు. అల్లాహ్ కృపా కటాక్షాలతో ఈ రంజాన్ పర్వదినం ప్రతి ఒక్కరి జీవితాలలో కొత్త వెలుగులు నింపాలని జిల్లా ఎస్పీ కోరారు. రంజాన్ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేయడానికి భారీ సంఖ్యలో ముస్లిం సోదరులు ఈద్గా, మసీదులకు రానున్న నేపథ్యంలో పోలీస్ సిబ్బంది అందరూ అప్రమత్తంగా ఉంటూ బందోబస్తు విధులు నిర్వహించాలని, వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా ట్రాఫిక్ క్రమబద్ధీకరణ చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులను ఆదేశించారు.

# శ్రీ నారాయణ స్వామి ఆలయంలో పంచాంగ శ్రవణం




**చంద్రశేఖరపురం పెన్ పవర్ మార్చి 30**

చంద్రశేఖరపురం మండలం మిట్టపాలెం గ్రామంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ నారాయణ స్వామి దేవస్థానంలో నూతన సంవత్సర ఉగాది వేడుకలలో భాగముగా శ్రీ నారాయణ స్వామి దేవస్థానం వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చిన్న ఆదినారాయణ, శ్రీ నారాయణస్వామి దేవస్థాన కార్యనిర్వాహణాధికారి గిరిరాజు నరసింహ బాబు ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణానికి ప్రాముఖ్యత గురించి వేద పండితులు పి. సుబ్రహ్మణ్య శాస్త్రి, మంకాల ప్రసాదు శర్మ భక్తులకు పంచాంగ శ్రవణం విషయాలను చదివి వినిపించారు. వేద పండితులు మాట్లాడుతూ తెలుగువారి తొలి పండుగ ఉగాది అని, ఉగాది రోజున ఉగాది పచ్చడిని స్వీకరించడం ఎంత ముఖ్యమో పంచాంగ శ్రవణము కూడా అంతే ముఖ్యమని పెద్దలు తెలిపారని అన్నారు. శ్రవణమంటే కాలపురుషుడు అయినా శ్రీ మహావిష్ణువుని పూజించడమేనని అన్నారు. ఉగాది రోజున రైతులు ఉగాది శ్రవణము నిర్వహించి ఈ సంవత్సరము ఏ పంటకు అనుకూలము అని తెలుసుకునేవారని అన్నారు మనము ఏదైనా శుభకార్యాలు పెళ్లిళ్లు పేరంటాలు పండుగలు జాతరలో ఇలా ముఖ్యమైన పనులు పెట్టుకునే వారికి పంచాంగానికి ఎంతో ప్రాముఖ్యత ఉన్నదని అన్నారు ఈ సంవత్సరము అనుకూలము ప్రతికూలము విషయాలను భక్తులకు వివరించారు ఈ సందర్భంగా భక్తులందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలిపారు అనంతరం వేద పండితులను శ్రీ నారాయణస్వామి దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చిన్న ఆదినారాయణ మరియు ఆలయ సిబ్బంది శాలువాతో సన్మానించి స్వామివారి జీవిత చరిత్ర పుస్తకమును అందజేశారు ఈ కార్యక్రమంలో కొమ్మినేని వెంకట్రావు, బైసాని మధుసూదన్, కోవిలంపాడు మాజీ సర్పంచ్ నన్నసాని యయాద్రి, ఆలయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

# ముగిసిన రంజాన్ ఉపవాస దీక్షలు, తరావీహ్ నమాజులు

ఈనెల 1వ తేదీ నుంచి ప్రారంభమైన రంజాన్ మాసం .అదే రోజు నుంచి తరావీహ్ నమాజులు ప్రారంభం.

రెండవ తేదీ నుంచి ప్రారంభమైన ఉపవాస దీక్షలు - 30వ తేదీ ఆదివారం కనిపించిన నెలవంక.

ఆనందోత్సవాలను పంచుకుంటూ పరస్పరం ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలుపుకున్న ముస్లింలు.

నెల 31 వ తేదీ సోమవారం రంజాన్ పర్వదినాన్ని జరుపుకునేందుకు ఏర్పాటు చేసుకున్న ముస్లింలు.







**కొమరోలు పెన్ పవర్ మార్చి 30.**

రంజాన్ మాసంలో ముస్లిం చేపట్టిన ఉపవాస దీక్షలు, తరావీహ్ నమాజులు ఆదివారంతో ముగిశాయి. ఈనెల 1వ తేదీ రంజాన్ నెల ప్రారంభమైంది .ఆ రోజున నెలవంకను చూసిన ముస్లిం సోదర సోదరీమణులు ఆ రోజు నుంచి తరావీహ్ నమాజులు ప్రారంభించారు. మరుసటి రోజు రెండవ తేదీ నుంచి ఉపవాస దీక్షలు ప్రారంభించారు .మార్చి మాసంలో ఏప్రిల్, మే నెలలను తలపిస్తూ ఎండలు కాసాయి. అధిక ఉష్ణోగ్రత, వడగాడుపులను భరిస్తూ పెద్దలు, చిన్నారులు ,మహిళలు ఉపవాసా దీక్షలు కొనసాగించారు. కాగా ఈనెల 29వ తేదీ సౌదీలో నెలవంక కనిపించగా ,30వ తేదీన అక్కడ రంజాన్ పర్వదినాన్ని నిర్వహించుకున్నారు. భారతదేశంలో 30వ తేదీ నెలవంక కనిపించడంతో 31వ తేదీ రంజాన్ పర్వదినాన్ని నిర్వహించుకోవలసిందిగా మత పెద్దలు ప్రకటించారు .దీనితో ముస్లింలు రంజాన్ పర్వదిన వేడుకలను ఘనంగా ,భక్తిశ్రద్ధలతో, ఆనంద ఉత్సవాలతో జరుపుకునేందుకు ఏర్పాటు చేసుకున్నారు .నూతన దుస్తులు కొనుగోలు చేయటం ,పండగ రోజుకు అవసరమైన వంట సామాగ్రిని సేకరించుకోవడం, గోరింటాకు పెట్టుకోవడానికి అవసరమైన వాటిని సేకరించడం తదితర కార్యక్రమాలన్నీ చకచకా జరిగిపోయాయి. సాధన రోజులలో జరిగే ఇషా నమాజులతోపాటు రంజాన్ మాసంలో రాత్రి 8:30 నుంచి 10 గంటల వరకు తరావీహ్ నమాజులు నిర్వహించారు. అయితే 30వ తేదీ నెలవంక చూడడంతో తరాబిక్ నమాజులు నిలిచిపోయాయి. చివరి రోజు ఉపవాస దీక్ష పరులతో మసీదులు నిండి కలకలలాడాయి .ఉపవాస దీక్షలు విరమించిన అనంతరం పరస్పరం ముందస్తు ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. అనంతరం జరిగిన మగరీబ్ నమాజులో అల్లా తో దువా చేస్తూ తమ కరుణాకటాక్షాలతో ఈ సంవత్సరం 30 రోజులపాటు ఉపవాస దీక్షలు పూర్తి చేయగలిగామని ,అలాగే 30 రోజులపాటు తరావీహ్ నమాజులను కూడా పూర్తి చేయగలిగామని అంటూ అల్లాకు కృతజ్ఞతలు తెలిపారు .అలాగే వచ్చే ఏడాది కూడా రంజాన్ మాసంలో 30 రోజులపాటు ఉపవాస అధ్యక్షులు ఉండే విధంగా తరాబిక్ నమాజులు చదివే విధంగా ఆశీర్వదించాలని అల్లాతో దువా చేశారు.

# కనిపించిన నెలవంక..

# నేడే రంజాన్

ప్రత్యేక ప్రార్థనలకు ముస్తాబైన ఈద్గా ప్రాంతం.



**పెన్ పవర్, కంభం మార్చి 30 :**

ముస్లింలు ఎంతో పవిత్రంగా భావించే రంజాన్ పండుగ సోమవారం జరగనుంది. ఆదివారం సాయంత్రం ఆకాశంలో నెలవంక కనిపించింది. రంజాన్ పండుగ జరుపుకునేందుకు మసీదులలో ప్రకటించారు. ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేయనున్నారు. రంజాన్ నెల ఆరంభం నుంచి 30 రోజులు పాటు కఠిన ఉపవాస దీక్షలు ఆచరించారు . కంభం పట్టణంలో 13 కు పైగా మసీదులు ఉన్నప్పటికీ అందరూ ఈద్గా వద్దకు వెళ్తారు గ్రామీణ ప్రాంతాల సైతం ఈద్గా వద్దకే వస్తారు. వేసవి కాలం కావడంతో ఉదయం 9 గంటలకు ప్రత్యేక ప్రార్థనలు ప్రారంభిస్తారు. గ్రామీణ ప్రాంతాలైన హజరత్ గూడెం చిన్న కంభం తురిమెళ్ళ గ్రామాలలో కూడా ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు. ఈ నెలలో ముస్లింలు జకాత్ రూపంలో పేదలకు తమ ధనములో రెండున్నర శాతం సొమ్మును దానం చేస్తారు. ముస్లింలు చేసే ప్రార్థన నమాజ్ మానసిక పరివర్తన తెస్తుంది. నిర్మల మనసుతో పాటు మానసిక శారీరక ప్రశాంతత నేర్పుతుంది .ఇందులో భాగంగా రాత్రి చేసే ఇషా నమాజ్ తర్వాత 30 రోజుల రంజాన్ మాసంలో ప్రత్యేక తరావీ నమాజ్ కూడా ఆచరించారు. ఈ మాసంలో సంపన్నులు పేద ముస్లిం వర్గాల వారికి దానధర్మాలు పేదలను ఆదుకోవడం జరిగింది. ప్రార్థనల అనంతరం ప్రతి ఒక్కరికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేస్తారు.

# ముస్లీం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన దారపనేని

**పామూరు, పెన్ పవర్, మార్చి30.**

కనిగిరి నియోజకవర్గం లోని ముస్లీం సోదరులకు, టిడిపి లోని ముస్లీం సోదరులకు, సోదరీమణులకు కనిగిరి మాజీ ఏఎంసి చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ ఈద్ అల్ ఫితర్ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు .రంజాన్ పండుగ ముస్లీం సోదరులకు అత్యంత పవిత్రమైన పండుగని, ఈ నెలలో ముస్లిం సోదరులు సూర్యోదయం నుండి సూర్యాస్తమయం వరకు కఠోర దీక్షతో ఆహారం, పానీయాలు తీసుకోకుండా దైవచింతన చేస్తూ మహమ్మద్ ప్రవక్త కృపకు పాత్రులు అవుతారని, ముస్లింలు అత్యంత పవిత్రమైనదిగా భావిస్తున్న దివ్య ఖురాన్ పవిత్ర గ్రంథం ఈ నెల లో ఆవిర్భవించిందని ముస్లిం ప్రవక్తలు చెబుతుంటారని, ముస్లిం సోదరుల పవిత్ర ఉపవాసాలు ముగింపు రోజున ఈద్ అల్ ఫితర్ జరుపుకుంటారని, ఈద్గా లో నిష్టతో చేసే నమాజుతో పుణ్యవంతులవుతారని దారపనేని పేర్కొన్నారు.



# ఆనందోత్సవాలతో ముగిసిన విశ్వవసునామ ఉగాది పర్వదిన వేడుకలు

ఆలయాలలో ప్రత్యేక పూజలు పూజలు చేసిన హిందువులు –ఉగాది పచ్చడి తయారు చేసి పంచిపెట్టిన మహిళలు

పంచాంగ శ్రవణం చేసిన వేద పండితులు –కొన్ని గ్రామాలలో వసంతం చదువుకుంటూ ఆనందోత్సవాలను పంచుకున్న యువతి యువకులు.

విశ్వా వసునామా సంవత్సరంలో అందరూ సుఖసంతోషాలతో ఉండాలని అందులో మనం ఉండాలంటూ ప్రత్యేక ప్రార్థనలు.

హిందువులకు ఉగాది పర్వదిన శుభాకాంక్షలు తెలియజేసిన హిందూవేతరులు – ఏరువాక సాగించిన గ్రామీణ రైతులు





**కొమరోలు పెన్ పవర్ మార్చి 30**

కొమరోలు మండలంలో తెలుగు సంవత్సరాది విశ్వవస్తునామ సంవత్సర ఉగాది పర్వదిన వేడుకలను శనివారం అత్యంత భక్తిశ్రద్ధలు ఆనందోత్సవాలతో ఘనంగా జరుపుకున్నారు. ఉగాది పర్వదిన సందర్భంగా శనివారం ఉదయం అభ్యంగన స్నానాలు చేసి ఇళ్లలో పూజా కార్యక్రమాలు నిర్వహించుకున్నారు. కొందరు ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు .మహిళలు షడ్రుచులు గల ఉగాది పచ్చడి తయారుచేసి కుటుంబ సభ్యులతో పాటు ఇరుగుపొరుగు వారికి కూడా పంచిపెట్టారు. ఉగాది పర్వ దిన సందర్భంగా సాయంత్రం వేద పండితులు పంచాంగ శ్రవణం నిర్వహించగా, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని తమ రాశి ఫలాలను అడిగి తెలుసుకున్నారు. అల్లినగరం తదితర గ్రామాలలో ఉగాది పర్వదిన సందర్భంగా శనివారం ఉదయం నుంచి వసంతం చల్లుకొని ఆనంద ఉత్సవాలు పంచుకున్నారు. గ్రామీణ ప్రాంతాలలో రైతులు తమ ఎద్దులను అందంగా అలంకరించి ఏరువాక నిర్వహించారు. విశ్వ వసునామా సంవత్సరంలో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో జీవించాలని, భగవంతుని ప్రార్థిస్తూ అందరూ సంతోషంగా ఉండాలి అందులో మనం ఉండాలి అంటూ ప్రార్థనలు చేశారు. ఉగాది పర్వదిన సందర్భంగా హిందువులకు హిందూవేతలు తెలుగు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు సంవత్సరాది ఉగాది పండుగను స్వగ్రామాలలో కుటుంబ సభ్యులతో బంధుమిత్రులతో ఘనంగా జరుపుకునేందుకు దూర ప్రాంతాలలోని ప్రజలు సొంత గ్రామాలకు చేరుకొని పండుగను ఘనంగా జరుపుకున్నారు. దీనితో గ్రామీణ ప్రాంతాలు కుటుంబ సభ్యులు బంధుమిత్రులతో కళకళలాడాయి.

## ఎంపీ మాగుంటకు ఎమ్మెల్యే ఇంటూరి పరామర్శ




**కందుకూరు పెన్ పవర్, మార్చి 30:**

ఇటీవల బైపాస్ సర్జరీ చేయించుకున్న ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసుల రెడ్డి ని ఒంగోలులోని వారి నివాసంలో కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు మర్యాదపూర్వ కంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీనివాసుల రెడ్డి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు.

## మాగుంటతో ఆకుపాటి భేటీ



**పామూరు, పెన్ పవర్ మార్చి30.**

సీనియర్ రాజకీయ నాయకులు ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డిని ఒంగోలులోని తన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించిన ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు టిడిపి యువ నాయకులు డాక్టర్ ఆకుపాటి వెంకటేష్. ఈ సందర్భంగా ఆకుపాటి మాట్లాడుతూ సమర్థవంతమైన నాయకత్వానికి, స్నేహానికి మాగుంట శ్రీనివాసులురెడ్డి తార్కాణం అని అన్నారు. ఆయనతో ఉన్న ప్రత్యేకమైన అనుబంధం కారణంగా ఉగాది పర్వదినాన ఆయనను కలిసి ఉగాది శుభాకాంక్షలు తెలపడం జరిగిందని ఆకుపాటి అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆకుపాటి మిత్రులు పాల్గొన్నారు.

## పట్టాభి రామాలయంలో శ్రీ రామ నవమి ఉత్సవాలు



**గిద్దలూరు పెన్ పవర్ మార్చి 30**

గిద్దలూరు పట్టణంలోని న్యూ బద్వేలు రోడ్డులో గల శ్రీ పట్టాభి రాములవారి ఆలయంలో ఆదివారం ఉగాగి మొదలుగా శ్రీ రామ నవమి వేడుకలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఉగాది పర్వదినాన సీతా రాముల లక్ష్మణ ములమూర్తులకు ప్రత్యేక అభిషేకాది కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతకుముందు ఆలయ అర్చకులు పంచాగ్నుల రామచంద్ర శాస్త్రి ఆధ్వర్యంలో ఆలయంలో పుణ్యాహవాచానం ధ్వజారోహన కార్యక్రమాలు వైభవంగా నిర్వహించి , భక్తులకు తీర్థ, ప్రసాద వితరణ చేశారు , భక్తులు పెద్దఎత్తున పాల్గొని గోవిందా నామ స్మరణ చేశారు. సాయంత్రం పంచాంగ శ్రవణం నిర్వహించారు. ఈ ఏడాది సూర్యుడు రాజాధిపత్యం వహిస్తున్నాడని విశ్వావస సంవత్సరంలో 2 తూముల వర్షం కురుస్తుందని, ఇందులో 9భాగాలు పర్వతాల పై 9 భాగాలు సముద్రాలపై 2 భాగాలు భూమి పై కురుస్తాయని తెలిపారు 16 వీసముల పంటకు 8 వీసముల పంట వస్తుందని , ఎర్రటి ఆలయాలు విశేషంగా రాణినిస్తాయని, జేష్ఠ శుద్ధ ద్వాదశికి తొలకరి వర్షాలు మొదలౌతాయన్నారు. రాష్ట్ర స్థితి గతులు బాగుంటాయని, కేంద్ర , రాష్ట్ర –సంబంధాలు మెరుగ్గాఉంటాయని పేర్కొన్నారు , జలాశయాల్లో నీరు సమృద్ధిగా ఉంటుందన్నారు. ఏప్రిల్ 1న శ్రీ రామ షడాక్షరి మాహా యజ్ఞం నిర్వహించనున్నారు.

## ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు

ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్



**కందుకూరు పెన్ పవర్, మార్చి 30**

రంజాన్ పర్వదినం సందర్భంగా ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు జిల్లాల ముస్లిం సోదరులకు కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ చైర్మన్, ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో రంజాన్ పండుగను జరుపుకోవాలని కోరారు. ప్రేమ, దయ, సహనం, సేవ, శాంతి అల్లా యొక్క ఆచరణ మార్గాలని, అల్లా చూపిన మార్గాన్ని ప్రతి ఒక్క ముస్లిం సోదరుడు అనుసరించాలని కోరారు. అల్లా ఆశీస్సులతో అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ ఆకాంక్షించారు. రంజాన్ సందర్భంగా భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షలు పూర్తిచేసుకుని ఈద్–ఉల్–ఫితర్ జరుపుకుంటున్న ముస్లిం లందరికీ ఆ అల్లా చల్లని దీవెనలు ఉండాలని, రంజాన్ పండుగను కుటుంబ సమేతంగా ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ ఆకాంక్షించారు.

## ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు

### గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల



**గిద్దలూరు పెన్ పవర్ మార్చి 30**

దాన గుణానికి, పరమత సహనానికి, భక్తి భావానికి రంజాన్ పండుగ ప్రతీక అని, ముస్లిం సోదర సోదరీమణులు ఆనందంగా పండుగ జరుపుకోవాలని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గిద్దలూరు నియోజకవర్గంలోని ముస్లిం సోదర సోదరీమణులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. మండు వేసవిలో చిన్న పెద్ద తేడా లేకుండా నెల రోజుల పాటు కఠోర ఉపవాస దీక్షలు ఆచరించిన ముస్లింలు సోమవారం దీక్షలు ముగించనున్న నేపథ్యంలో అందరికీ అల్లాహ్ ఆశీస్సులు ఉండాలని కోరుకున్నారు. ప్రతీ ముస్లిం సోదరుడు తాము సంపాదించిన నగదులో కొంత భాగాన్ని "రంజాన్ పండుగ"ను పురస్కరించుకొని పేదవారికి దానం చేయడం గొప్ప విషయమన్నారు. మనుషులంతా ఒక్కటేనని, సన్మార్గంలో నడవాలని, నీతి నిజాయితీగా బ్రతకాలని ఖురాన్ సూచిస్తుందని, కష్టాల్లో ఉన్న వారిని ఆదుకోవడం బాధ్యతగా భావించాలన్నారు. దేశ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ముస్లిం సోదరులు ప్రార్థనలు చేయాలని ఎమ్మెల్యే ముత్తుముల కోరారు.

## ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు

### షేక్ నాయబ్ రసూల్, రాజ్జాబ్ బాషా




**చంద్రశేఖరపురం పెన్ పవర్ మార్చి 30**

ముస్లిం సోదరులకు సోదరీమణులకు మరియు కుటుంబ సభ్యులకు కోవిలంపాడు గ్రామ పార్టీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు షేక్ నాయబ్ రసూల్, ఒంగోలు పార్లమెంట్ తెలుగు యువత అధికార ప్రతినిధి షేక్ రజ్జాబ్ బాషా పవిత్ర రంజాన్ పండుగ (ఈద్ ముబారక్) శుభాకాంక్షలు తెలిపారు. పవిత్ర రంజాన్ సందర్భంగా నెలరోజులపాటు నిష్టతో ఉపవాసాలు చేసిన ముస్లిం సోదరులు సోదరీమణులకు అల్లా ఆశీస్సులు ఉండాలని ఆకాక్షించారు. రంజాన్ మాసంలో ఫిత్రా, జాకత్ లు చేసి సాటి మానవుడి పేదరికం రూమాపేందుకు అల్లా మార్గంలో నడుచుకోవడం ఆదర్శనీయమని అన్నారు సరోజన సుఖశాంతుల కోసం ప్రార్థనలు చేయాలని వారు కోరారు క్రమశిక్షణ, దాతృత్వం ధార్మిక చింతల కలయికే రంజాన్ విశిష్టత అన్నారు రంజాన్ పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో ఆనందోత్సవాలతో అల్లాహు దీవెనలతో ప్రజలందరికీ సకల శుభాలు కలగాలని ముస్లిం సోదరులు, సోదరీమణులు కుటుంబ సభ్యులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

## ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు

### – జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి



**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు మార్చి 30**

రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదర, సోదరీమణులకు ప్రకాశం జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, దర్శి శాసన సభ్యులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఎంతో పవిత్రమైన రంజాన్ మాసం అంతా నియమనిష్ఠలతో, కఠోరమైన ఉపవాసాలతో, దైవ ప్రార్థనలతో గడపి, పేదలకు సాయం చేస్తూ భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారన్నారు. త్యాగం, సేవానిరతి, పవిత్రతలకు ప్రతీకైన రంజాన్ పర్వదినం ఘనంగా జరుపుకోవాలని సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని బూచేపల్లి ఆకాంక్షించారు. అల్లాహ్ కృపా కటాక్షాలతో ఈ రంజాన్ పర్వదినం ప్రతి ఒక్కరి జీవితాలలో కొత్త వెలుగులు నింపాలని ఆయన ఆకాంక్షించారు.

## ప్రముఖ పారిశ్రామికవేత్త కంది రవిశంకర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఆకుపాటి

**పామూరు, పెన్ పవర్, మార్చి30.**

ప్రముఖ పారిశ్రామికవేత్త రవిశంకర్ గ్రూప్ అధినేత, ప్రకాశం జిల్లా జనసేన పార్టీ నాయకులు కంది రవిశంకర్ పుట్టినరోజు సందర్భంగా ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు, టిడిపి యువ నాయకులు, డాక్టర్ ఆకుపాటి వెంకటేష్. ఈ సందర్భంగా ఆకుపాటి మాట్లాడుతూ కంది రవిశంకర్ పుట్టిన రోజు, ఉగాది పండుగ ఒకే రోజు రావడం కాకతాళీయం అయినా ఎనలేని సంతోషాన్ని కలిగించిందని అన్నారు. భవిష్యత్తులో ఇంకా ఉన్నతమైన స్థానంలో కంది రవి శంకర్ ను చూడాలని భగవంతుని కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆకుపాటి మిత్రులు పాల్గొన్నారు.




## ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు

నెల్లూరు పార్లమెంట్ టిడిపి ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్



**కందుకూరు పెన్ పవర్, మార్చి 30**

దాన గుణానికి, పరమత సహనానికి, భక్తి భావానికి రంజాన్ పండుగ ప్రతీక అని, ముస్లిం సోదర సోదరీమణులు ఆనందంగా పండుగ జరుపుకోవాలని నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు ఇంటూరి రాజేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కందుకూరు నియోజకవర్గం లోని ముస్లిం సోదర సోదరీమణులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. మండు వేసవిలో చిన్న పెద్ద తేడా లేకుండా నెల రోజులపాటు కఠోర ఉపవాస దీక్షలు ఆచరించిన ముస్లింలు సోమవారం దీక్షలు ముగించనున్న నేపథ్యంలో అందరికీ అల్లాహ్ ఆశీస్సులు ఉండాలని కోరుకున్నారు. ప్రతి ఏటా తాము సంపాదించిన డబ్బులో కొంత భాగాన్ని రంజాన్ పండుగను పురస్కరించుకొని పేదవారికి దానం చేయడం గొప్ప విషయమన్నారు. మనుషులంతా ఒక్కటేనని, సన్మార్గంలో నడవాలని, నీతి నిజాయితీగా బ్రతకాలని ఖురాన్ సూచిస్తుందన్నారు. కష్టాల్లో ఉన్న వారిని ఆదుకోవడం బాధ్యతగా భావించాలన్నారు. దేశ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ముస్లిం సోదరులు ప్రార్థనలు చేయాలని ఇంటూరి రాజేష్ కోరారు.

## రంజాన్ పండుగ శుభాకాంక్షలు

ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



**కందుకూరు పెన్ పవర్, మార్చి 30**

నియోజకవర్గం లోని ముస్లిం సోదర సోదరీమణులకు కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రేమ దయ సహనం ఆనందం సంతోషాల కలయిక రంజాన్ పండగని, ఈ సందర్భంగా భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షలు పూర్తిచేసుకుని ఈద్-ఉల్-ఫితర్ జరుపుకుంటున్న ముస్లింలందరికీ ఆ అల్లా చల్లని దీవెనలు ఉండాలని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆకాంక్షించారు.

## ఎమ్మెల్యేని కలసిన బాజపా శ్రేణులు



**కందుకూరు పెన్ పవర్, మార్చి 30**

విశ్వావసు నామ తెలుగు సంవత్సరాదిని పురస్కరించుకొని స్థానిక శాసనసభ్యులు కార్యాలయం లో శాసన సభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ను కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గం ప్రజలు పాడి పంటలతో సంతోషం గా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో నియోజకవర్గ సమన్వయకర్త గట్టమనేని హరిబాబు, జిల్లా ఉపాధ్యక్షులు పొందూరు వెంకటక్రిష్ణారెడ్డి జిల్లా యస్. టి. మోర్చా ఉపాధ్యక్షులు జగన్నాదం వైకుంఠం కందుకూరు గ్రామీణ వలెటివారిపాలెం మండల అధ్యక్షులు చల్లా వెంకటరాజా, కూచిపూడి డేవిడ్ కరుణాకర్, పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి చుండి మురళిధర్, ఉపాధ్యక్షులు అమల నాదుని మాల్యాద్రినాయుడు, సీనియర్ నాయకులు మువ్వల భూషయ్య, అడిదెల యల్లమందయ్య, మట్లే ఏడుకొండలు, అబ్రహం తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ పండుగ శుభాకాంక్షలు

ఎమ్మెల్సీ తూమాటి మాధవ రావు

**కందుకూరు పెన్ పవర్, మార్చి 30:**



రంజాన్ పర్వదినము సందర్భంగా ముస్లిం సోదర, సోదరీమణులకు ఉమ్మడి ప్రకాశం జిల్లా ఎమ్మెల్సీ తూమాటి మాధవ రావు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం విశిష్టత అని పవిత్ర దివ్య ఖురాన్ అవతరించిన రంజాన్ మాసంలో ముస్లింలు అందరూ నెలరోజుల పాటు నియమనిష్ఠలతో, కఠోర ఉపవాస దీక్షతో అల్లాహ్ ను ఆరాధించారని ఈ రంజాన్ పండుగ అందరు ముస్లిం కుటుంబాల్లో కొత్త వెలుగులు నింపాలని ఎమ్మెల్సీ తూమాటి మాధవ రావు ఆకాంక్షించారు.

# చలివేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే









**కందుకూరు పెన్ పవర్, మార్చి 30**

పట్టణంలో నూతనంగా ఏర్పడిన స్కందపురి సేవాసమితి, శ్రీ అయ్యప్ప స్వామి సేవా సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ బొమ్మ , డిపో సెంటర్ వద్ద ఏర్పాటుచేసిన చలివేంద్రాలను కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఆదివారం ఉదయం ప్రారంభించారు. ముందుగా చలివేంద్రాల ప్రారంభోత్సవానికి విచ్చేసిన శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు కి నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన స్కందపురి సేవా సమితి ఆధ్వర్యంలో వేసవికాలం దృష్ట్యా ప్రజలకు ఉపయోగపడే చలివేంద్రంను ఏర్పాటు చేయటం శుభపరిణామమని తెలిపారు.. ప్రజలకు ఉపయోగపడే మంచి కార్యక్రమాలను నిర్వహించాలని నిర్వాహకులకు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సూచించారు. శ్రీ అయ్యప్ప స్వామి సేవా సంఘం వారి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం చలివేంద్రాలను ఏర్పాటు చేయటం జరుగుతుందని, ఇలాంటి మరిన్ని సేవా కార్యక్రమాలతో ప్రజలకు సేవ చేయాలని సభ్యులకు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సూచించారు. ఇలాంటి స్వచ్ఛంద కార్యక్రమాలు చేసే సంస్థలకు తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఎమ్మెల్యే నిర్వాహకులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, బిజెపి నాయకులు ఘట్టమనేని హరిబాబు, కంద్రా మాల్యాద్రి, స్కందపురి సేవా సమితి సభ్యులు పువ్వాడి మౌనిక, అఖిల, నేహా, విగ్నేష్, వేణు సురేష్ నాగేశ్వరరావు కృష్ణ మహేంద్ర మల్లేష్, మనోహర్, రాము, మురళి అయ్యప్ప సేవ సంఘం సభ్యులు మురళి, వెంకటేశ్వర్లు, శ్రీను, ఉన్నం వీరాస్వామి, కాటా చెంచురామయ్య ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఆర్ఎస్ఎస్ రక్తంలోనే సేవా దృక్పథం ఉంది

**ఈ దేశంలోని ప్రతి ఒక్కరూ హిందువులే -దేశ ప్రగతికి, అభ్యున్నతికి ప్రతి ఒక్కరు సహకరించాలి**

**ఈ దేశంలో ఉంటూ పరదేశాలకు జై కొట్టడం సబబు కాదు**





**కందుకూరు పెన్ పవర్, మార్చి 30:**



ఉగాది పర్వదినం నేపథ్యంలో ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం కందుకూరు శ్రీ అంకమ్మ తల్లి దేవాలయం ప్రాంగణము నుండి వందలాదిమంది స్వయంసేవకుల ర్యాలీ (రూట్ మార్చ్) పురవీధుల్లో శోభాయ మానంగా నిర్వహించారు. ఆద్యంతం ఆర్ఎస్ఎస్ కార్యకర్తలపై పూలవర్షం కురిపిస్తూ, ప్రజలు సంఘీభావం తెలియచేశారు. అనంతరం కందుకూరు అంకమ్మ తల్లి దేవాలయ ప్రాంగణంలో జరిగిన ఆర్ఎస్ఎస్ ఉగాది పర్వదిన ఉత్సవ కార్యక్రమంలో కందుకూరు ఖండ సంఘ చాలక్ డాక్టర్ తన్నీరు మల్లికార్జున ప్రసంగం సభికులను ఉర్రూతలూగించింది. స్వయం సేవకుల రక్తంలోనే సేవా దృక్పథం ఉందని, మాతృభూమి కోసం, మాతృభూమిని తిరుగులేని అజేయ శక్తిగా నిలపడానికి ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు ప్రతి ఒక్కరూ నిరంతరాయంగా పనిచేస్తూ ఉంటారని డాక్టర్ తన్నీరు మల్లికార్జున తెలిపారు. హిందుత్వం అనేది జీవన విధానం అని, ఈ దేశంలో నివసించే ప్రతి ఒక్కరూ ఈ దేశాన్ని ప్రేమించాలని, డాక్టర్ తన్నీరు మల్లికార్జున చెప్పారు. ప్రసంగం మధ్యలో ఆయన జై భవాని.. జై వీర శివాజీ... మాతరం- మాతరం- వందేమాతరం, అనే నినాదాలు చేసి, సభికులలో ఉత్సాహాన్ని నింపారు. ఈ దేశాన్ని ప్రేమించని వారికి ఈ దేశంలో జీవించే హక్కు లేదని ఆయన ఈ సందర్భంగా నొక్కి వక్కాణించారు. ఈ దేశంలో ఉండి దేశద్రోహులుగా మారడం సమంజసం కాదన్నారు. దేశ ప్రగతికి అందరూ పాటుపడాలని భరతమాత అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని డాక్టర్ మల్లికార్జున సూచించారు ఈరోజు ఆర్ఎస్ఎస్ వ్యవస్థాపకులు డాక్టర్ హెడ్గేవార్ జన్మదిన%ళి% సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆయన చెప్పారు. స్వతంత్ర పోరాటంలో ఎందరో తమ ప్రాణాలను ఫణంగా పెట్టి దేశమాత దాస్యశృంఖలాలను ఛేదించడానికి ప్రయత్నించారన్నారు. డాక్టర్ హెగ్డే వార్ కలకత్తాలో ఎంబిబిఎస్. పూర్తి చేసి స్వాతంత్రం కోసం పోరాటాలు చేసి, ఆర్ఎస్ఎస్ వ్యవస్థాపకునిగా నిలిచి, సుశిక్షితులైన ఆర్ఎస్ఎస్ కార్యకర్తలను ఈ దేశానికి అందించిన మహానుభావుడ న్నారు. నాటి పాలకుల తప్పిదాలు వల్ల భారతదేశం దౌర్జన్యాలకు, హింసకు, దోపిడీకి ,దురాక్రమణలకు, అన్యాయాలకు, అక్రమాలకు గురైందన్నారు. మన అఖండ భారతదేశం ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్ ,పాకిస్తాన్లుగా విడిపోవడానికి కారణం ఆనాటి కుహనా రాజకీయ శక్తులేనని డాక్టర్ మల్లికార్జున దుయ్యబట్టారు. 1947.లో దేశ విభజన కారణంగా జరిగిన హింస వర్ణించన లవి కానిదన్నారు. దేశ విభజన సందర్భంలో కలకత్తాలో జరిగిన మారణ హోమాన్ని ఆయన గుర్తు చేశారు. ఇటీవల గులా%ళి% నబీ ఆజాద్ కూడా తమ పూర్వీకులు హిందువులేనని చెప్పుకొ వచ్చారన్నారు. ఈ దేశంలోని ప్రతి ఒక్కరూ హిందువులేనని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. హిందుత్వం అనేది జీవన విధానం అని, ఈ దేశంలో నివసించాలంటే ఈ దేశాన్ని ప్రేమించాలని, డాక్టర్ తన్నీరు మల్లికార్జున వివరించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డాక్టర్ కంచర్ల రామయ్య, సేవా జాగరణ మంచ్ బాధ్యులు పోలయ్య తోపాటు.. అసంఖ్యాకంగా ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు.. సానుభూతిపరులు., ప్రజలు పాల్గొన్నారు.

# టిడిపి కార్యాలయంలో పంచాంగ శ్రవణం





**కందుకూరు పెన్ పవర్, మార్చి 30:**

శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పండగ పర్వదినం సందర్భంగా ఆదివారం ఉదయం కందుకూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పంచాంగ శ్రవణం నిర్వహించారు. కార్యక్రమంలో శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ విశ్వావసు నామ సంవత్సరంలో నియోజకవర్గం వ్యాప్తంగా సకల సౌభాగ్యాలు, ప్రతీ ఒక్క కుటుంబంలో ధనం సమృద్ధి.. మనసున్న నాయకుని పాలనలో ప్రజలు సుభిక్షంగా ఉండునని పండితులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నె రోశయ్య, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం పార్టీ నాయకులు కంద్రా మాల్యాద్రి చిలకపాటి మధుబాబు, చదలవాడ కొండయ్య, షేక్ రఫీ, బెజవాడ ప్రసాద్, వడ్డెళ్ళ రవిచంద్ర, యడ్లపల్లి సుబ్బారావు, ఘట్టమనేని సుబ్బారావు, మోదడుగు వెంకటేశ్వర్లు, ముచ్చు వేణు, షేక్ సలాం, సవిడిబోయిన వెంకటకృష్ణ, పులి నాగరాజు, ముచ్చు లక్ష్మీరాజ్యం, కల్లూరి శైలజ, శ్రీలక్ష్మి, అశ్విని, కంసాని మయూరి పార్టీ నాయకులు కార్యకర్తలు వార్డు అధ్యక్షులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు

బుర్రా మధుసూదన్ యాదవ్




**కందుకూరు పెన్ పవర్, మార్చి 30**

పవిత్ర రంజాన్ పర్వదినం పురస్కరించుకుని ఆత్మీయ ముస్లిం సోదరి, సోదరులకు మాజీ శాసనసభ్యులు కందుకూరు వైకాపా ఇన్చార్జ్ బుర్రా మధుసూదన్ యాదవ్ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ మాసంలో నిష్టతో పట్టుదలతో ఉపవాస దీక్షలో పాల్గొన్న ముస్లిం మిత్రులందరికీ అభినందనలు తెలియజేశారు. అల్లా దయ కృప కరుణ సర్వమానవాళిపై సమంగా ప్రసరించాలని ప్రవక్తలు చూపిన మార్గంలో సుఖ సంతోషాలతోటి, తోటి వారి పట్ల ప్రేమతోటి మెలగాలని కోరుకుంటూ రంజాన్ శుభాకాంక్షలు మాజీ శాసనసభ్యులు కందుకూరు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ తెలిపారు. ముస్లిం మిత్రుల పట్ల దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి కుటుంబానికి అవి వాజ్యమైన ప్రేమ ఉందని ముస్లిం సంక్షేమానికి జగనన్న పాటుపడ్డాడని ఈ సందర్భంగా గుర్తు చేస్తూ ముస్లిం సోదరులందరూ రంజాన్ పర్వదినాన్ని పండగ వాతావరణంలో సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## త్యాగానికి ప్రతీక రంజాన్

రంజాన్ శుభాకాంక్షలు

మాజీ మంత్రి మానుగుంట మహీధర్ రెడ్డి



**కందుకూరు పెన్ పవర్, మార్చి 30**

పవిత్రతకు త్యాగానికి, మత సామరస్యానికి రంజాన్ ప్రతీకగా నిలుస్తుందని మాజీ మంత్రి మానుగుంట మహీధర్ రెడ్డి అన్నారు. రంజాన్ పండుగ నేపథ్యంలో ముస్లిం సోదరులకు మహీధర్ రెడ్డి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లాహ్ దీవెనలతో ప్రజలకు సకల శుభాలు కలగాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. రంజాన్ పండుగ సందర్భంగా దీక్షలు, ఉపవాసాలు, దైవారాధన, దానధర్మాలు, చెడును త్యజించడం, సాటి మానవులకు సేవ, వంటి సత్కార్యాల ద్వారా అల్లాహ్ స్మరణలో తరించే ఈ రంజాన్, ప్రజలకు సుఖసంతోషాలు కలిగించాలి అని అన్నారు. మానవాళికి హితాన్ని బోధించే రంజాన్ పండుగ సామరస్యానికి, సుహృద్భావానికి, సర్వమానవ సమత్వానికి, కరుణకు, దాతృత్వానికి ప్రతీక అని అన్నారు. పవిత్ర దివ్య ఖురాన్ అవతరించిన ఈ మాసంలో కఠిన ఉపవాస దీక్షలకు రంజాన్ ఒక ముగింపు వేడుక అని అన్నారు. అల్లాహ్ దీవెనలతో ప్రజలకు సకల శుభాలు కలగాలని కోరుకుంటున్నా అని మహీధర్ రెడ్డి అన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు

**షేక్ నాయబ్ రసూల్ (బడే) ఆర్. కె. వలి**





చంద్రశేఖరపురం మండలంలోని ముస్లిం సోదరులకు సోదరీమణులకు మరియు కుటుంబ సభ్యులకు చంద్రశేఖరపురం మండలం టిడిపి నాయకులు షేక్ నాయబ్ రసూల్ (బడే) మహారాష్ట్ర (చంద్రాపూర్) ఆర్. కె.వలి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అమరావతి గ్రౌండ్లో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేయడం ముస్లిం సోదరులందరికీ తరపున వారికి ప్రత్యేకించి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.పవిత్ర రంజాన్ మాసంలో నెల రోజులు పాటు భక్తి శ్రద్దలతో కఠోర ఉపవాసాలు ఉండడం,మహమ్మద్ ప్రవక్త చూపిన మార్గం ఆధ్యాత్మికత ,మత సామరస్యం ,సోదరభావం ,దాన గుణం కలిగి పవిత్ర రంజాన్ పండుగను ఆనందోత్సవాలతో జరుపుకోవాలని అల్లా దీవెనలు ప్రతి ఒక్కరికి ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

# ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు

**– మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి**



**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ మార్చి 30**

ముస్లిం సోదరులకు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి ఈద్–ఉల్–ఫితర్(రంజాన్) డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పవిత్రతకు, త్యాగానికి, మత సామరస్యానికి రంజాన్ ప్రతీక. ఉపవాస దీక్షల ద్వారా పరిఢవిల్లిన క్రమశిక్షణ, సహోదరత్వం, దాతృత్వం, దైవభక్తి, ఆధ్యాత్మిక చింతనల కలయిక పవిత్ర రంజాన్ మాసం అని పేర్కొన్నారు. ముస్లిం మైనారిటీల అభివృద్ధి, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రంజాన్ పర్వదిన వేడుకలను కుటుంబ సభ్యులు, బంధు మిత్రులందరితో సంతోషంగా జరుపుకోవాలని కోరారు.ఆ అల్లా ఆశీర్వాదం ఈ రాష్ట్ర ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

# ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు.

**యారవ శ్రీనివాసులు తెలుగుదేశం పార్టీ నాయకులు.**

**పాමూరు, పెన్ పవర్, మార్చి30.**



రంజాన్ పర్వదినము సందర్భంగా ముస్లిం సోదర, సోదరీమణులకు తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీనివాసులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం విశిష్టత అని పవిత్ర దివ్య ఖురాన్ అవతరించిన రంజాన్ మాసంలో ముస్లింలు అందరూ నెలరోజుల పాటు నియమనిష్ఠలతో, కఠోర ఉపవాస దీక్షతో అల్లాను ఆరాధించారని ఈ రంజాన్ పండుగ అందరు ముస్లిం కుటుంబాల్లో కొత్త వెలుగులు నింపాలని యారావ శ్రీనివాసులు ఆకాంక్షించారు.

# జనసేన నేత కంది రవి శంకర్‌కి శుభాకాంక్షల వెల్లువ





**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు మార్చి 30**

రవి శంకర్ గ్రూప్ అధినేత, ప్రకాశం జిల్లా జనసేన పార్టీ నాయకులు కంది రవిశంకర్ పుట్టినరోజు సందర్భంగా ఆదివారం ఒంగోలు లోని మరాఠీ పాలెం నందు ఓల్డ్ బందర్ రోడ్డులో గల ఆయన నివాసం వద్ద ఒంగోలు నియోజకవర్గ జనసేన పార్టీ ఆధ్వర్యంలో 50కేజీ ల భారీ కేక్ కట్ చేయించి, పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు చిట్టెం ప్రసాద్, చనపతి రాంబాబు, చిట్టెం ప్రసాద్, చనపతి రాంబాబు, కళ్యాణ్ ముత్యాల, బొందిల శ్రీదేవి, పిల్లి రాజేష్,ఒంగోలు పల్ల ప్రమీల, గోవింద్ కోమలి,మనోజ్ రాయల్, ఆకుపాటి ఉష,ఉంగరాల వాసు, తన్నీరు ఉష, సుంకర కళ్యాణి, షేక్ ముంతాజ్, వాసుకి నాయుడు, నరసింహారావు, సుధీర్, సతీష్ దండే, కాసాని వాసు, తిరుమలశెట్టి వెంకట్రావు, సుధాకర్ పసుపులేటి, మహేష్ జగతపి, తాళ్లూరి సాయి కుమార్, అవినాష్ నాయుడు పర్చూరి, ఆర్కే నాయుడు, వీర మహిళలు పాల్గొన్నారు.

# గోనెపల్లి గ్రామస్తుల సహకారంతో మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు

## ప్రయాణికులు రైతుల సౌకర్యార్థం మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు.

కొమరోలు పెన్ పవర్ మార్చి 30

కొమరోలు మండలం గోనెపల్లె గ్రామస్తులు ఉగాది పర్వదిన సందర్భంగా కడప అమరావతి ప్రధాన రహదారి లో మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ప్రయాణికులకు. రైతులకు అందుబాటులో ఉండే విధంగా వారు చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు .సదరు చలివేంద్రాన్ని గోనేపల్లి కు చెందిన కస్సెట్టి హుస్సేన్ అయ్య, గోనే రంగనాయకులు, రమణయ్య, తదితరులు ప్రారంభించారు .బాట పోలేరమ్మ ఆలయం సమీపంలో మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడంతో ప్రధాన రహదారిపై వెళ్లే వాహనదారులు మజ్జిగ తాగి సేద తీర్చుకున్నారు, అలాగే పొలాలకు రాకపోకలు సాగించిన పలువురు రైతులు కూడా చలివేంద్రం వద్దకు వచ్చి మజ్జిగ తాగి సంతోషం వ్యక్తం చేశారు .ఆ కార్యక్రమంలో గోనెపల్లి కు చెందిన సురేష్ రమణయ్య రాజశేఖర్ మహేష్ రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.



# వసంత నవరాత్రులకు శ్రీకారం




**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు మార్చి 30**

నగరంలోని సీతారామపురం మామిడిపాలెం కొండ మీద ఉన్నటువంటి శ్రీ సీతారామస్వామి వారి దేవస్థానము నందు శ్రీరామనవమి పండుగ వసంత నవరాత్రుల ఉత్సవములు ఉగాది పర్వదినం నుండి శ్రీరామనవమి వరకు రెండు కిలోమీటర్ల విద్యుత్ దీపాలంకరణతో అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. తొలిరోజు కార్యక్రమంగా ఉగాది పంచాంగ శ్రవణం డాక్టర్ రామచంద్రుని రమేష్ కృష్ణ చే పంచాంగ శ్రవణము, సుందరకాండ పారాయణము జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి శ్రీ సీతారామస్వామి దేవాలయ సేవా సమితి ప్రధాన కార్యదర్శి మద్దులూరి శ్రీనివాసులు, అధ్యక్షులు మొగిలి ఆనందరావు, ఉపాధ్యక్షులు సంత వేలూరు కోటేశ్వరరావు, దన్నారపు మస్తాన్ రావు, గుర్రం వెంకటరావు, కార్యవర్గ అధ్యక్షులు ముసునూరి కోటేశ్వరరావు, తోట రవి నాయుడు, ఏనుగుల సురేష్ బాబు, పల్లెబోయిన మధు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు

## మత సామరస్యానికి ప్రతీక రంజాన్ మాసం అర్బన్ సీఐ సురేష్

**గిద్దలూరు పెన్ పవర్ మార్చి 30**

ముస్లిం సోదరులు అందరికీ పవిత్ర రంజాన్ పండగ శుభాకాంక్షలు. ముస్లిం సోదరులు అత్యంత పవిత్రంగా జరుపుకునే రంజాన్ పండుగ సైతం మానవాళికి మంచిని బోధిస్తుందని అర్బన్ సీఐ కె సురేష్ తెలిపారు. ముస్లిం సోదరులు రంజాన్ మాసం అంతా భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారని, దానధర్మాలకు, దైవచింతనకు ప్రతీక అని, పేర్కొన్నారు ఈ మాసంలో ఉపవాస దీక్షలు, ప్రార్థనలు చేయడం ద్వారా మనలోని చెడు ఆలోచనలను, అలవాట్లను విడిచిపెట్టి మంచి మార్గంలో నడవడానికి దోహదం చేస్తుందన్నారు. ప్రజలు రంజాన్ పండుగను ప్రశాంత వాతావరణంలో కలిసి మెలిసి ఆనందోత్సవాల మధ్య నిర్వహించుకోవాలని సూచించారు. రంజాన్ పండుగ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరిగిన తక్షణమే పోలీస్ సిబ్బందికి తెలియజేయాలని సూచించారు. పవిత్రమైన రంజాన్ పండుగను కుటుంబ సభ్యులతో ఆనందంగా జరుపుకోవాలని మరొకసారి అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.



# కొమరోలు మండల ప్రజలకు ఉగాది, రంజాన్ శుభాకాంకలు తెలిపిన టిడిపి నాయకులు సంజీవరెడ్డి




**ప్రజలందరూ విశ్వ వసు నామ సంవత్సరంలో సుఖసంతోషాలు ఆనందోత్సవాలతో జీవించాలని ఆకాంక్ష.**

**కొమరోలు మండల సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు ముత్తుముల సంజీవరెడ్డి.**

**కొమరోలు పెన్ పవర్ మార్చి 30**

కొమరోలు మండలంలోని ప్రజలందరూ విశ్వవసునామ సంవత్సరంలో ఆనఆనందోత్సవాలతో, సుఖసంతోషాలతో ,పాడిపంటలతో జీవించాలని కొమరోలు మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపిటిసి సభ్యులు ముత్తుముల సంజీవరెడ్డి ఆకాంక్షిస్తూ హిందువులందరికీ విశ్వ వసునామ సంవత్సర ఉగాది పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే సోమవారం ముస్లింలు రంజాన్ పర్వదినాన్ని ఆనందోత్సవాలతో భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ,వారి కుటుంబాలలో ఆనందోత్సవాలు వెల్లివిరియాలని ఆయన ఆకాంక్షించారు. ఆ సందర్భంగా ముస్లింలందరికీ రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు . ఆదివారం తెలుగు సంవత్సరాది పర్వదినం రావటం, సోమవారం రంజాన్ పర్వదినం రావడం హిందూ ముస్లింల ఐక్యతకు, మతసామరస్యానికి నిదర్శనమని సంజీవరెడ్డి పేర్కొన్నారు.

# రంజాన్ శుభాకాంక్షలు – మాగుంట




**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ మార్చి 30**

పవిత్ర రంజాన్ మాసంలో ముస్లింలు చేసే కఠోర ఉపవాస దీక్షలు, నమాజులతో శరీరాన్ని శుష్కింపచేయడం వలన అరిషడ్వర్గాలు నశించి ప్రశాంతత, ఆధ్యాత్మికత, మత సామరస్యం, సోదరభావం, దానగుణం, సహనం, మరియు సత్య ప్రవర్తన పెంపొందుతాయని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసుల రెడ్డి పేర్కొన్నారు. ఈ మాసంలో స్వచ్ఛమైన మనస్సుతో అల్లా దయ, కరుణకు ప్రార్థనలు చేయడం, చేసిన పాపాలకు క్షామాపణ కోరడం, నరకం నుండి విముక్తి పొందుటకు అల్లాను ప్రార్ధించడం వలన అల్లా విముక్తి కల్పిస్తారని అన్నారు. కావున, జిల్లాలోని ముస్లింలు ముఖ్యంగా పేదలకు దానాలు, ఉపవాస దీక్షలు, నమాజులతో రంజాన్ పండుగను ఆనందంగా జరుపుకోవాలని కోరుచూ.. ముస్లిం సోదరులకు, ప్రజలకు ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసుల రెడ్డి,టి.డి.పి. యువ నాయకులు మాగుంట రాఘవరెడ్డి సంయుక్త ప్రకటన లో రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

# పామూరు పట్టణ ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఆకుపాటి



**పామూర, పెన్ పవర్, మార్చి30.**

మండల ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు డాక్టర్ ఆకుపాటి వెంకటేష్. ఈ సందర్భంగా ఆకుపాటి మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు నెల రోజులపాటు కఠోర దీక్ష లు చేసి అల్లాను ప్రార్థించి అల్లా అనుగ్రహం పొందుతారని అన్నారు. మతసామరస్యానికి, స్నేహ సంబంధాలకు, దానధర్మాలకు రంజాన్ పండుగ ప్రత్యేకమని అన్నారు. రంజాన్ పండుగ ను ప్రతి ఒక్కరు ఆనందకర వాతావరణంలో కుటుంబ సభ్యుల తో కలిసి జరుపుకోవాలని ఆయన సూచించారు.

# ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు

**వైవి సాయికిరణ్.**



**పామూరు, పెన్ పవర్, మార్చి30**

మండల ముస్లిం సోదరులకు యదాల జ్యువెలర్స్ అధినేత, పట్టణ ఉపసర్పంచ్, వై వి సాయి కరణ్ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు .పవిత్ర రంజాన్ మాసంలో నెల రోజులు పాటు భక్తి శ్రద్దలతో కఠోర ఉపవాసాలు ఉండడం విశేషమన్నారు .మహమ్మద్ ప్రవక్త చూపిన మార్గం ఆధ్యాత్మికత ,మత సామరస్యం ,సోదరభావం ,దాన గుణం కలిగి పవిత్ర రంజాన్ పండుగను ఆనందోత్సవాలతో జరుపుకోవాలని అల్లా దీవెనలు ప్రతి ఒక్కరికి ఉండాలని వై వి. సాయికిరణ్ కోరుకుంటున్నట్లు తెలిపారు .

# పేరు పిచ్చితో గతప్రభుత్వంలోని అవినీతి మంత్రి 8వార్డులు, 30 గ్రామాలకు తాగునీరు లేకుండా చేశారు

**టీడీపీ ప్రభుత్వంలో అన్ని అనుమతులతో ప్రారంభమైన ఎన్టీఆర్ సుజల స్రవంతి వాటర్ ప్లాంట్ ను గత ప్రభుత్వం అన్యాయంగా మూసేసింది. : ప్రత్తిపాటి**

**టీడీపీకి, చంద్రబాబుకి పేరు వస్తుందన్న దురుద్దేశంతోనే గత ప్రభుత్వం ప్రజలకు తాగునీరు లేకుండా చేసింది : ప్రత్తిపాటి**

**గతంలోనే ప్లాంట్ ప్రారంభానికి ప్రయత్నిస్తే, టీడీపీ నాయకులపై అట్రాసిటీ కేసులు పెట్టించి వైసీపీ ప్రభుత్వం అడ్డుకుంది : పుల్లారావు**

**ఉగాది నాడు కాంటినెంటల్ కాఫీ, వరప్రసాద్ ల నిధులతో ప్లాంట్ పున: ప్రారంభించడం సంతోషంగా ఉంది : పుల్లారావు**

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, మార్చి 30 :**

చిలకలూరిపేట : 30 గ్రామాలకు తాగునీరు అందించే తాగునీటి పథకాన్ని గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని, టీడీపీ హాయాంలో సీ.ఎస్.ఆర్ నిధులతో రూ.4కోట్లతో ప్రారంభించిన ఎన్టీఆర్ సుజల స్రవంతి పథకాన్ని అవినీతి మంత్రి నిరుపయోగంగా మార్చారని, ఆ పథకాన్ని ఉగాదినాడు పున: ప్రారంభించడం సంతోషంగా ఉందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. ఆనాడు తాగునీటి పథకం ప్రారంభానికి ముఖ్యమంత్రి సతీమణి, శ్రీమతి భువనేశ్వరి ఎంతో చొరవ చూపారన్నారు. ఆదివారం ఆయన పట్టణ శివారులో మంచినీటి చెరువు పక్కన ఉన్న తాగునీటి ప్లాంట్ ను పున:ప్రారంభించిన అనంతరం ప్రత్తిపాటి మీడియాతో మాట్లాడారు. తాగునీటి పథకానికి అన్ని అనుమతులు ఉన్నా గత ప్రభుత్వం కేవలం టీడీపీకి పేరు వస్తుందన్న దురుద్దేశంతోనే ప్లాంట్ ను నిలిపివేసిందని ప్రత్తిపాటి తెలిపారు. గతప్రభుత్వంలోనే పాడైపోయిన



బోర్ల స్థానంలో రూ.20లక్షలతో కొత్తవి ఏర్పాటుచేసి పథకం ప్రారంభించడానికి ప్రయత్నిస్తే, టీడీపీ ముఖ్య నాయకులపై తప్పుడు అట్రాసిటీ కేసులు పెట్టి వేధించారని ప్రత్తిపాటి తెలిపారు. 5 ఏళ్ల పాటు తాగునీటి ప్లాంట్ మూసివేసి, పట్టణంలోని 8 వార్డులు, 30 గ్రామాలకు తాగునీరు లేకుండా చేసిన పాపం గత ప్రభుత్వానిదేనని మాజీమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. తాగునీటి పథకానికి తమపార్టీ పేరు, నాయకుడి పేరు పెట్టి నడుపుకోవచ్చని గతంలో అవినీతి మంత్రి చెప్పడం జరిగిందన్నారు. ఎవరో ప్రారంభించిన పథకాలకు వారి పేర్లు పెట్టుకోవడానికి వారికి సిగ్గుకూడా లేదన్నారు. కాంటినెంటల్ కాఫీ, వరప్రసాద్ ఇచ్చిన రూ.25లక్షలతో పున: ప్రారంభించాం. కాంటినెంటల్ కాఫీ రూ.15లక్షలు, కే.ఎమ్.ఈ. వరప్రసాద్ రూ.10లక్షల సీ.ఎస్.ఆర్ నిధులతో తాగునీటి పథకాన్ని పున: ప్రారంభించడం జరిగిందని పుల్లారావు చెప్పారు. పల్నాడుజిల్లాలో మరెక్కడా ఇటువంటి భారీ తాగునీటి ప్లాంట్ లేదన్నారు. ప్లాంట్ నిర్వాహకులు లాభాపేక్ష లేకుండా కేవలం సిబ్బంది జీత భత్యాలకు, విద్యుత్ బిల్లులు చెల్లించడానికి వినియోగదారుల నుంచి నామమాత్రంగా 20లీటర్లకు రూ.5లు తీసుకుంటున్నారని పుల్లారావు చెప్పారు.

## జంట ఆలయాలలో ఘనంగా ఉగాది వేడుకలు





**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు మార్చి 30**

ఒంగోలు నగరం కేశవస్వామిపేటలో వేంచేసియున్న శ్రీ ప్రసన్న చెన్నకేశవ స్వామి వారి దేవస్థానము.. శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి వార్ల దేవస్థానములలో శ్రీ విశ్వావసు నామ సంవత్సర పంచాంగ శ్రవణం శ్రీమాన్ శంకరమంచి బాలు సుబ్రమణ్య శర్మ చే నిర్వహించారు. ఈ కార్యక్రమలో కార్యనిర్వహణాధికారి ఆర్. శివశంకర, అర్చక స్వాములు రామనాధచార్యులు, రామకృష్ణ, నాగార్జునదేవ్ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. నేచర్ సేవ ఫౌండేషన్ వారి ఆధ్వర్యములో సాంస్కృతిక కార్యక్రమములు నిర్వహించారు. అనంతరం తీర్ధ ప్రసాద వినియోగం జరిగినది.

## మచిలీపట్నం వరం సెంటర్ ట్రెండ్స్‌లో మహేష్ బాబు అభిమానులు సందడి..!





**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్,మచిలీపట్నం, మార్చి, 30:**

మచిలీపట్నం ఆదివారం వరం సెంట్రల్ మాల్ లో మహేష్ బాబు అభిమానులు సందడి చేశారు. ఇటీవల ట్రెండ్స్ డ్రెస్సెస్ కు మహేష్ బాబు, సితార బ్రాండ్ అంబాసిడర్ గా ఉన్నారు. ఈ సందర్భంగా మచిలీపట్నం ట్రెండ్స్ మాల్ లో మహేష్ బాబు అభిమానులు కేక్ కట్ చేసి పోస్టర్ లాంచ్ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మహేష్ బాబు సోషల్ మీడియా కోఆర్డినేటర్ మారుతి పోస్టర్ లాంచ్ చేశారు. అనంతరం మాల్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ఉగాది పర్వదినం రోజు మహేష్ బాబు పోస్టల్ లాంచింగ్ చాలా ఆనందంగా ఉందని అభిమానులు అన్నారు. మచిలీపట్నం నగర వాసులకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ట్రెండ్స్ మాల్ మేనేజర్ ఉమామహేశ్వరరావు అభిమానులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మహేష్ బాబు అభిమానులు సంపత్, శ్రీరామ్,వంశీ,సుధాకర్, జీవన్ తదితరులు పాల్గొన్నారు.

## హెచ్.ఐ.వీ వ్యాధిగ్రస్తులకు నిత్యావసరాలు పంపిణీ చేసిన మాజీమంత్రి ప్రత్తిపాటి

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, మార్చి 30 :**

చిలకలూరిపేట : పట్టణంలోని 35వ వార్డు సాంబశివనగర్ లో హెచ్.ఐ.వీ వ్యాధిగ్రస్తులకు మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదివారం నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. స్వచ్ఛంద సేవా సంస్థ క్రిస్టియన్ అసోసియేషన్ ఫర్ మెడికల్ మిషన్ అండ్ పీపుల్స్ డెవలప్ మెంట్ ( ఏర్పాటుచేసిన సేవా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రత్తిపాటి. హెచ్.ఐ.వీ వ్యాధిగ్రస్తులతో మాట్లాడి వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వ పథకాలు వారికి అందుతున్నాయో లేదా అని అడిగిన ప్రత్తిపాటి, ఎయిడ్స్ బాధితులకు ప్రభుత్వం పింఛన్ , ఉచిత మందులు, ఉచిత వైద్యసేవల్ని అందిస్తోందన్నారు. వ్యాధిగ్రస్తుల ఆరోగ్య రక్షణకు కేంద్రప్రభుత్వం కూడా కృషి చేస్తోందన్నారు. హెచ్.ఐ.వీపై ఆందోళనతో కలత చెందవద్దని ప్రత్తిపాటి వారికి ధైర్యం చెప్పారు. వ్యాధిగ్రస్తులకు నిత్యావసరాల పంపిణీకి ముందుకొచ్చిన ఎన్.జీ.వో సంస్థ %ఖుజుఖఆ% నిర్వాహకుల్ని ప్రత్తిపాటి ప్రత్యేకంగా అభినందించారు.





# పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై పూర్తిస్థాయి దర్యాప్తు జరగాలి



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల మార్చి 30:**


ఇటీవల అనుమానాస్పదంగా రాజమండ్రి వద్ద మృతి చెందిన పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి పై నిష్పక్షిపాతమైన దర్యాప్తు జరగాలని కర్లపాలెం మండల క్రైస్తవ సంఘాలు డిమాండ్ చేశారు. ఆదివారం సాయంత్రం కర్లపాలెం సెంటర్లోని జామ్ జామ్ టీ స్టాల్ వద్ద నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు మండలంలోని అన్ని క్రైస్తవ సంఘాలు సమిష్టిగా శాంతియుత నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనేక పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి పై అనేక అనుమానాలు ఉన్నాయని, వీటిపై ప్రత్యేకంగా దర్యాప్తు చేసి నిందితులను కఠినంగా శిక్షించాలన్నారు. ఇటీవల కాలంలో సోషల్ మీడియాలో క్రైస్తవులపై విపరీతమైన చెడు వ్యాఖ్యలు చేస్తున్నారని వాటిని కూడా నియంత్రించడానికి ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రార్థన మందిరాలు కూల గొట్టటం, ప్రార్ధన మందిరాల మీద దాడి చేయడం, క్రైస్తవుల మీద పలు రకాలుగా దాడి చేయడం వంటి వాటిని పూర్తిగా నియంత్రించాలన్నారు. పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి క్రైస్తవ సమాజానికి తీరని లోటు అని ఈలాంటి ఘటనలు మరల పునరావృతం కాకుండా దోషులను కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. ఎట్టి పరిస్థితుల్లో క్రైస్తవ సంఘాలపై, పాస్టర్లు పై ఇలాంటి దాడులను సహించమన్నారు.

తాము శాంతియుతంగా ఉండేవారమని యేసు క్రీస్తు తమకు బోధించిన ప్రేమ దయ సమానత్వము మంచితనం వంటి ప్రేమ ఫలాలను పంచే వారిమని అలాంటి మాపై దాడులకు దిగటం ఎట్టి పరిస్థితుల్లోనూ సహించరానిదన్నారు. కుల మతాలకతీతంగా అందరూ పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిని ఖండించడం గొప్ప పరిణామం అన్నారు. సమాజ శ్రేయస్ కోసం తాము పాటుపడే వారమని అలాంటి మాపై దాడులు చేయటం హేయమైన చర్య అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వనజ అంబేద్కర్ సేవా సమాజం అధ్యక్షులు ధనుంజయ్ గౌరవ అధ్యక్షులు పరమానంద కుమార్ టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షుడు దాస్ కర్లపాలెం హోప్ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడు యేసయ్య, పాస్టర్ కాగిత దేవిడ్, లాబానురాజ్, పాస్టర్ రమేష్ , కాగిత ప్రేమానందం కేర్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు మోపర్తి జాన్, ఐజాక్, కృపావరం, జోగి ప్రసంగి, అబ్రహం పాస్టర్ గోపిరెడ్డి, యేసు రత్నం మరియ దాసు, ప్రశాంత్, గిరిజన సంఘాల అధ్యక్షుడు ఏకసిరి నరసింహారావు,తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు

**-జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు..!**

**సర్వమత ఐకమత్యం, సద్భావన, సర్వమానవ సమతకు ప్రతీక రంజాన్ పర్వదినం- జిల్లా ఎస్పీ.**




**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, మార్చి,30:**

రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదర, సోదరీమణులకు జిల్లా ఎస్పీ శ్రీ ఆర్.గంగాధరరావు, ఐపిఎస్., శుభాకాంక్షలు తెలియ చేసారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పవిత్ర దివ్య ఖురాన్ అవతరించిన రంజాన్ మాసం అంతా ముస్లింలందరూ నెలరోజుల పాటు నియమనిష్ఠలతో, కఠోర ఉపవాస దీక్షతో అల్లాహ్ ను ఆరాధిస్తూ, ఆధ్యాత్మిక జీవనం కొనసాగిస్తారు.అల్లాహ్ రక్షణ, కరుణ పొందుటకు రంజాన్ మాసంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తూ, బీద, ధనిక అన్న తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరూ ఉన్నదానిలో ఎంతోకొంత సాయం చేస్తూ సేవా దృక్పథాన్ని, చాటుతూ ఈ పండుగను జరుపుకుంటారు. క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాస విశిష్టత అని, సర్వమత ఐకమత్యానికి, సద్భావన, సర్వమానవ సమతకు ప్రతీక అని పేర్కొన్నారు.ఈ రంజాన్ పర్వదినం ముస్లిం సోదరుల కుటుంబాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో వెల్లివిరియాలని, అందరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని, అందరూ ఐక్యమత్యంతో, కుల మతాలకు అతీతంగా సోదరభావంతో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

## ప్రశాంతమైన వాతావరణంలో ముస్లిం సోదరులు రంజాన్ పండుగ జరుపుకునేందుకు తగిన భద్రతా చర్యలు తీసుకుంటున్నాం

**జిల్లాలోని మసీదులు, ఈద్గాల వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు -జిల్లా ఎస్పీ తుషార్ దూడి**

**పెన్ పవర్ బ్యూరో బాపట్ల మార్చి 30**


ప్రశాంతమైన వాతావరణంలో ముస్లిం సోదరులు రంజాన్ పండుగ జరుపుకునేందుకు తగిన భద్రతా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఎస్పీ తుషార్ దూడి తెలిపారు. ఆదివారం రంజాన్ ఉపవాసాలు ముగించుకుని మార్చి 31న సోమవారం 'ఈద్ ఉల్ ఫితర్' జరుపుకునేందుకు సిద్ధమవుతున్న ముస్లిం సోదరులకు జిల్లా ఎస్పీ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసినారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రంజాన్ పండుగ సందర్భంగా జిల్లాలోని ముస్లింల ప్రార్ధన స్థలాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా ప్రశాంతమైన వాతావరణంలో ముస్లిం సోదరులు రంజాన్ పండుగ జరుపుకునే విధంగా తగిన ముందస్తు భద్రతా చర్యలు తీసుకున్నామన్నారు. సోషల్ మీడియాపై నిఘా ఉంచామని తెలిపారు. ఎవరైనా కులమత వైషమ్యాలను రెచ్చగొట్టే విధంగా వదంతులు వ్యాప్తి చేస్తే సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిఘా కోసం సీసీ కెమెరాలు, డ్రోన్ లను వినియోగించనున్నామన్నారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తగిన ముందస్తు చర్యలు తీసుకున్నామన్నారు. భారతదేశం సర్వమత సమ్మేళనం కనుక ప్రతి ఒక్కరు ఇతరుల మనోభావాలను గౌరవించుకుంటూ, శాంతి భద్రతలకు భంగం వాటిల్లకుండా ప్రభుత్వం సూచించిన నియమ నిబంధనలను పాటిస్తూ ప్రశాంతమైన శాంతియుత వాతావరణంలో




సంతోషంగా రంజాన్ పండుగ జరుపుకోవాలని జిల్లా ఎస్పీ ప్రజలకు తెలిపారు. ఈ రంజాన్ అందరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని అంతా సుఖ సంతోషాలతో జీవించాలని కోరుకుంటూ జిల్లాలోని ముస్లిం సోదరులకు, రంజాన్ పండుగ జరుపుకునే పోలీస్ అధికారులు సిబ్బందికి ఎస్పీ ఈద్ ఉల్ ఫితర్ శుభాకాంక్షలు తెలిపారు.

## వరికుప్పను దగ్ధం చేసిన దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలి

**భవనంవారిపాలెం టిడిపి యూనిట్ ఇన్చార్జి మోదుగుల శంకర్ రెడ్డి**



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల మార్చి 30:**

పిట్టలవానిపాలెం మండలం కోమలి గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కలకోట కిషోర్ రెడ్డి వరికుప్పను దగ్ధం చేయడం హేయమైన చర్య అని తెలుగుదేశం పార్టీ యూనిట్ ఇన్చార్జి మోదుగుల శంకర్ రెడ్డి అన్నారు అగ్నికి ఆహుతి అయిన వరి కుప్పను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో కలకోట కిషోర్ రెడ్డి పై రాజకీయ కక్షతోనే ఈ విధమైన దుశ్చర్యకు పాల్పడినట్లు అనుమానం వ్యక్తం చేస్తున్నామన్నారు కూటమి ప్రభుత్వంలో కూడా ఈ విధంగా జరగడం ఏమిటని ప్రశ్నించారు తెలుగుదేశం పార్టీ నాయకులకే రక్షణ లేకుండా పోతుందని ఆరోపించారు కూటమి ప్రభుత్వంలో కొందరు చేరి మేకతోలు కప్పుకున్న తోడేళ్లు వలె వ్యవహరిస్తూ తన అనుచరులతో ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు. ఇప్పటికైనా కూటమి నాయకులు గ్రామాల్లో అసలు ఏం జరుగుతుంది అనే విషయాలపై పరిశీలించి రానున్న రోజుల్లో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులకు అండగా ఉండాలని తమ అభిప్రాయం వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీలో అంకితభావంతో పనిచేస్తున్న కిషోర్ రెడ్డి లాంటి వారికే ఈ విధంగా జరిగితే సామాన్యుల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు ఈ విషయంపై పోలీసులకు వ్రాతపూర్వకంగా ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు క్షుణ్ణంగా విచారించి దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని శంకర్ రెడ్డి డిమాండ్ చేశారు.

## అద్దంకి నియోజకవర్గంలో 7కోట్ల 72లక్షలతో బిటి రోడ్లు

**-మంత్రి గొట్టిపాటి రవికుమార్**

**పెన్ పవర్, మార్చి 30, అద్దంకి:**

నియోజకవర్గం పరిధిలోని గ్రామాలలో బీటీ రోడ్ల నిర్మాణం కొరకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద 7కోట్ల 72లక్షల రూపాయలు మంజురైనట్లు విద్యుత్ శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. దీనిలో భాగంగా తిమ్మనపాలెం నుండి ఎర్రబాలెం రోడ్డుకు 1.20 కోట్ల రూపాయలు, బండివారిపాలెం నుండి మిన్నేకల్లు రోడ్డుకు 3 కోట్ల రూపాయలు, సంతమాగులూరు నుండి నెహ్రూ నగర్ 1.50కోట్ల రూపాయలు , ఎన్ హెచ్ -5 నుండి గుడిపాడు వరకు 0.80లక్షలు , ఎన్ హెచ్ - 5 నుండి కుర్రవానిపాలెం వరకు 0.17లక్షలు , ముప్పవరం నుండి కొండమూరు వరకు 0.45లక్షలు, పి.గుడిపాడు నుండి అలవలపాడు వరకు 0.60లక్షలు రూపాయలు మంజూరయ్యాయని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు . కూటమి ప్రభుత్వంలో గ్రామీణ రోడ్ల నిర్మాణానికి కట్టుబడి ఉందని మంత్రి రవికుమార్ తెలిపారు.

# శ్రీకృష్ణదేవరాయులు.. జగన్.. ఇద్దరికి లింకు.. వైసీపీ ఉగాది పంచాంగం




**హైదరాబాద్ పెన్ పవర్:** వైసీపీ ఉగాది పంచాంగ శ్రవణం వేడుకగా జరిగింది. తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన ఈ ఉత్సవాల్లో ప్రముఖ అవధాని నారాయణమూర్తి పంచాంగ శ్రవణం పఠనం చేశారు. వైసీపీ అధినేత జగన్ మిథునరాశిలో జన్మించారని, ఆ రాశి వారికి భయం అంటూ ఏంటో తెలియదని చెప్పారు. అందుకే గత ఎన్నికల్లో ఓడినా జగన్ భయపడకుండా ప్రభుత్వంపై పోరాడుతున్నారని సూత్రీకరించారు. ప్రజల కోసం వైసీపీ అధినేత ఎంతో ధైర్యంతో ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. మిథునరాశి వారి ఈ సంవత్సరం అనుకూలంగా ఉంటుందని చెప్పారు. అదేవిధంగా విజయనగర సామ్రాజ్య చక్రవర్తి శ్రీకృష్ణదేవరాయులు మాదిరిగా జగన్ కూడా చరిత్రలో నిలిచిపోతారని తెలిపారు. 2019 ఎన్నికల్లో మాదిరిగా జగన్ త్వరలోనే మరోసారి విజయదుందుబి మోగిస్తారని పంచాంగకర్త తెలిపారు. ఆవేశంలో ప్రజలు గత ఎన్నికల్లో తప్పులు చేశారని, ఇప్పుడు చింతిస్తున్నారని పంచాంగకర్త చెప్పడం గమనార్హం. అయితే, ఈ కార్యక్రమంలో జగన్ కానీ, ఆయన సతీమణి భారతి కానీ హాజరుకాకపోవడంపై చర్చ జరుగుతోంది. అదేవిధంగా తాడేపల్లి కార్యాలయంలోని పార్టీ పెద్దలు కూడా ఎవరూ కనిపించలేదు. విజయవాడ నగర మేయర్ సహా కొందరు మాత్రమే ఈ కార్యక్రమంలో పాల్గొనడం గమనార్హం. వైసీపీ పంచాంగంపై నెటిజన్లు విమర్శలు చేస్తున్నారు. ఇది ఉగాది పంచాంగం కాదు వైసీపీ పంచాంగమంటూ ట్రోల్ చేస్తున్నారు.

# జమిలి ఎన్నికలకు కారణం కాంగ్రెస్ పార్టీయేనా?





**హైదరాబాద్ పెన్ పవర్:** దేశంలో ఇప్పుడు ఎక్కడ విన్నా జమిలి ఎన్నికలపైనే చర్చ జరుగుతోంది. కేంద్రంలోని అధికార బీజేపీ ఈ దిశగా పకడ్బందీగా పావులు కదుపుతోంది. మాజీ రాష్ట్రపతి రామనాథ్ కోవింద్ కమిటీ ద్వారా నివేదిక తెప్పించుకుంది. ఇక బీజేపీ అనుకూల పార్టీలు జమిలికి అనుకూలంగా ప్రకటనలు చేస్తుండగా, విపక్ష శిబిరం ఇండి కూటమి బీజేపీపై తీవ్ర విమర్శలు గుప్పిస్తోంది. జమిలి ఎన్నికలను అంగీకరించమంటూ తేల్చిచెబుతున్నాయి. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం జమిలి దిశగా వేగంగా అడుగులు వేస్తోంది. అయితే జమిలి ఎన్నికలపై మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు సంచలన వ్యాఖ్యలు చేశారు. దేశంలో జమిలి ఎన్నికలు కొత్త కాదన్న మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు ప్రస్తుతం ఈ పరిస్థితి రావడానికి కాంగ్రెస్ పార్టీనే కారణమంటూ ఆరోపించారు. జమిలి ఎన్నికలకు తూట్లు పొడిచిన కాంగ్రెస్ ఇప్పుడు జమిలి ప్రతిపాదనకు వ్యతిరేకంగా సాగుతోందని ఆక్షేపించారు. 'ఒకే దేశం–ఒకే ఎన్నిక ప్రాముఖ్యత – సవాళ్లు – ప్రభావం పేరిట విజయవాడలో శనివారం నిర్వహించిన కీలక సదస్సులో వెంకయ్య ప్రసంగించారు. స్వతంత్ర భారతదేశంలో తొలి ఎన్నికలు 1952లో జరిగాయని ఆయన గుర్తు చేశారు. నాడు పార్లమెంటు ఎన్నికలతోపాటు అన్ని రాష్ట్రాల అసెంబ్లీలకు ఒకేసారి అంటే మనం ఇప్పుడు చెప్పుకుంటున్న జమిలి ఎన్నికలే జరిగాయని ఆయన తెలిపారు. అప్పటి నుంచి 15 ఏళ్లపాటు అంటే 1952 ఎన్నికలతో కలుపుకుంటే 4 సార్వత్రిక ఎన్నికలు జమిలి పద్ధతిలోనే జరిగాయని ఆయన గుర్తు చేశారు. అయితే నాడు దేశ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన కాంగ్రెస్ నేత ఇందిరా గాంధీ దేశంలోని పలు రాష్ట్రాల్లో కొనసాగుతున్న ప్రభుత్వాల్లో తనకు నచ్చని ప్రభుత్వాలను నిర్ణీత కాలం కంటే ముందుగానే రద్దు చేసుకుంటూ వెళ్లిపోయారని వెంకయ్య ఆరోపించారు. అలా ప్రభుత్వాలు రద్దు అయిపోయిన రాష్ట్రాల్లో సార్వత్రిక ఎన్నికలకు ముందే ఎన్నికలు నిర్వహించాల్సి వచ్చిందన్నారు. వెరసి జమిలి అనేది కొత్త పద్ధతి కాదన్న వెంకయ్య దేశంలో ఆది నుంచి అదే పద్ధతి కొనసాగిందని గుర్తు చేశారు. నాడు జమిలి ఎన్నికల పద్ధతికి తూట్లు పొడిచింది కాంగ్రెస్సేనని ఆరోపించిన వెంకయ్య ఇప్పుడు అదే పద్ధతి తీసుకొస్తామంటే అదే పార్టీ అడ్డుకుంటూ ఉండటం శోచనీయమని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# టీడీపీకి ఊపు తెస్తున్న యువ మంత్రి.. గజపతినగరంలో పసుపు జెండా రెపరెపలు

**హైదరాబాద్ పెన్ పవర్:** టీడీపీ ఆవిర్భావ వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారి నిర్వహించిన వేడుకల కోసం టీడీపీ నేతలు పోటీపడ్డారు. ముఖ్యంగా పార్టీ కార్యక్రమాలకు ప్రాధాన్యమివ్వాలని పార్టీ హైకమాండ్ ఆదేశాలు, నామినేటెడ్ పోస్టుల భర్తీ వంటివాటితో టీడీపీ కేడర్ లో జోష్ నింపింది. దీంతో అటు సిక్కోలు నుంచి ఇటు చిత్తూరు వరకు పెద్ద ఎత్తున పార్టీ ఆవిర్భావ పండగను నిర్వహించారు. ఎమ్మెల్యేలు, మంత్రులు పర్యవేక్షణలో ఎక్కడిక్కడ కార్యక్రమాలు నిర్వహించడంతో కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఇక విజయనగరం జిల్లాలోనూ యువ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పార్టీ ఆవిర్భావ కార్యక్రమాలు జరిగాయి. గత ఎన్నికల్లో జిల్లాను క్లీన్ స్వీప్ చేసిన టీడీపీ కూటమి మరింత బలపడేలా కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ముఖ్యంగా మంత్రి శ్రీనివాస్ కార్యకర్తలకు అందుబాటులో ఉంటుండటంతో ఈ సారి పార్టీ ఆవిర్భావ వేడుకలకు చాలా మంది హాజరయ్యేలా ఉపయోగపడింది. పార్టీ కార్యక్రమాలకు చాలా కాలంగా దూరంగా ఉన్నవారు సైతం మంత్రి పనితీరును మెచ్చి ముందువరుసలో నిల్చొని పార్టీ వేడుకలను నిర్వహించారు.
మంత్రి శ్రీనివాస్ సొంత నియోజకవర్గం గజపతినగరంలో అయితే సంబరాలు అంబరాన్ని తాకాయి. సేవా కార్యక్రమాలు, రక్తదాన శిభిరాలు, సామూహిక అన్నదాన కార్యక్రమాలు కూడా పెద్ద ఎత్తున నిర్వహించారు. గజపతినగరంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమంతో పాటుగా పలు కార్యక్రమాల్లో మంత్రి పాల్గొన్నారు. పార్టీ నేతలతో స్వయంగా మాట్లాడిన మంత్రి.. దిశా నిర్దేశం చేస్తూ, గ్రామ స్థాయిలో కార్యక్రమాలను ముందుండి నడిపించారు. మంత్రి పిలుపుతో పాటుగా స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన కార్యకర్తలు.. నాయకత్వం కొన్ని గ్రామాల్లో ముందస్తు షెడ్యూల్ కారణంగా అందుబాటులో లేకపోయినా, గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఆవిష్కరణ కార్యక్రమాలను నిర్వహించారు. తాను హాజరు కాలేకపోయిన కార్యక్రమాలను నిర్వహించిన కార్యకర్తలతో, నాయకులతో స్వయంగా ఫోన్ లో మాట్లాడిన మంత్రి, పలువురిని అభినందించారు. పార్టీ కార్యక్రమాలకు ఈ మధ్య దూరంగా ఉన్న నాయకులు కూడా మంత్రి పిలుపుతో ముందుకు వచ్చారు. ఇక ఉత్తరాంధ్రలో ఇతర నాయకులు సైతం వేడుకలను ఘనంగా నిర్వహించారు. మారుమూల పల్లెల్లో సైతం పెద్ద ఎత్తున కార్యకర్తలు ఓ పండుగగా ఆవిర్భావ వేడుకలను నిర్వహించడం గమనార్హం. ఇక పార్టీ జాతీయ కార్యాలయంలో సైతం వేడుకలను ఘనంగా నిర్వహించింది అధిష్టానం.

# చంద్రబాబుకు ఎదురులేదు.. అమరావతికి తిరుగులేదు..



**హైదరాబాద్ పెన్ పవర్:** రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఉగాది పంచాంగ శ్రవణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో అధికారికంగా ఉగాది ఆస్థానాన్ని ఏర్పాటు చేశారు. ప్రముఖ పంచాగకర్త మాడుగుల నాగఫణిశర్మ భవిష్యవాణిని వినిపించారు. నవ్యాంధ్రప్రదేశ్ నూతన రాజధాని అమరావతికి ఇకపై ఎలాంటి ముప్పు వాటిల్లే అవకాశమే లేదని, అమరావతిని ఏపీకి రాజధాని ఎంపిక చేసిన టీడీపీ అధినేత ముఖ్యమంత్రి చంద్రబాబుకు తిరుగులేదని వ్యాఖ్యానించారు. అంతేకాకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు మరో రెండుసార్లు నిరాటంకంగా కొనసాగుతారని జోస్యం చెప్పారు. చంద్రబాబును నమ్ముకున్న వారందరికీ న్యాయం జరుగుతుందని, పదవులు దక్కని వారందరికీ మంచి పదవులు వస్తామయని చెప్పారు. ప్రభుత్వం తరఫున నిర్వహించిన ఈ కార్యక్రమంలో పంచాంగ కర్త నాగఫణిశర్మ రాజధాని అమరావతిపైనా కీలక వ్యాఖ్యలు చేశారు. ఇప్పటివరకు ఆగుతూ, సాగుతూ ఉన్న అమరావతి నిర్మాణ పనులు ఇక వాయువేగం అందుకుంటాయని జోస్యం చెప్పారు. నిర్ణీత కాలంలోనే రాజధాని అమరావతి పూర్తవుతుందని, ముఖ్యమంత్రి చంద్రబాబు హయాంలో అద్భుతమైన విశ్వనగరం నిర్మితమవుతుందని వ్యాఖ్యానించారు.
సీఎం చంద్రబాబు భవిష్యత్తు గురించి ప్రస్తావించిన శర్మ మరో పది, పదిహేనేళ్ల వరకు ఆయన అధికారానికి ఢోకా లేదని తెలిపారు. ఇప్పటికే నాలుగు పర్యాయాలు ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన చంద్రబాబు ఐదు, ఆరోసారీ ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపడతారని ఆయన సెలవిచ్చారు. వెరసి మరో పదిహేనేళ్ల దాకా చంద్రబాబు అధికారంలోనే కొనసాగుతారని ఆయన తెలిపారు. ఇక టీడీపీ నేతలు, కూటమి పార్టీల నేతల విషయాన్ని ప్రస్తావించిన శర్మ పదవులు రాలేదని బాధ పడాల్సిన అవసరం లేదని నేతలకు సూచించారు. అర్హత ఉన్న నేతలకు కాస్తంత ఆలస్యమైనా వారి అర్హతల మేరకు పదవులు దక్కుతాయని తెలిపారు.

# బాబు కొత్త నినాదం...కుదరదంటున్న వెంకయ్యనాయుడు




**హైదరాబాద్ పెన్ పవర్:** ఏపీ సీఎం చంద్రబాబు ఇటీవల ఒక కొత్త నినాదాన్ని తీసుకున్నారు. ఆయన ఏ వేదిక ఎక్కినా అదే ధాటీగా వినిపిస్తున్నారు. పైగా అలా చేయాల్సిందే అని కూడా ఆయన డిమాండ్ చేస్తున్నారు. ఇంతకీ బాబు కొత్త నినాదం ఏమిటి అంటే అధికంగా పిల్లలను కనడం.
ఒకనాడు పిల్లలు అన్నది దేశానికి భారమని భావించేవారు. కానీ ఇపుడు భారం ఎంతమాత్రం కాదని అదే దేశానికి అతి పెద్ద అడ్వాంటేజ్ అని బాబు చెబుతున్నారు. ప్రపంచంలోని అనేక దేశాలలో జనాభా బాగా తగ్గిపోతోందని ఆయన గుర్తు చేస్తున్నారు.
ఈ సమయంలో భారత్ కనుక జనాభా పెంచుకుంటే కనుక కచ్చితంగా ఆ ఫలాలు ఫలితాలు భారత్ కి దక్కుతాయని ఆయన అంటున్నారు. ప్రతీ ఒక్కరూ కనీసంగా ఇద్దరు నుంచి ముగ్గురు పిల్లలను కనాలని బాబు పిలుపు ఇస్తున్నారు. తాజాగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలోనూ బాబు అదే మాట చెప్పారు.
దంపతులు ఎక్కువ మంది పిల్లలు కనాలని ఆ విధంగా వారిని అవగాహన కల్పించేలా పార్టీ క్యాడర్ కూడా చర్యలు తీసుకోవాలని బాబు కోరారు ఇక చెన్నైలో జరిగిన మద్రాస్ ఐఐటీ సదస్సులో కూడా యంగ్ స్టర్స్ ని ఉద్దేశించి బాబు మాట్లాడినపుడు ఇదే విధంగా సూచించారు. ఎక్కువ మంది పిల్లలను కనండి అని ఆయన వారికి చెప్పారు ఉత్తరాది రాష్ట్రాలు ఈ విషయంలో ముందు ఉంటే దక్షిణాది వెనకబడిపోయిందని బాబు అన్నారు. సంతానోత్పత్తి దక్షిణాదిన తగ్గిపోతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేయడాన్ని అంతా చూశారు.
అయితే బాబు అన్న దానికి పూర్తి విరుద్ధమైన భావాలని మాజీ ఉప రాష్ట్రపతి ఎం వెంకయ్య నాయుడు ప్రకటించారు. ఆయన తాజాగా మీడియాతో మాట్లాడుతూ ఈ మధ్య కొంతమంది ఎక్కువ మంది పిల్లలను కనమని చెబుతున్నారని పరోక్షంగా బాబు తమిళనాడు సీఎం స్టాలిన్ నినాదాన్ని ప్రస్తావించారు. అయితే అది దేశానికి ఏమంత మంచిది కాదని ఆయన అన్నారు.
ఎక్కువ మంది పిల్లలు ఉంటే ఎక్కువ సీట్లు వస్తాయని రాజకీయంగా లాభమని చూసుకోవడం మంచిది కాదని ఆయన అన్నారు. ఎక్కువ మంది పిల్లలు ఉంటే జనాభా అధికం అయితే వారందరికీ వనరులు అందుబాటులోకి తేగలమా అని ఆలోచించాలని ఆయన అన్నారు. ఇపుడు ఉన్న
వారికే వనరులు అందడం లేదని ఆయన చెప్పుకొచ్చారు. అందువల్ల పాలకులు ఇపుడు ఉన్న వారికి అన్ని విధాలుగా వనరులు అందేలా చూసి వారు అభివృద్ధి చెందేలా చర్యలు తీసుకోవాలని సలహా ఇచ్చారు. అంతే తప్ప ఎక్కువ మంది సంతానాన్ని పెంచుకుంటే అందరికీ ఏమీ చేయకపోతే ఇబ్బందులే వస్తాయని ఆయన తన అనుభవ సారాన్ని క్రోడీకరించి చెప్పారు.
ఎక్కువ మంది పిల్లలను కనమని కేవలం బాబు మాత్రమే అనడంలేదు. తమిళనాడు సీఎం స్టాలిన్ ఇదే మాట అంటున్నారు. ఆయన అయితే ఏకంగా పదహారు మంది పిల్లలను దంపతులు కనాలని కూడా చెబుతున్నారు ఈ తరహా నినాదాలు విధానాలు దేశ హితానికి మేలు చేయవని మరో వైపు నిపుణులు కూడా చెబుతున్నారు. ఇపుడు ఉన్న నీరు భూమి కూడా జనాభా అధికం అవుతూండడంతో సరిపోవడం లేదు. 2050 నాటికి ప్రతీ ఒక్కరి అవసరాలకు సరిపడా నీరు అందదని మేధావులు అంటున్నారు. మరి ఉన్న వారికే ఏమీ లేకపోతే కొత్తగా పుట్టుకుని వచ్చే వారికి ఏమి ఇస్తారు అన్న ప్రశ్నలు ఉన్నాయి. అయినా అధిక జనాభాతో అధిక పేదరికంతోనూ ఉత్తరాది రాష్ట్రాలు ఉన్నాయన్న సంగతిని విస్మరిస్తే ఎలా అని సూచనలు అందుతున్నాయి. ఇవన్నీ చూస్తుంటే ఎక్కువ మంది పిల్లలను కనాలన్న నినాదం బూమరాంగ్ అయ్యేలా ఉందనే అంటున్నారు. అసలా మాటకు వస్తే ఈనాటి యువతకు పెళ్ళి మీదనే ఆసక్తి లేకుండా పోతున్న వేళ ఇక సంసారం అధిక సంతానం అంటే వారి బుర్రలకు ఎక్కుతాయా అన్నది కూడా మరో వాదన ఉంది.

# పసి రాజా...నిక్కర్ మంత్రి...అంతేనా ?



**హైదరాబాద్ పెన్ పవర్:** టీడీపీకి ఆయన భావి నాయకుడు. చంద్రబాబు తరువాత అంతటి వారు. ఒక విధంగా చెప్పాలీ అంటే తెలుగుదేశం ఇపుడు ఆయన పర్యవేక్షణలోనే ఎక్కువగా ఉంది అని అంటారు. ఇక చంద్రబాబు కూడా ఈ అయిదేళ్ళ కాలాన్ని తన కుమారుడి రాజకీయ భవిష్యత్తును భద్రంగా తీర్చిదిద్దడానికి ఎక్కువగా ఉపయోగించుకుంటారు అని కూడా ప్రచారం సాగుతోంది.
ఎవరు అవునన్నా కాదన్నా టీడీపీకి బాబు తరువాత లోకేష్ అన్నది వాస్తవం. ఇక లోకేష్ కి టీడీపీలో పోటీ ఎవరూ లేరు. ఆయనతోనే పార్టీ ఉండాలి ఉంటుంది. తెలుగుదేశం పార్టీకి కట్టుబడి పోయిన ఫార్టీ పెర్సెంట్ ఓటు బ్యాంక్ ఎపుడూ కచ్చితంగా ఉంటుంది. ఆ మీదట పాజిటివ్ వేవ్స్ ని క్రియేట్ చేసుకుంటే అధికారం దఖలు పడుతుంది. తెలుగుదేశం పార్టీలో చూసుకుంటే ఏడున్నర పదుల చంద్రబాబు పొలిటికల్ గా రిటైర్ అయితే అందుకోవాల్సింది లోకేష్ అన్నది పార్టీలో మొత్తానికి తెలుసు. ఇక తెలుగుదేశం పార్టీలో యువతకు జూనియర్ లీడర్స్ కి పెద్ద పీట వేస్తున్నారు. వీరంతా రేపటి రోజున లోకేష్ కి అండగా ఉంటారు అన్నది వేరేగా చెప్పాల్సింది లేదు. ఈ క్రమంలో లోకేష్ ని గతంలో పప్పు అని ప్రత్యర్థి పార్టీలు సెటైర్లు వేసి ర్యాగింగ్ చేసినా ఆయన బాగానే మెరుగు పడ్డారనే అంటారు. ఆయన 2017 నుంచి 2019 దాకా మంత్రిగా పనిచేసినపుడు సోషల్ మీడియాలో ఆయన మీద ఎక్కువగా ట్రోల్స్ వచ్చేవి. ఇపుడు మాత్రం లోకేష్ బాగానే మాట్లాడుతున్నారు.
ఆయన మాటల వెనక పంచులు కూడా బాగా పేలుతున్నాయి. అవి వైసీపీని గట్టిగానే గుచ్చుకుంటున్నాయి. చిత్రమేంటి అంటే వైసీపీని అవి ఎంతగా మండిస్తున్నా లోకేష్ ని మాత్రం ఒకనాటి పప్పుగా చూడలేకపోతున్నాయి. ఆయన్ని పట్టుకుని అదే రకమైన ర్యాగింగ్ అయితే చేయలేకపోతున్నాయి. అదే సమయంలో లోకేష్ తమకు సమవుజ్జీ అని చెప్పలేక ఒప్పుకోలేక సతమతమవుతున్నాయి. నిజానికి పార్టీలో లోకేష్ ప్రాబల్యం సీనియర్లకే కొంత ఇబ్బందిగా ఉందని అంటున్నారు. వారిని పక్కన పెట్టి జూనియర్లకు పెద్ద పీట వేయడం అంతగా నచ్చడం లేదు అని అంటున్నారు.
ఇక మిత్ర పక్షాలు సైతం చంద్రబాబుతోనే మా పొత్తులు అన్నట్లుగానే వ్యవహరిస్తున్నాయి. బాబు పదిహేనేళ్ల పాటు అధికారంలో ఉండాలని పదే పదే కోరడం వెనక కూడా ఈ తరహా ఆలోచనలు ఉన్నాయని ప్రచారంలో ఉంది. బాబుతో అయితే కలసి పనిచేయడానికి అభ్యంతరం ఉండదు కానీ లోకేష్ అయితే లెక్కలు మారుతాయనే అంటున్నారు.
ఇంకో వైపు చూస్తే ప్రత్యర్థి వైసీపీ కూడా లోకేష్ దూకుడుని ఆయన ప్రాముఖ్యతను తట్టుకోలేకపోతోంది అని అంటున్నారు. అందుకే ఆయనకు నిక్కర్ మంత్రి అని నామధేయం పెట్టి ఆ విధంగా ర్యాగింగ్ చేస్తోంది. అంటే ఆయనకు ఏమీ తెలియదు అన్నదే ఆ పేరు పెట్టడం వెనక ఉన్న భావన అన్న మాట. కీలకమైన మంత్రిత్వ శాఖలను నిర్వహిస్తూ రెండు సార్లు మంత్రిగా ఉన్న లోకేష్ నిక్కర్ మంత్రి ఎలా అవుతారు అన్నది మాత్రం అర్థం కాదని అంటున్నారు. కానీ వైసీపీ నుంచి అలాంటి పిలుపులే వస్తున్నాయని అంటున్నారు. ఇక తాజాగా లోకేష్ ని పూర్తిగా పసివాడి కిందకే జమ కట్టేశారు.
లోకేష్ టీడీపీ ఆవిర్భావ దినోత్సవ సభలో మాట్లాడుతూ రెడ్ బుక్ అంటే కొందరికి గుండె పోటు వస్తోందని వ్యాఖ్యానించారు. అర్థమైందా రాజా అని ఆయన వైసీపీ నేతల మీద కామెంట్స్ చేశారు. దాని మీద వైసీపీ సీనియర్ నేత మాజీ మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ లోకేష్ ని పసి రాజా అని సంబోధించారు. లోకేష్ ని రాజకీయంగా ఇంకా పసివాడి కిందనే వైసీపీ చూస్తోంది అన్నది పసి రాజా అన్న సెటైర్ ద్వారా అర్థం అవుతోంది అని అంటున్నారు.
లోకేష్ దూకుడు ఎంత చేస్తున్నా స్పీడ్ ఎంత పెంచుతున్నా అన్నీ తండ్రి చాటు బిడ్డగానే సాగిపోతున్నాయని అంటున్నారు. వెనక కొండంత చంద్రబాబు ఉండబట్టే అన్నదే అంతా అంటున్నారు. అంటే నిజంగా లోకేష్ శ్రమ పరిశ్రమ అన్నవి వెలుగులోకి రావాలన్నా కేరాఫ్ బాబు అన్న నీడతో కష్టమే అని అంటున్నారు.
దాంతోనే లోకేష్ స్వపక్షంలోనూ విపక్షంలోనూ పసివానిగానే మిగిలిపోతున్నారా అన్న చర్చ వస్తోంది. మరి లోకేష్ ఎలా ఎలివేట్ అవుతారు అంటే పూర్తిగా బాబు నీడ నుంచి బయటకు వచ్చినపుడే అంటున్నారు. అంటే పూర్తి స్థాయిలో పగ్గాలు లోకేష్ సొంతమై ఆయన ఇదే తీరున దూకుడు చేసేంతవరకూ ఆయన పసిరాజాయే అన్నది వైసీపీ సహా అంతా ఫిక్స్ అయిపోతున్నారా అంటే సీన్ చూస్తే అలాగే ఉంది మరి.

# క్యాచ్‌తో సన్ రైజర్స్‌కు పెద్ద షాకిచ్చాడు: బౌండరీ దగ్గర ఆసీస్ క్రికెటర్ విన్యాసం



**హైదరాబాద్ పెన్ పవర్:** టీ20 లీగ్ లు ఎక్కువైన తరుణంలో ఒక్క క్యాచ్ మ్యాచ్ ని డిసైడ్ చేసేస్తోంది. దీంతో బ్యాటింగ్, బౌలింగ్ మీదే కాదు ఫీల్డింగ్ మీద కూడా ప్లేయర్లు ఎక్కువగా దృష్టి పెడుతున్నారు. ఈ క్రమంలో క్రికెట్ చరిత్రలో ఇప్పటివరకు నమ్మశక్యం కానీ రీతిలో క్యాచులు అందుకుంటూ అభిమానులని థ్రిల్ కి గురి చేశారు. ఐపీఎల్, బిగ్ బాష్ లీగ్ లాంటి మెగా టోర్నీలో ఒకదానికి మించి మరో క్యాచ్ ని అందుకుంటూ ఆడియన్స్ కి కిక్ ఇస్తోనే ఉన్నారు. తాజాగా అలాంటి క్యాచ్ ఒకటి ప్రస్తుతం జరుగుతున్న ఐపీఎల్ లో నమోదయింది.

విశాఖ పట్నం వేదికగా ఆదివారం (మార్చి 30) ఢిల్లీ క్యాపిటల్స్, సన్ రైజర్స్ హైదరాబాద్ మధ్య మ్యాచ్ జరుగుతోంది. సన్ రైజర్స్ హైదరాబాద్ టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేస్తుంది. ఇన్నింగ్స్ చివర్లో ఆస్ట్రేలియా జేక్ ఫ్రేజర్-మెక్‌గుర్క్ పట్టిన ఒక స్టన్నింగ్ క్యాచ్ సన్ రైజర్స్ జట్టును భారీ స్కోర్ కొట్టకుండా ఆపింది. ఇన్నింగ్స్ 16 ఓవర్ ఐదో బంతిని అనికేత్ డీప్ మిడ్ వికెట్ దిశగా ఆడాడు. ఈ బాల్ సిక్సర్ అనుకుంటున్నా సమయంలో సూపర్ మ్యాన్ తరహాలో ఫ్రేజర్-మెక్‌గుర్క్ గాల్లోకి అమాంతం ఎగిరి రెప్పపాటులో క్యాచ్ అందుకున్నాడు.

ఈ వికెట్ కోల్పోవడం సన్ రైజర్స్ కు చాలా మైనస్ అయింది. అప్పటివరకు సూపర్ బ్యాటింగ్ తో అదరగొడుతున్న అనికేత్ 40 బంతుల్లో 74 పరుగులు చేసి దూకుడు మీదున్నాడు. అతను చివరి వరకు క్రీజ్ లో ఉండి ఉంటే హైదరాబాద్ 180 పరుగులకు పైగా స్కోర్ చేసింది. కానీ కీలక సమయంలో ఈ క్యాచ్ జట్టుపై చాలా ప్రభావం చూపించింది. మొదట బ్యాటింగ్ చేసిన సన్ రైజర్స్ హైదరాబాద్ నిర్ణీత 20 ఓవర్లలో 163 పరుగులకు ఆలౌట్ అయింది. యువ బ్యాటర్ అనికేత్ వర్మ (41 బంతుల్లో 74: 5 ఫోర్లు, 6 సిక్సర్లు) మినహాయిస్తే మిగిలిన వారు కనీస ప్రదర్శన కూడా చేయలేకపోయారు.

# ఢిల్లీ క్యాపిటల్స్ భారీ విజయం.. వైజాగ్‌లో చిత్తుగా ఓడిన సన్ రైజర్స్



**హైదరాబాద్ పెన్ పవర్:** విశాఖ పట్నం వేదికగా ఢిల్లీ క్యాపిటల్స్ తో జరిగిన మ్యాచ్ లో సన్ రైజర్స్ హైదరాబాద్ భారీ తేడాతో ఓడిపోయింది. టోర్నీలో హైదరాబాద్ జట్టుకు ఇది వరుసగా రెండో పరాజయం. బ్యాటింగ్ లో అనికేత్ వర్మ, బౌలింగ్ లో నీషన్ తప్పితే మిగిలిన వారు ఘోరంగా విఫలమయ్యారు. మరోవైపు అన్ని విభాగాల్లో సమిష్టిగా రాణించిన ఢిల్లీ క్యాపిటల్స్ 7 వికెట్ల తేడాతో ఘన విజయాన్ని అందుకుంది. మొదట బ్యాటింగ్ మొదట బ్యాటింగ్ చేసిన సన్ రైజర్స్ హైదరాబాద్ నిర్ణీత 20 ఓవర్లలో 163 పరుగులకు ఆలౌట్ అయింది. లక్ష్య ఛేదనలో ఢిల్లీ క్యాపిటల్స్ 16 ఓవర్లలో మూడు వికెట్లను 166 పరుగులు చేసి గెలిచింది.

164 పరుగుల స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన ఢిల్లీ క్యాపిటల్స్ అలవోకగా ఛేజ్ చేశారు. ఓపెనర్లు డుప్లెసిస్, జేక్ ఫ్రేజర్-మెక్‌గుర్క్ తొలి వికెట్ కు 81 పరుగులు జోడించి మ్యాచ్ ను ఏకపక్షం చేశారు. స్వల్ప వ్యవధిలో వీరిద్దరూ ఔటయ్యారు. డుప్లెసిస్ 27 బంతుల్లో 50 పరుగులు చేసి ధనాధన్ ఇన్నింగ్స్ ఆడగా..ఫ్రేజర్-మెక్‌గుర్క్ 38 పరుగులు చేసి రాణించాడు. ఆ తర్వాత కాసేపటికే సిక్స్, ఫోర్ కొట్టి మంచి టచ్ లో కనిపించిన రాహుల్ బౌల్డయ్యాడు. మూడు వికెట్లు జీషన్ అన్సారీ తీసుకోవడం విశేషం. అభిషేక్ పోరెల్ (34), స్టబ్స్ (21) ఎలాంటి ఒత్తిడి లేకుండా మ్యాచ్ ను ముగించారు. అంతకముందు మొదట బ్యాటింగ్ చేసిన సన్ రైజర్స్ హైదరాబాద్ నిర్ణీత 20 ఓవర్లలో 163 పరుగులకు ఆలౌట్ అయింది. యువ బ్యాటర్ అనికేత్ వర్మ (41 బంతుల్లో 74: 5 ఫోర్లు, 6 సిక్సర్లు) మినహాయిస్తే మిగిలిన వారు కనీస ప్రదర్శన కూడా చేయలేకపోయారు. ఢిల్లీ బౌలర్లలో స్టార్క్ ఐదు వికెట్లు పడగొట్టాడు. కుల్దీప్ యాదవ్ మూడు వికెట్లు తీసుకున్నాడు. మోహిత్ శర్మకు ఒక వికెట్ దక్కింది. ఢిల్లీ క్యాపిటల్స్ కు టోర్నీలో ఇది వరుసగా రెండో విజయం కావడం విశేషం.

# టీమిండియాతో వన్డే, టీ20 సిరీస్.. షెడ్యూల్ ప్రకటించిన ఆస్ట్రేలియా



**హైదరాబాద్ పెన్ పవర్:** క్రికెట్ ఆస్ట్రేలియా 2025-26 హోమ్ సీజన్ కోసం తమ షెడ్యూల్‌ను ప్రకటించింది. ఇందులో భాగంగా టీమిండియాతో మూడు వన్డేలు, ఐదు టీ20 మ్యాచ్ లు ఆడాల్సి ఉంది. 2020 తర్వాత ఇండియా తొలిసారి వైట్ బాల్ ఫార్మాట్ కోసం ఆస్ట్రేలియాలో పర్యటించనుంది. అక్టోబర్ 19 నుంచి 25 వరకు వన్డే సిరీస్.. అక్టోబర్ 29 నుంచి నవంబర్ 8 వరకు టీ20 సిరీస్ జరుగుతుంది. అక్టోబర్ 19న పెర్త్ లో తొలి వన్డేతో టూర్ మొదలవుతుంది. అక్టోబర్ 23 న అడిలైడ్ లో రెండో వన్డే.. అక్టోబర్ 25 న సిడ్నీలో మూడో వన్డే జరుగుతుంది. ఆ తర్వాత టీ20 సిరీస్ జరుగుతుంది. అక్టోబర్ 29 న మనుకా ఓవల్ లో తొలి టీ20 ప్రారంభమవుతుంది. ఆ తర్వాత మెల్‌బోర్న్, హోబర్ట్, గోల్డ్ కోస్ట్, బ్రిస్బేన్ లలో వరుసగా రెండు, మూడు, నాలుగు, ఐదు టీ20 మ్యాచ్ లు ఆడాలి ఉంది. ఇక ఇండియా సంగతి పక్కన పెడితే ఆస్ట్రేలియా తమ సమ్మర్ షెడ్యూల్ ను సౌతాఫ్రికాతో ప్రారంభించనుంది.

ఆగస్టు 10 నుండి ఆగస్టు 24 వరకు దక్షిణాఫ్రికాతో మూడు వన్డేలు, టీ20 సిరీస్ ప్రారంభమవుతుంది. ఇక అందరూ ఎంతగానో ఎదురు చూస్తున్న యాషెస్ సిరీస్ నవంబర్ 8 నుంచి స్టార్ట్ అవుతుంది. ఇంగ్లాండ్ తో జరగబోయే ఈ చారిత్రాత్మక సిరీస్ నవంబర్ 21న పెర్త్‌లో ప్రారంభమై జనవరి 8 వరకు కొనసాగుతుంది.

# అందంగా కనిపించడానికి లక్షలు ఖర్చు చేయాలి

తక్కువ కాలంలోనే స్టార్ హీరోయిన్ గా మంచి గుర్తింపు తెచ్చుకున్న రకుల్ ప్రీత్ సింగ్ సౌత్ లోని అగ్ర హీరోలందరితోనూ నటించింది. ప్రస్తుతం తమిళ, హిందీ భాషల్లో సినిమాలు చేస్తూ బిజీగా ఉన్న రకుల్ రీసెంట్ గా ఓ పాడ్‌కాస్ట్ ఇంటర్వ్యూలో పాల్గొని సెలబ్రిటీలకు ఉండే ఖర్చుల గురించి తెలిపింది. సెలబ్రిటీలకు ఎలాంటి ఖర్చులుండవు. ఆఖరికి వాళ్లు ఎక్కడికైనా వెళ్లాలంటే వాళ్లు వేసుకునే బట్టలతో సహా ఎవరొకరు ఫ్రీగా పంపుతారని అందరూ అనుకుంటారు. కానీ తమకుండే ఖర్చులు తమకుంటాయని, కాస్ట్యూమ్స్ ఫ్రీ గా ఇచ్చినా మేకప్, హెయిర్ స్టైలిస్టులకు తామెంతో డబ్బు ఇవ్వాల్సి ఉంటుందని రకుల్ వెల్లడించింది. రెడ్ కార్పెట్ పై సెలబ్రిటీలు అందంగా కనిపించాలంటే దాని వెనుక ఎంతోమంది శ్రమ, కష్టం ఉంటాయని, జస్ట్ ఒక్క లుక్ కోసం తాము రూ.20 వేల నుంచి రూ. లక్ష వరకు ఖర్చు పెట్టాల్సి వస్తుందని, స్టైలిస్ట్ నుంచి మేకప్ టీమ్ కు, ఫోటోగ్రాఫర్లకు ఇలా ప్రతీ ఒక్కరికీ డబ్బు ఇవ్వాల్సి ఉంటుందని, దీని కోసం తనకొక టీమ్ కూడా ఉందని రకుల్ చెప్పింది.

ఆరేళ్లుగా తన దగ్గర మేకప్, హెయిర్ స్టైలిస్ట్ కోసం ఒకే టీమ్ పని చేస్తుందని, వాళ్లను తాను ఫ్యామిలీ మెంబర్స్ లానే ట్రీట్ చేస్తానని రకుల్ చెప్పుకొచ్చింది. ఈవెంట్స్ కోసం తమకు ఫ్రీ గా బట్టలు పంపించినప్పటికీ దాన్ని తెచ్చిన వారికి, ఆ డ్రెస్ కు తగ్గట్టు తమని అందంగా రెడీ చేసిన వారికి డబ్బులివ్వాల్సి ఉంటుందని రకుల్ తెలిపింది. కొరియర్ ఛార్జీలు కూడా అందులోనే యాడ్ చేస్తారని, ఎవరైనా ఇంటర్నేషనల్ డిజైనర్ పంపిన డ్రెస్ వేసుకోవాలంటే ఆ ఖర్చు ఇంకా అదనంగా ఉంటుందని రకుల్ చెప్పింది. డిజైనర్లు తమకు డ్రెస్సులు ఫ్రీ గా ఇచ్చేది ఆ డ్రెస్ వేసుకున్నప్పుడు వాటికి ఎక్కువ అటెన్షన్ వస్తుందని, దాని వల్ల వారికి సేల్స్ పెరుగుతాయని మాత్రమేనని, అయితే తాను మాత్రం ఎక్కువ శాతం ఫ్రీ గా బట్టలు తీసుకోవడడానికి ఇష్టపడనని రకుల్ చెప్పింది.





నలుపు రంగులో అమృతా ఖాన్విల్కర్ అద్భుతమైన షాట్స్



రెజీనా కసాండ్రా యొక్క అద్భుతమైన స్నాప్‌లు మరియు మ్యాక్సీ మ్యాజిక్!

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com